అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంగళవారం 22-8-2023 | సంపుటి : 9 | సంచిక : 233 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 12 పేజీలు | వెల : 6.50

నిర్మాణాత్మక చర్యలు లేవు



మణిపూర్‌లో పరిస్థితి చాలా దుర్భరం

- వివాదాల పరిష్కారానికి సంప్రదింపులు ప్రారంభించాలి
- మూడున్నర నెలలు కావస్తున్నా ఆ ప్రక్రియ ప్రారంభం కాలేదు :మీడియాతో సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి

వివరాలు 11లో..

ఏడే మార్పులు

నాలుగు పెండింగ్

115 మంది అభ్యర్థులతో బీఆర్ఎస్ తొలి జాబితా

శాసనసభ ఎన్నికల సమరానికి భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) సిద్ధమైంది. ఆపార్టీ అధినేత, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు సోమ వారం మధ్యాహ్నం తెలంగాణ భవన్‌లో 115 మంది అభ్యర్థు లతో కూడిన తొలి జాబితాను విడుదల చేశారు. వీటిలో కోరుట్ల, ఉప్పల్, బోథ్, ఖానాపూర్, ఆసిఫాబాద్, వైరా, వేముల వాడ అసెంబ్లీ స్థానాల్లో మాత్రమే అభ్యర్థుల్ని మార్చారు. నర్సాపూర్, నాంపల్లి, జనగామ, గోషామ హల్ అసెంబ్లీ నియోజక వర్గాల్లో పోటీ చేసే అభ్యర్థుల్ని ప్రకటించలేదు. మరో నాలుగైదు రోజుల్లో ఇక్కడి అభ్యర్థుల్ని కూడా ప్రకటిస్తా మన్నారు. మజ్లిస్ పార్టీతో తమ స్నేహం యథాతథంగా కొనసాగుతుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

గజ్వేల్, కామారెడ్డి రెండు చోట్లా పోటీ..

ఎంఐఎంతో స్నేహమే... ప్రకటించిన కేసీఆర్

రాజకీయమంటే కేవలం ఎమ్మెల్యే అవ్వడమే కాదు... అనేక అవకాశాలుంటాయని సీఎం వ్యాఖ్య...

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేస్తూ 95 నుంచి 105 స్థానాల్లో విజయం సాధిస్తామని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో అసంతృప్తులు ఉంటే వారికి సర్దిచెప్పేందుకు సీనియర్ నాయకులు కే కేశవరావు నేతృత్వంలో త్రిసభ్య కమిటీ వేస్తామన్నారు. రాజకీయం అంటే కేవలం ఎమ్మెల్యే అవ్వడం మాత్రమే కాదనీ, మున్ముందు అనేక అవకాశాలు ఉంటాయని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీలు, రాజ్యసభ సభ్యులు, కార్పొరేషన్ల చైర్మన్లు వంటి అనేక అవకాశాలు ఉంటాయని తెలిపారు. తాను గతంలోనూ అనేక స్థానాల నుంచి పోటీచేసి గెలుపొందాననీ, కానీ ఈ సారి కామారెడ్డి నుంచి పోటీ చేయాలని అక్కడి ప్రజలు, నాయకుల నుంచి వచ్చిన వత్తిడి నేపథ్యంలో గజ్వేల్‌తో పాటు కామారెడ్డి నుంచి కూడా తాను పోటీచేస్తున్నానని అన్నారు. పూర్తి వడపోత తర్వాతే ఈ జాబితాను ప్రకటించామన్నారు. కంటోన్మెంట్ ...3లో



బుజ్జగింపులకు త్రిసభ్య కమిటి

పెండింగ్ స్థానాల్లో..!

- నర్సాపూర్ నుంచి సునీతా లక్ష్మారెడ్డి
- నాంపల్లి నుంచి మహమూద్ అలీ...
- కారెక్కితే గోషామహల్‌లో రాజాసింగ్
- జనగామలో ఎటూ తేల్చుకోలేని స్థితి 5లో..

'పట్నం' కోసం నేడు మంత్రివర్గ విస్తరణ..?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అనేక సర్దుబాట్లు, వడబోతల తర్వాత ఈ లిస్టును తయారు చేశామంటూ బీఆర్ఎస్ అభ్యర్థుల తొలి జాబితా సందర్భంగా సీఎం కేసీఆర్ ...5లో



బీఆర్ఎస్ జాబితాతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

సిట్టింగులందరికీ సీట్లివ్వకుండా ఓటమిని అంగీకరించారు...

- మోసపోయిన వారంతా తిరగబడండి
- కమ్యూనిస్టులు అధికారం కోసం పాకులాడే వారు కాదు.. ప్రజల కోసం పోరాడే వారు
- వారినీ మోసం చేశారు : పీసీసీ చీఫ్ రేవంత్
- తెలంగాణ అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎంకు సవాల్
- అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రైతు రుణమాఫీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎం కేసీఆర్ చేతిలో మోసపోయిన వారంతా తిరగబడాలని టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. సిట్టింగులందరికి సీట్లిస్తాననీ పలుమార్లు ప్రకటించిన ఆయన... మాట తప్పి వారిని మోసం చేశారని తెలిపారు. మునుగోడు ఎన్నికల సమయంలో కమ్యూనిస్టులను హెూ...ఓహెూ అన్న కేసీఆర్ వారిని కూడా మోసం చేశారని వ్యాఖ్యానించారు. సూర్యాపేటలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి తల్లిని నిలబెట్టి అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ నుంచి పారిపోయి కామారెడ్డిలో పోటీ చేస్తానంటున్న కేసీఆర్ మైనార్టీ ద్రోహిగా మారాడన్నారు. సీఎం కేసీఆర్ తన అమ్మ, నాన్న పేర్లు తప్ప అన్ని అబద్ధాలే చెబుతారనీ, మారే మనిషి కాదనీ, ఇక ఆయన్ను అధికారం నుంచి మార్చడమే మిలిగిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ జాబితా ప్రకటనతోనే కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. అది ఆ పార్టీ అంతర్గత విషయమే ...5లో

గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది ?

సుప్రీం ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఆదేశాలు జారీ చేస్తారా?

- తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సుప్రీం బెంచ్
- బాధితురాలి అబార్షన్‌కు అనుమతి



వివరాలు 5లో

కీలకాంశాలపై బ్రిక్స్ దృష్టి

నేటి నుంచి బ్రిక్స్ సమావేశాలు

- దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో సమ్మిట్
- 15వ శిఖరాగ్ర సమావేశంపై ప్రపంచం ఆసక్తి



వివరాలు 5లో

- కోవిడ్ అనంతరం ఇదే తొలి సమావేశం
- పలు విషయాలు, సమస్యలపై చర్చలు జరిగే అవకాశం: అంతర్జాతీయ నిపుణులు, విశ్లేషకుల అంచనా

రాజ్యాంగ సంక్షోభం ముంగిట మణిపూర్?

క్యాబినెట్ సిఫార్సును పట్టించుకోని గవర్నర్

- జరగని అసెంబ్లీ ప్రత్యేక సమావేశం
- సుప్రీంకు గీతా మిట్టల్ కమిటీ నివేదిక

న్యూఢిల్లీ : మణిపూర్‌లో నెలకొన్న సంక్షోభ పరిస్థితులపై చర్చించేందుకు సోమవారం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమవ్వాలని మంత్రివర్గం సిఫార్సు చేసినా ఆ రాష్ట్ర గవర్నర్ అనసూయ ఉయికే అనుమతించలేదు. దీంతో అసెంబ్లీ సమావేశం జరగలేదు. గవర్నర్ అనుమతినివ్వక పోవడంతో రాజ్‌భవన్ నోటిఫికేషన్ జారీ చేయలేదని అధికారులు తెలిపారు. మణిపూర్‌లో చెలరేగుతున్న జాతుల ఘర్షణపై చర్చించేందుకు వెంటనే శాసనసభను సమావేశపరచాలని ప్రతిపక్ష కాంగ్రెస్‌తోపాటు ఇతర జాతీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. తాజాగా గవర్నర్ సభా నిర్వహణకు అనుమతినివ్వకపోవడంపై కాంగ్రెస్ స్పందిస్తూ ఈ పరిస్థితి రాష్ట్రంలో రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తుందని వ్యాఖ్యానించింది. ఆదివారం ఇంఫాల్‌లో పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి,



కాంగ్రెస్ నేత ఓక్రమ్ ఐబోబి సింగ్ మాట్లాడుతూ, రాజ్యాంగ నిబంధనల ప్రకారం ఆరు మాసాలకోసారి అసెంబ్లీ సమావేశమవడం తప్పనిసరని అన్నారు. సాధారణ అసెంబ్లీ సమావేశానికి 15 రోజులు ...11లో

మద్యం దుకాణాలకు లక్కీడ్రా

పలు జిల్లాల్లో ప్రారంభించిన కలెక్టర్లు

- ప్రశాంతంగా ముగిసిన లాటరీ
- జగిత్యాల జిల్లాలో అంతరాయం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్/విలేకరులు

రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలకు లక్కీ డ్రా ప్రశాంతంగా ముగిసింది. 2023-25 ఏడాదికిగాను 2620 మద్యం దుకాణాల కేటాయింపునకు అధికారులు సోమవారం ఉదయం 11 గంటలకు లాటరీ పద్ధతిన అర్హులను ఎంపిక చేశారు. పలు జిల్లాల్లో కలెక్టర్లు లాటరీ ప్రక్రియను ప్రారంభించారు. జగిత్యాల జిల్లాలో మినహాయిస్తే అన్ని జిల్లాల్లో ప్రశాంతంగానే ముగిసిందని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 34 ఎక్సైజ్ జిల్లాల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎంపికైనవారు ఈ నెల 23లోగా నిర్ణీత వార్షిక లైసెన్స్ రుసుంలో ఆరో వంతు చెల్లించాలి. డిసెంబర్ ఒకటో తేది నుంచి కొత్త దుకాణాల్లో అమ్మకాలకు అనుమతిస్తారు. రాష్ట్రంలోని 2,620 షాపులకు 1,31,490 దరఖాస్తులు



వచ్చిన విషయం తెలిసిందే. హైదరాబాద్, సికింద్రాబాద్, మేడ్చల్, మల్కాజిగిరి, సరూర్‌నగర్, శంషాబాద్ ఎక్సైజ్ జిల్లాల్లోనే 42,596 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ గతంలో 18,091 అప్లికేషన్లు మాత్రమే వచ్చాయి. ఇందులో అత్యధికంగా సరూర్‌నగర్‌లో ...5లో

జాబిల్లికి ఆవలవైపు



చిత్రాలు విడుదల చేసిన ఇస్రో

- చంద్రయాన్-2 ఆర్బిటర్‌తో చంద్రయాన్-3 ల్యాండర్‌కు కమ్యూనికేషన్

బెంగళూరు : చంద్రుని ఉపరితలానికి ఆవలవైపు తీసిన చిత్రాలను ఇస్రో సోమవారం విడుదల చేసింది. చంద్రుడికి ఆవల వైపు భాగం ఎప్పుడూ భూమికి కనిపించదు, అందువల్ల దీన్ని చీకటి ప్రాంతంగా పేర్కొంటారు. ఇప్పుడు ఈ చీకటి ప్రాంతం వివరాలు తెలుసుకునేందుకే ఈ ...11లో

రాజధానిలో మతోన్మాదుల వీరంగం

చర్చి ధ్వంసం...క్రైస్తవులపై దాడి

న్యూఢిల్లీ : దేశ రాజధానిలో మతోన్మాదులు చెలరేగిపోయారు. ఇరవై మందికి పైగా దుండగులు ఆదివారం జై శ్రీరాం అంటూ నినాదాలు చేస్తూ తాహిర్‌పూర్ ప్రాంతంలోని చర్చిపై దాడి చేసి ధ్వంసం చేశారు. పలువురు క్రైస్తవులపై కూడా వారు దాడికి తెగబడ్డారు. ఉదయం 10.40 గంటలకు చర్చిలో ప్రార్థనలు జరుగుతున్న సమయంలో దుండగులు దాడి చేశారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పాస్టర్ సత్‌పాల్ భాటీ తెలిపారు. పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రకారం మతోన్మాదులు నినాదాలు చేస్తూ చర్చిలో ప్రవేశించారు. మహిళలు సహా ప్రార్థనలు చేసుకుంటున్న క్రైస్తవులపై కర్రలతో దాడి చేశారు. జీసస్ చిత్రాలను సైతం ధ్వంసం చేశారు. బైబిల్ ప్రతులను ...5లో



(ఫైల్)

ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్

బకాయిలు చెల్లించాలి

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు

- రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ఎదుట విద్యార్థుల ఆందోళన
- పలుచోట్ల విద్యార్థుల అడ్డగింత, అరెస్టులు

నవతెలంగాణ-విలేకరులు

రాష్ట్రంలో మూడేండ్లుగా పెండింగ్‌లో ఉన్న రూ.5177 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్ బకాయిలు విడుదల చేయాలని, ఉపాధ్యాయ, అధ్యాపకుల ఖాళీలను భర్తీ చేసి విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బంగారు తెలంగాణ కావాలంటే.. ముందు విజ్ఞాన తెలంగాణ కావాలని.. విజ్ఞాన తెలంగాణతోనే బంగారు తెలంగాణ సాధ్యమని స్పష్టం చేశారు. సోమవారం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా పలు ...11లో




హైదరాబాద్ కలెక్టరేట్ వద్ద...

సీట్ల కోసం కుమ్ములాటలు

బీజేపీ నేతల మధ్య పెరుగుతున్న తగాదాలు

- ఆ పార్టీని వీడే ఆలోచనలో పలువురు నేతలు
- జారిపోకుండా పదవుల గాలం
- బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా 18 మంది నియామకం
- పక్క పార్టీల అసంతృప్తి నేతలపైనే ఆశలు
- అమిత్‌షా పర్యటన తర్వాతనే తొలి జాబితా!



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బీఆర్ఎస్ పార్టీ తొలి జాబితా ప్రకటించి దూకుడు ప్రదర్శిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఢీ అంటే ఢీ అంటూ తనదైన శైలిలో ముందుకెళ్తున్నది. మరో వైపు తాము అధికారంలోకి రాబోతున్నామంటూ ఊకదంపుడు ప్రచారం చేసుకున్న బీజేపీ మాత్రం ఎన్నికల వేళ ఢీలా పడిపోయింది. నేతల మధ్య సీట్ల కోసం కుమ్ములాటలతో అల్లాడిపోతున్నది. పాత, కొత్త నేతల పంచాయతీలతో తల్లడిల్లుతున్నది. మొన్నటిదాకా రాష్ట్ర కేంద్రానికే పరిమితమైన గ్రూపుల పోరు నియోజకవర్గ కేంద్రాలకూ పాకింది. దీంతో ఉన్న నేతల్ని ఎలా కాపాడుకోవాలో అర్థం కాక అధిష్టానం తల పట్టుకుంటూనే మరోవైపు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నది. కమలం గూటిని వీడకుండా జాతీయ కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ పదవుల గాలం వేస్తున్నది. అందులో భాగంగానే 18 మందిని జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా నియమించింది. అయినా, రాష్ట్రంలో ఆ పార్టీ గ్రాఫ్ పడిపోయిన నేపథ్యంలో మునుముందు ...11లో

మైనర్లచే భిక్షాటన చేయిస్తున్న వ్యక్తి అరెస్ట్

◆ రిమాండ్‌కు తరలింపు



నవతెలంగాణ - బంజారాహిల్స్

హైదరాబాద్‌లో ఇటీవల వృద్ధులతో భిక్షాటన చేయిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసిన ఘటన మరవకముందే అలాంటి ఘటనే మరొకటి వెలుగు చూసింది. తాజాగా మైనర్ల చేత భిక్షాటన చేయిస్తున్న వ్యక్తిని సోమవారం అరెస్టు చేశారు. అడిషనల్ డీసీపీ హనుమంతరావు, ఏసీపీ హరి ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, టాస్క్ ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఖలీల్ పాషా తెలిపిన వివరాల ప్రకారం.. ఫిలింనగర్ బసవతారక నగర్‌లో నివాసం ఉండే సూర్య ప్రకాష్ గతంలో ఫొటోగ్రాఫర్‌గా పనిచేసేవాడు. మద్యానికి బానిసైన అతను స్థానికంగా నివాసముంటున్న పేద కుటుంబాలను ఎంచుకొని వారి పిల్లలకు రోజుకు రూ. 50 ఆశ చూపి భిక్షాటన చేయిస్తున్నాడు. ప్రత్యేకంగా తయారు చేసిన డబ్బాలకు తాళాలు బిగించడంతోపాటు వాటిపై క్యూఆర్ కోడ్‌ను సైతం అతికించి చిన్నారులకు ఇచ్చి భిక్షాటన చేయిస్తున్నాడు. క్యూఆర్ కోడ్ ద్వారా వచ్చే నగదు మొత్తం అతని బ్యాంకు ఖాతాలో జమ అవుతుండగా.. సాయంత్రం పిల్లల నుంచి డబ్బాలు తీసుకొని ఒక్కొక్కరికి రూ.50 ఇస్తున్నాడు. విషయం తెలుసుకున్న వెస్ట్ జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, జూబ్లీహిల్స్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నిందితున్ని అదుపులోకి తీసుకున్నారు. 76, 77 భిక్షాటన యాక్ట్ కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

హోంగార్డుల సమస్యలు పరిష్కరించాలి

◆ సోమేష్‌కుమార్‌కు వినతి

నవతెలంగాణ-హైదరాబాద్

రాష్ట్రంలోని హోంగార్డుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హోంగార్డుల సంఘం నేతలు ప్రభుత్వ ముఖ్యసలహాదారు సోమేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. సోమవారం సచివాలయంలో సోమేశ్‌కుమార్‌ను కలిసి తమ సమస్యలపై చర్చించారు. హోంగార్డులను పర్మినెంట్ చేయాలనీ, చనిపోయిన కుటుంబాలకు ఉద్యోగం ఇవ్వాలనీ, ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో కేసీఆర్ హామీ ఇచ్చిన విధంగా సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సోమేశ్‌కుమార్ హోంగార్డుల సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నేతలు అశోక్‌కుమార్, డాక్టర్ కొత్వాల్ దయానంద్, రాష్ట్ర కమిటీ సభ్యులు హరిబాబు, మన్మథరావు, తిరుపతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో సొంతంగానే పోటీ

◆ టీడీపీ నేతలకు చంద్రబాబు స్పష్టీకరణ



నవతెలంగాణ-హైదరాబాద్

తెలంగాణలో ఏ పార్టీతో పొత్తుల్లేవని ఒంటరిగానే టీడీపీ పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర నేతలకు స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాదులోని చంద్రబాబు నివాసంలో తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డితోపాటు పలువురు ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు, కాసాని నిర్వహించే బస్సు యాత్ర, పోటీ చేసే అభ్యర్థులు, తెలంగాణలో రాజకీయ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

పలు నియోజవర్గాల్లో పార్టీ పరిస్థితులు, చేసిన కార్యక్రమాలపై చంద్రబాబుకు కాసాని జ్ఞానేశ్వర్ వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ పార్టీతో తెలంగాణలో కలిసి పోటీ చేసే పరిస్థితి లేదనీ, ఒంటరిగా పోటీ చేయడానికే సిద్ధపడాలని బాబు సూచించారు. తెలంగాణను అభివద్ధి చేసింది తెలుగుదేశమేనంటూ బస్సుయాత్రలో చెప్పాలన్నారు. రాష్ట్రంలో అనేక అభివద్ధి కార్యక్రమాలు చేయడంతోపాటు హైదరాబాద్ అభివద్ధి చెందిందన్నారు. దేశంలో మొదటిసారిగా ఔటర్ రింగ్ రోడ్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. విజన్ 2020 పెట్టి అభివద్ధి చేశామనీ, నేడు విజన్ 2047 తో మందుకు సాగుతున్నామన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉండడం చారిత్రాత్మక అవసరమని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చూసినా తెలుగుదేశం పార్టీ చేసిన అభివద్ధి కార్యక్రమాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని వివరించారు. మన పార్టీపై ఉన్న ప్రేమ అభిమానం టీడీపీ నాయకులు ఉపయోగించుకోవాలన్నారు. త్వరలోనే అందరితో మాట్లాడి అభ్యర్థుల జాబితా ప్రకటించాలని అన్నారు. అభ్యర్థులను ప్రకటించిన తర్వాత బస్సు యాత్ర చేపట్టాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జాతీయ క్రమశిక్షణ సంఘం సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, జాతీయ కార్యదర్శి కాసాని వీరేష్, అలి మస్కతి, సామ భూపాల్ రెడ్డి, జక్కలి ఐలయ్య యాదవ్. బండారు వెంకటేష్‌తో పాటు పోటీ చేసే అభ్యర్థులు తదితులున్నారు.

నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనలు : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సమస్యలను పరిష్కరించమంటే విద్యార్థి నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య అని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేసులతో ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. అందుకు నిరసనగా మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మలను దహనం చేస్తామని పిలుపునిచ్చారు. తక్షణమే అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. నల్లగొండ కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులపై పోలీసులు విచక్షణా రహితంగా దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అక్రమంగా అరెస్ట్ చేసి నాన్‌బెయిలబుల్ కేసులను నమోదు చేసి బెదిరింపులకు పాల్పడడం సరైంది కాదని తెలిపారు. ప్రభుత్వం రూ.5,177 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

గజ్వేల్‌లో ఓడిపోతాననే..

◆ కేసీఆర్ రెండు చోట్ల పోటీ - వైఎస్ షర్మిల

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గజ్వేల్ ఓటర్లు తనను ఓడిస్తారనే అనుమానంతోనే కేసీఆర్ రెండో చోట పోటీ చేస్తున్నారని వైఎస్ఆర్‌టీపీ అధ్యక్షులు వైఎస్ షర్మిల సోమవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేసీఆర్ పదేళ్ల ప్రజావ్యతిరేక విధానాలే ఆయన ఓటమికి కారణమవుతున్నాయని తెలిపారు. ఆ నియోజక వర్గంలో కనీసం డబుల్ బెడ్‌రూమ్‌లు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. దళితబంధూ అందలేదని తెలిపారు.

రైతుల చేతుల్లోకే రుణ మాఫీ డబ్బు

వ్యవసాయానికే కెసిఆర్ అత్యంత ప్రాధాన్యం : ఎస్ఎల్‌బిసి సమావేశంలో మంత్రి హరీష్ రావు



హైదరాబాద్ : రైతు సంక్షేమం, వ్యవసాయానికి ముఖ్యమంత్రి కెసిఆర్ అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారని ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. రైతులకు రాష్ట్రంలో రుణమాఫీ చేస్తున్నారని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం (ఎస్ఎల్‌బిసి)లో హరీష్ రావు మాట్లాడుతూ.. రుణమాఫీ ప్రక్రియ వేగంగా జరిగేలా, రైతులకు లాభం జరిగేలా బ్యాంకులు సహకరించాలన్నారు. సమీక్షలో వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్‌బిఐ రీజినల్ డైరెక్టర్ నిఖిల, అగ్రికల్చర్ సెక్రటరీ రఘునందన్ రావు, ఎస్ఎల్‌బిసి కన్వీనర్, జనరల్ మేనేజర్ దేబాశిష్ మిత్రా, లీడ్ బ్యాంకుల ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ.. "దేశంలో ఇతర రాష్ట్రాలు రుణమాఫీ చేసిన అనేక పరిమితులు విధించాయి. కానీ ఎలాంటి నిబంధనలు లేకుండా రుణమాఫీ అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్. రెండు సార్లు రుణమాఫీ అమలు చేయడం ఆయనకే చెల్లింది. మొదటి దఫాలో 35 లక్షల మందికి 16,144 కోట్లు రుణమాఫీ చేస్తే, ఈసారి ఇప్పటి వరకు 99,999 రుణాలు కలిగిన 16 లక్షల 66 వేల మంది రైతులకు రూ.8098 కోట్లు రుణాలు చేసిందన్నారు. మొత్తం 37 లక్షల రైతులకు 20,141 కోట్ల రుణ మాఫీ చేసే ప్రక్రియ కొనసాగుతుంది. కొందరు రైతులకు బ్యాంకుల్లో వ్యక్తిగత రుణాలు, గృహ రుణాలు వంటి అవుట్ స్టాండింగ్ లోన్లు ఉండొచ్చు. వారికి వచ్చిన రుణమాఫీ డబ్బులను పాత అప్పు కింద జమ చేయకుండా నేరుగా రైతుకు అందించాలి. ఒకవేళ రైతు అప్పటికే పంట రుణం కట్టి ఉంటే.. మాఫీ అయిన డబ్బును నేరుగా వారి చేతికి ఇవ్వాలి. పంట రుణం కట్టకపోతే వారికి మాఫీ చేయాలి. కొందరు రైతులకు ఒకటి కంటే ఎక్కువ అకౌంట్లు ఉంటాయి. కోపరేటివ్ బ్యాంకుల్లో, జాతీయ బ్యాంకుల్లో అకౌంట్ ఉన్న వారికి రెండు ఖాతాల్లోకి కొంత మొత్తం చేరేలా చర్యలు తీసుకుంటే బాగుంటుంది. మొత్తంగా తమకు ప్రభుత్వం అందించిన డబ్బు వచ్చిందని రైతు సంతోషపడాలి. రుణమాఫీ, రెన్యువల్ తీరును పరిశీలించేందుకు టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తాం. ఇందులో ఆర్థిక, వ్యవసాయ శాఖ కార్యదర్శులు బ్యాంకింగ్ రంగ ప్రతినిధులు ఉంటారు. వారానికి ఒకసారి సమావేశమై ఏ బ్యాంకు నుండి ఎంతమంది రైతులకు డబ్బు వెళ్లిందో పర్యవేక్షిస్తారు. కరోనా వల్ల రాష్ట్రానికి రావాల్సిన రాబడి తగ్గినా.. రైతులకు ప్రయోగం చేకూర్చాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కెసిఆర్ మాఫీని అమలు చేస్తున్నారు. బ్యాంకులు దీని అర్థం చేసుకొని సహకరించాలి." అని హరీష్ రావు అన్నారు. "సాధారణంగా కొన్ని బ్యాంకులు విడతల వారీగా కొన్ని గ్రామాలకు చొప్పున మాఫీ చేస్తూ రెండు మూడు నెలల పాటు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తాయి. కానీ ఈసారి బ్యాంకర్లు కొంచెం శ్రమ తీసుకొని నెలరోజుల్లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్తు వంటి పథకాల వల్ల రైతులకు భరోసా దక్కింది. రుణమాఫీ డబ్బులు నేరుగా వారికి అందిస్తే మరింత సంతోషపడతారు." అని హరీష్ తెలిపారు. మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. "రైతు సంక్షేమం ధ్యేయంగా, ఆర్థిక భారాన్ని మోస్తూ ఒక పెద్ద కార్యక్రమం రైతు రుణ మాఫీని సిఎం ప్రారంభించారు. రుణమాఫీ ప్రక్రియ సజావుగా జరిగేలా బ్యాంకు అధికారులు తోడ్పాటు అందించాలి. ముఖ్యంగా లీడ్ బ్యాంక్ ప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలి." అని అన్నారు.

సిద్దిపేటలో హరీశ్‌రావు అడ్రస్ గల్లంతు చేస్తా

- మెదక్‌లో కల్పించుకుంటే.. సిద్దిపేటలో తడాఖా చూపిస్తా..
- రబ్బరు చెప్పులతో తిరిగిన ఆయనకు లక్ష కోట్ల సంపాదన?: మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు
- మంత్రి హరీశ్‌రావుపై హాట్ కామెంట్స్



నవతెలంగాణ-సిటీబ్యూరో

సిద్దిపేటలో మంత్రి హరీశ్‌రావు అడ్రస్ గల్లంతు చేస్తానని హైదరాబాద్ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే మైనంపల్లి మంత్రి హరీశ్‌రావుపై తీవ్ర విమర్శలు చేశారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. కేసీఆర్ కుటుంబంలో చాలా మందికి టికెట్ ఇచ్చారని, తనకు, తన కొడుకు ఇద్దరికీ టికెట్లు ఇస్తేనే పోటీ చేస్తామని మైనంపల్లి అన్నారు. మెదక్‌లో మంత్రి హరీశ్‌రావు కల్పించుకుంటే సిద్దిపేటలో తన తడాఖా చూపిస్తానని, హరీశ్‌రావు అడ్రస్ గల్లంతు చేస్తానని హెచ్చరించారు. తన కుటుంబంలో ఇద్దరికీ టికెట్ ఇస్తేనే బీఆర్ఎస్ నుంచి పోటీ చేస్తానని.. లేదంటే స్వతంత్రులుగా పోటీ చేస్తామని చెప్పారు.

మెదక్‌లో హరీశ్‌రావు పెత్తనం ఏందని ప్రశ్నించారు. మెదక్ అభివృద్ధి కాకపోవడానికి ఆయనే కారణమని ఆరోపించారు. తన నియోజకవర్గంలో కాకుండా తమ జిల్లాలో పెత్తనం చేయడం ఏంటన్న మైనంపల్లి.. ఎవరెన్ని కుట్రలు చేసినా మల్కాజిగిరి నుంచి తాను, మెదక్ నుంచి తన కుమారుడు రోహిత్ పోటీ చేస్తారని స్పష్టం చేశారు. తాను పంతం పట్టానంటే హరీశ్‌రావు బట్టలు ఊడతీసే వరకు నిద్రపోనని హెచ్చరించారు. రబ్బరు చెప్పులతో వెలమ హాస్టల్‌కు వచ్చిన హరీశ్‌రావు ఇప్పుడు అక్రమంగా రూ.లక్ష కోట్లు సంపాదించారని ఆరోపించారు. రాజకీయంగా ఎంతో మందిని అణచివేశారన్నారు. తాను ప్రస్తుతం బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, మెదక్‌లో తన కుమారుడిని కచ్చితంగా గెలిపించుకుంటానని అన్నారు. కొవిడ్ సమయంలో తన కుమారుడు దాదాపు రూ.8 కోట్లు సొంత డబ్బుతో సేవ చేశాడని తెలిపారు. హరీశ్‌రావు దుకాణం బంద్ చేయించే వరకు తాను నిద్రపోనన్నారు. సిద్దపేట తరహాలో మెదక్‌ను ఎందుకు అభివృద్ధి చేయలేదని ప్రశ్నించారు. మెదక్‌లో హరీశ్‌రావు నియంతలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

కేంద్ర పరిధిలోని

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ఎయిమ్స్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలందించాలి

- పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలకు జాతీయ హోదా ఇవ్వాలి
- మూసీ ప్రక్షాళన చేయాలి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు సీతారాములు



నవతెలంగాణ- భువనగిరిరూరల్

కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న ప్రజాసమస్యలను పరిష్కరించాలని, బీబీనగర్ ఎయిమ్స్ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు డిమాండ్ చేశారు. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా చేశారు. ఈ సందర్భంగా చెరుపల్లి మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం మౌలిక వసతులు కూడా కల్పించడం లేదన్నారు. మణిపూర్‌లో రెండు గిరిజన తెగల మధ్య ఉన్న సమస్యను పరిష్కరించకుండా మత చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. అక్కడి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రం సకాలంలో స్పందించక పోవడంతో 165 మంది చనిపోయారన్నారు. ఎన్నో ఇండ్లను తగలబెట్టారని, చాలామంది నిరాశ్రయులు అయినట్టు తెలిపారు. మానవత్వం మంట కలిసేలా మహిళలపై లైంగిక దాడులు కొనసాగడం బాధాకరమన్నారు. గంగానదికి రూ.20 వేల కోట్లు కేటాయించినట్టుగా మూసీ నది ప్రక్షాళనకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి పర్యావరణ అనుమతులు మంజూరు చేయడంలో నిర్లక్ష్యం విడనాడాలని, జాతీయ హోదాను ఇచ్చి ఆ ప్రాజెక్టుకు నిధులు విడుదల చేయాలని కోరారు. సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలానికి తాగు, సాగునీరు అందించాలన్నారు. మూసీనది ప్రక్షాళన కోసం గతంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బస్సు యాత్రలు, పాదయాత్రలు, ధర్నాలు చేశామని గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా పెరిగిన ధరలపై, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు గ్రామ గ్రామాన గ్రామసభలు నిర్వహించనున్నట్టు చెప్పారు. సెప్టెంబర్ 10వ తేదీ నుంచి 11 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తామన్నారు.

సాయుధ పోరాటంలో సుమారు 4000 మంది కమ్యూ నిస్టులు అమరులైతే, వారి త్యాగాలను కించ పరుస్తూ బీజేపీ హిందూ, ముస్లిం కొట్లాటగా చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గృహలక్ష్మికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, పెన్షన్లు, రేషన్ కార్డులు, దళిత బంధు, బీసీలకు రుణాలు, మైనార్టీలకు రుణాల విషయాలపై ఎన్నికలప్పుడు వచ్చే నాయ కులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు న్యాయం చేసే వారికి ఓటు వేసి గెలిపించాల న్నారు. ఈ ధర్నాలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండ మడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, మంగ నర్సింహులు, దొనూరు నర్సిరెడ్డి, ఎస్ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అన్నంపాట్ల కృష్ణ, సందెల శివ, ఎస్‌పీఆర్డీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుర్వంగా ప్రకాష్, వనము ఉపేందర్ పాల్గొన్నారు.

సెకండ్ ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించాలి

- సీఎం కేసీఆర్‌కు కూనంనేని లేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎంల సర్వీసులను క్రమబద్ధీకరించి వారికి న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్‌రావుకు సోమవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు ఆరు రోజుల నుంచి 5,500 మంది సెకండ్ ఏఎన్ఎంలు, యూపీహెచ్‌సీ, ఏఎన్ఎంలు, ఈసీఏఎన్ఎంలు వంటి వివిధ పేర్లతో పిలవబడుతున్న కాంట్రాక్టు ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్నారని వివరించారు. వారందరూ గత 16 ఏండ్లకు పైబడి విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వారు జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) ద్వారా రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్, ధ్రువపత్రాల పరిశీలనతో ఎన్నికయ్యారని పేర్కొన్నారు. ఎన్‌హెచ్ఎమ్ పథకంలో పనిచేస్తున్న సిబ్బందిని దేశంలోని అనేక రాష్ట్రాల్లో వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయడం, పక్కనున్న ఏపీలో శాఖాపరమైన పరీక్ష ద్వారా కొత్తగా పోస్టులను సృష్టించి కాంట్రాక్టు ఏఎన్ఎంలను క్రమబద్ధీకరించారని తెలిపారు.

మంత్రి సంతకాన్ని ఫోర్జరీ చేసిన మాయగాళ్లు

డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం..

నవతెలంగాణ-బంజారాహిల్స్

డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలంటూ ఏకంగా మంత్రి సంతకాన్ని ఫోర్జరీ చేశారు ఇద్దరు మాయగాళ్లు. ఈ మేరకు ఇద్దరిపై హైదరాబాద్ బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. వివరాల్లోకి వెళ్తే.. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం నర్రెగూడం గ్రామానికి చెందిన ఎం.డి.గౌస్ పాషా, గుంటి శేఖర్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంతకాన్ని ఫోర్జరీ చేశారు. దాని ద్వారా డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని సంగారెడ్డి కలెక్టర్‌కు సిఫారసు లేఖ పంపారు. అయితే, అధికారులు ఈ విషయాన్ని మంత్రి కార్యాలయం దృష్టికి తీసుకెళ్లగా అసలు విషయం బయటపడింది. మంత్రి పేరుతో నకిలీ లెటర్ హెడ్ తయారు చేశారని తేలడంతో మంత్రి ఓఎస్‌డీ డా.రాజేశ్వర్‌రావు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు నిందితులు గౌస్‌పాషా, గుంటి శేఖర్‌పై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మేమంతా హరీష్‌రావు వెంటే

మైనంపల్లి వ్యాఖ్యలను ఖండించిన కేటీఆర్

- అమెరికా నుంచి ట్వీట్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

'మేమంతా హరీశ్‌రావు వెంట ఉంటాం. మైనంపల్లి వ్యాఖ్యలను ఖండిస్తున్నా' అని మంత్రి కేటీఆర్ అన్నారు. వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుపై మైనంపల్లి హనుమంతరావు వ్యాఖ్యలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. ఈ మేరకు సోమవారం అమెరికా నుంచి కేటీఆర్ ట్వీట్ చేశారు. 'తన కుటుంబ సభ్యునికి టికెట్ నిరాకరించిన మన ఎమ్మెల్యే ఒకరు మంత్రి హరీష్‌రావుపై కొన్ని అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు. మేమంతా హరీశ్‌రావు వెంట ఉంటాం.పార్టీ ఆవిర్భావం నుంచి హరీశ్‌రావు ఉన్నారు. ఆయన బీఆర్ఎస్ మూలస్తంభంగా కొనసాగుతారు' అని ట్విట్టర్ ద్వారా ప్రకటించారు.

మరో రూపంలో అవకాశమిస్తాం

క్రిశాంక్ సహా పలువురికి మరో రూపంలో అవకాశమిస్తామని మంత్రి కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. తనను మళ్లీ సిరిసిల్ల నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికలకు నామినేట్ చేసినందుకు సీఎం కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలుపుతున్నట్టు కేటీఆర్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇక ప్రజా జీవితంలో నిరాశ, నిస్పృహలు ఎదురవుతాయని, సామర్థ్యం కలిగిన కొంత మంది నాయకులకు టికెట్లు లభించలేదన్నారు. క్రిశాంక్‌తో పాటు అలాంటి కొంత మంది నాయకులకు అవకాశం రాలేదని, వీరందరికి ప్రజలకు సేవ చేసేందుకు మరొక రూపంలో అవకాశం ఇస్తామని కేటీఆర్ ప్రకటించారు.

హైకోర్టు సీజేతో సీఎం కేసీఆర్ భేటీ..

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు భేటీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా కోర్టుల్లో మౌలిక వసతుల కల్పన, సంబంధిత అంశాలపై సోమవారం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం (ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీఐ) లో జరిగిన సమావేశంలో సీఎం కేసీఆర్ చర్చించారు. ఈ సందర్భంగా... హైకోర్టు జడ్జీలు జస్టిస్ శ్యామ్ కోషీ, జస్టిస్ అభినందన్ కుమార్ షావలి, జస్టిస్ వినోద్ కుమార్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ నర్సింగ్ రావు, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ తిరుమలాదేవి, లా సెక్రటరీ తిరుపతి, తదితర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

20 లక్షల మంది రైతులకు రుణమాఫీ ఎప్పుడు చేస్తారు?

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

లక్ష రూపాయల రైతు రుణమాఫీ ఆలస్యంపై బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ట్విట్టర్ వేదికగా సోమవారం స్పందించారు. 'ఖజానాలో డబ్బులపై అంచనా లేకుండానే రుణమాఫీ ప్రకటన చేశారా? లక్ష రూపాయల రైతు రుణమాఫీ కేవలం ప్రకటనలకే పరిమితమా? లేదా ఎన్నికల స్టంటా? .రాష్ట్రంలో 36.68 లక్షల మంది రైతులకు ప్రభుత్వం విడుదల చేసింది కేవలం రూ.7,753 కోట్లు మాత్రమే. రుణమాఫీ జరిగింది 16 లక్షల మంది రైతులు మాత్రమే. మిగతా 20 లక్షల మంది రైతులకు రూ.11,445.95 కోట్లు ఎప్పుడు విడుదల చేస్తారు' అంటూ ట్విట్టర్ వేదికగా సీఎం కేసీఆర్‌ను ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రశ్నించారు.



ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

- యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ డిమాండ్

నవతెలంగాణ- విలేకరులు

కాంట్రాక్ట్ ఏఎన్ఎంల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడి వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, ధర్నాలు చేశారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్‌పైన గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చలు జరిపినప్పటికీ ఏఎన్ఎంల పట్ల మొండి వైఖరిని వీడటం లేదన్నారు. కొత్తగా నియామకాల నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

నల్లగొండ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ వద్ద రెండో ఏఎన్ఎంల సమ్మెకు సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పాల్గొన్నారు. ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రెండో ఏఎన్ఎంలు ఆందోళన నిర్వహించారు.

కాంగ్రెస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, ఖమ్మం నగర అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ సంఘీభావం తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో సీఐటీయూ కార్యాలయం నుంచి రేవా హోటల్ వరకు ర్యాలీగా వెళ్లి జాతీయ రహదారిపై నిరసన చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఆఫీస్ ఎదురుగా కాంట్రాక్టు ఏఎన్ఎంలు ఉరి తాళ్లు బిగించుకుని నిరసన తెలిపారు. వికారాబాద్ పట్టణంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో సీఐటీయూ ఆధ్వర్యంలో మానవహారంగా ఏర్పడ్డారు.

జర్నలిస్టులకు ఇండ్లస్థలాలు ఇస్తామనడం సంతోషం

- సీఎం కేసీఆర్‌కు ఫెడరేషన్ కృతజ్ఞతలు
- పాములతో పోల్చడం సరైంది కాదని వ్యాఖ్య

నవతెలంగాణ-హైదరాబాద్

జర్నలిస్టులకు ఇండ్లస్థలాల ఇచ్చే విషయమై సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీని నెరవేరుస్తామని బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన సందర్భంగా చెప్పడం పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. దీర్ఘకాలికంగా జర్నలిస్టులు స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని గుర్తు చేసింది. ఇండ్లస్థలాలు మంజూరు చేసే వ్యవహారం ఫైనల్ స్టేజ్‌కు వచ్చిందని సీఎం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని చెప్పారు. అదే సందర్భంలో జర్నలిస్టులను పాములతో పోల్చడం సమంజసం కాదని అభిప్రాయపడింది. ఆయా పత్రికలు, ఛానళ్ల యాజమాన్యాల విధానాల ప్రకారం జర్నలిస్టులు విధులు నిర్వహించాల్సి వస్తుందన్న విషయం ప్రభుత్వానికి తెలియనిది కాదని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య తెలిపారు. జర్నలిస్టులు పనిచేసేది ప్రజలు, ప్రభుత్వం కోసమేనని చెప్పారు. ప్రతిక్షణం ప్రజలపక్షాన బాధ్యతలు నిర్వహించే జర్నలిస్టులను పాములతో పోల్చడాన్ని ఖండించారు. న్యూట్రల్‌గా ఉండే జర్నలిస్టులకే ఇండ్లస్థలాలు ఇస్తామనడం, వ్యతిరేకంగా రాసేవారికి ఇవ్వమని చెప్పడం న్యాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో మీడియా పాత్రను ఎవరూ శంకించలేరని వ్యాఖ్యానించారు. మీడియాను రాజ్యాంగం ఫోర్త్ ఎస్టేట్‌గా గుర్తించిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వం దృష్టికి, సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ఏదీఏమైనా జర్నలిస్టులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలుచేయాలని విజ్ఞప్తి చేశారు.

24న తలపెట్టిన సెమినార్ వాయిదా

జర్నలిస్టుల ఇండ్లస్థలాల కోసం ఈనెల 24న హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో సీనియర్ జర్నలిస్టులు, సంపాదకులు, బ్యూరో చీఫ్‌లు, రాజకీయపార్టీలతో ఫెడరేషన్ తలపెట్టిన సెమినార్‌ను సీఎం ప్రకటన నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ ప్రకటించింది. ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ ఫైనల్ స్టేజ్‌కు వచ్చిందని సీఎం చెప్పడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు అభిప్రాయపడింది. త్వరితగతిన ఇండ్లస్థలాల మంజూరు కోసం కొత్త విధానాన్ని రూపొందించి అమలుచేయాలని విజ్ఞప్తి చేసింది. లేనిపక్షంలో ఆందోళన కొనసాగిస్తామని ప్రకటించింది.

జీహెచ్ఎంసీ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచాలి

- పర్మినెంట్ ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలి : జీహెచ్ఎంసీ కార్మిక సంఘాల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులు, వివిధ కేటగిరీ ఉద్యోగుల వేతనాలను పెంచాలనీ జీహెచ్ఎంసీ కార్మిక సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జేఏసీ సమావేశం ఏసురత్నం (ఏఐటీయూసీ సీనియర్ నేత) అధ్యక్షతన జరిగింది. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ.. జేఏసీ కార్యాచరణను వివరించారు. యాజమాన్యం దిగివచ్చే వరకు డిమాండ్లపై జేఏసీ భాగస్వామ్య సంఘాలు విశాల దృష్టితో పనిచేయాలని కోరారు. సమావేశంలో జె. వెంకటేష్ (సిఐటియు రాష్ట్ర కార్యదర్శి), రెబ్బా రామారావు (హెచ్ఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), అంజాద్, శ్రీనివాస్ (హెచ్ఎంఎస్), శంకర్ (బిఎంఎస్, జిహెచ్ఎంసి నాయకులు) పాల్గొన్నారు. ఆర్. వాణి, మల్లేష్, నర్సిరెడ్డి (సిఐటియు), జైపాల్ రెడ్డి, ఆనంద్, వెంకటయ్య, కిషన్ (ఏఐటియుసి) తదితరులు పాల్గొన్నారు.



జేఏసీ కార్యాచరణ ఇదే

- ఈ నెల 24న ఉద్యమ కార్యాచరణ కోసం జెఏసి సమావేశం.
- 25న జీహెచ్ఎంసీ కమిషనర్ సంబంధిత అధికారులకు మెమోరాండం సమర్పణ
- ఆగస్టు 28 నుంచి జోనల్, సర్కిల్ కార్యాలయాల వద్ద ధర్నాలు - సభలు.
- ప్రభుత్వ వైఖరిని బట్టి తదుపరి సమరశీల కార్యాచరణ నిర్ణయం.

ఏడే మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

సీటును సిట్టింగ్ ఎమ్మెల్యే జీ సాయన్న కుమార్తె లాస్య నందితకు కేటాయించామన్నారు. హుజూరాబాద్ నుంచి పాడి కౌశిక్‌రెడ్డి, వేములవాడలో చల్మెడ లక్ష్మీనరసింహారావు పోటీ చేస్తారని తెలిపారు. కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు అభ్యర్థన మేరకు ఆ స్థానాన్ని ఆయన కుమారుడు సంజయ్‌కి కేటాయించి నట్టు వివరణ ఇచ్చారు. ఈ ఎన్నికలు అయ్యాక దేశమంతా పర్యటించి, బీఆర్ఎస్‌ను మరింత పటిష్టం చేస్తామన్నారు. దేశంలో రాజకీయ మార్పుకు తాము కట్టుబడే ఉన్నామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పాలనలో తాము సాధించిన అభివృద్ధే తమని మరోసారి గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అతి తక్కువ కాలంలో దేశంలో ఏ రాష్ట్రం సాధించలేని ప్రగతిని సాధించి, ఆదర్శంగా నిలిచామన్నారు. తమది పక్కా రాజకీయపార్టీనే అనీ, సన్యాసుల మఠం కాదని విలేకరులు అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. కమ్యూనిస్టులతో పొత్తు గురించి అడిగిన మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ...అన్ని చోట్లా అభ్యర్థుల్ని ప్రకటించాక ఇక పొత్తులు ఏంటి? అని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పంపిణీ గురించి అడిగిన మరో ప్రశ్నకు సమాధానంగా... పాముకు పాలుపోసి పెంచినట్టు రాష్ట్రంపై విష ప్రచారం చేసే పత్రికల్లో పనిచేసే జర్నలిస్టులకు మినహా మిగిలిన వారికి ఇస్తామని చెప్పారు. రుణ మాఫీపై కొన్ని పత్రికలు అడ్డగోలుగా రాసాయని, ఒకేసారి రుణమాఫీ చేశాక ఇప్పుడు వాళ్ల తలలు ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. న్యూస్ ఉంటే ఫర్వాలేదు...వ్యూస్‌ను కూడా న్యూస్‌లాగే ప్రచారం చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించం

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని సహించబోమని సీఎం కేసీఆర్ ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. 'యాంటీ పార్టీ ఎవరు పోయినా సరే.. వాళ్లు ఎంత పెద్దవారైనా సరే, వారిని పార్టీ నుంచి బయటకు పంపుతాం. క్రమశిక్షణ చర్యలు చిన్నచిన్నగా ఉండవు. వంద శాతం చర్యలు ఉంటాయి. పీకి అవతల పడేస్తాం. వాళ్ల ఖర్మ వారు పడతారు...' అని ఆయన హెచ్చరించారు. 'శ్రావణమాసం.. ఇవాళ మంచి ముహుర్తం. ధనుర్ లగ్నంలో పండితులు, వేద పండి తులు నిర్ణయించిన మేరకు కరెక్ట్‌గా 2:38 తర్వాత, అదే సమయం తర్వాత జాబితా విడుదల చేశాం. తప్పకుండా పార్టీ ఘన విజయం సాధించి, తెలంగాణ ను ఉన్నత శిఖరాలకు తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. మళ్లీ ఒక్కసారి తెలంగాణ ప్రజానీ కానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నా. ఇతర పార్టీలకేమో ఎన్నికలు ఒక పొలిటికల్ గేమ్. కానీ బీఆర్ఎస్ పార్టీకి టాస్క్. ఒక పవిత్ర యజ్ఞం లా, కర్తవ్యంలా ముందుకు తీసుకుని పోతున్నాం. అన్ని సర్దుబాటు చేసుకుని, మంచి అవగాహనతో ఈ నిర్ణయానికి వచ్చాం. భూపాలపల్లిలో వెంకటరమణా రెడ్డికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి మద్దతు ఇస్తున్నారు. తాండూరులో కూడా పట్నం మహేందర్ రెడ్డి కూడా రోహిత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నారు. ఇలా ఉన్నంతలో అన్ని సర్దుబాటు చేసుకుని, ఈ లిస్ట్ విడుదల చేశాం...' అని కేసీఆర్ వివరించారు.

నియోజకవర్గం అభ్యర్థి	నియోజకవర్గం అభ్యర్థి
1 .సిర్పూర్ - కోనేరు కోనప్ప	60. జూబ్లీహిల్స్ - మాగంటి గోపీనాథ్
2. చెన్నూరు (ఎస్సీ)- బాల్క సుమన్	61. సనత్‌నగర్ - తలసాని శ్రీనివాస్ యాదవ్
3. బెల్లంపల్లి (ఎస్సీ)- దుర్గం చిన్నయ్య	62. కార్వాన్ - ఐందల కృష్ణయ్య
4. మంచిర్యాల్ - నడిపెల్లి దివాకర్ రావు	63. చార్మినార్ - ఇబ్రహీం లోడీ
5. ఆసిఫాబాద్ (ఎస్టీ) - కోవా లక్ష్మీ	64. చాంద్రాయణ గుట్ట- ఎమ్ సీతారాం రెడ్డి
6. ఖానాపూర్ (ఎస్టీ) - భూక్యా జాన్సన్ రాథోడ్‌నాయక్	65. యాకుత్ పుర- సామ సుందర్ రెడ్డి
7. ఆదిలాబాద్ - జోగు రామన్న	66. బహదూర్‌పుర- అలీ బక్రీ
8. బోథ్ (ఎస్టీ) - అనిల్ జాదవ్	67. సికింద్రాబాద్ - టి పద్మారావు
9. నిర్మల్ - అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి	68. సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ) లాస్య నందిత
10. ముథోల్ - విఠల్ రెడ్డి	69. కొడంగల్- పట్నం నరేందర్ రెడ్డి
11. ఆర్మూర్ - ఆశన్నగారి జీవన్ రెడ్డి	70. నారాయణపేట్- రాజేందర్ రెడ్డి
12. బోధన్ - మహమ్మద్ షకీల్ ఆమిర్	71. మహబూబ్‌నగర్ - వీ శ్రీనివాస్‌గౌడ్
13. జుక్కల్ (ఎస్సీ) - హన్మంత్ శిందే	72. జడ్చర్ల - చర్లాకోలా లక్ష్మారెడ్డి
14. బాన్స్‌వాడ - పోచారం శ్రీనివాస్ రెడ్డి	73. దేవరకద్ర- ఆళ్ల వెంకటేశ్వరరెడ్డి
15. ఎల్లారెడ్డి- జాజుల సురేందర్	74. మక్తల్- చిట్టెం రామ్మోహన్ రెడ్డి
16. కామారెడ్డి - కె.చంద్రశేఖర్ రావు (కేసీఆర్)	75. వనపర్తి- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
17. నిజామాబాద్ అర్బన్ - బిగాల గణేశ్ గుప్తా	76. గద్వాల్- బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
18. నిజామాబాద్ రూరల్ - గోవర్దన్ బాజిరెడ్డి	77. అలంపూర్ (ఎస్సీ)- వీఎం అబ్రహం
19. బాల్కొండ - వేముల ప్రశాంత్ రెడ్డి	78. నాగర్‌కర్నూల్- మర్రి జనార్దన్ రెడ్డి
20. కోరుట్ల - డాక్టర్ కల్వకుంట్ల సంజయ్	79. అచ్చంపేట (ఎస్సీ)- గువ్వల బాలరాజు
21. జగిత్యాల్ - డాక్టర్ సంజయ్ కుమార్	80. కల్వకుర్తి- జీ జైపాల్ యాదవ్
22. ధర్మపురి (ఎస్సీ) - కొప్పుల ఈశ్వర్	81. షాద్‌నగర్ - ఏ అంజయ్య యాదవ్
23. రామగుండం - కోరుకంటి చందర్	82. కొల్లాపూర్- బీరం హర్షవర్దన్ రెడ్డి
24. మంథని - పుట్టా మధు	83. దేవరకొండ (ఎస్టీ)- రవీంద్ర కుమార్ రమావత్
25. పెద్దపల్లి - దాసరి మనోహర్‌రెడ్డి	84. నాగార్జున సాగర్- నోముల భగత్
26. కరీంనగర్ - గంగుల కమలాకర్	85. మిర్యాలగూడ- నల్లమోతు భాస్కర రావు
27. చొప్పదండి (ఎస్సీ)- సుంకె రవిశంకర్	86. హుజూర్ నగర్- శానంపూడి సైదిరెడ్డి
28. వేములవాడ -చల్మెడ లక్ష్మీనరసింహారావు	87. కోదాడ- బొల్లం మల్లయ్య యాదవ్
29. సిరిసిల్ల - కే తారకరామారావు	88. సూర్యపేట- జగదీశ్ రెడ్డి
30. మానకొండూరు (ఎస్సీ) - రసమయి బాలకిషన్	89. నల్లగొండ- కంచర్ల భూపాల్ రెడ్డి
31. హుజూరాబాద్ - పాడి కౌశిక్ రెడ్డి	90. మునుగోడు- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి
32. హుస్నాబాద్ - సతీశ్ కుమార్	91. భువనగిరి - పైళ్ల శేఖర్‌రెడ్డి
33. సిద్దిపేట - హరీశ్‌రావు	92. నకిరేకల్ (ఎస్సీ) - చిరుమర్తి లింగయ్య
34. మెదక్ - పద్మా దేవేందర్‌రెడ్డి	93. తుంగతుర్తి (ఎస్సీ)- జీ కిశోర్‌కుమార్
35. నారాయణఖేడ్ - మహారెడ్డి భూపాల్ రెడ్డి	94. ఆలేరు - గొంగిడి సునీత
36. ఆంథోల్ (ఎస్సీ) - చంటి క్రాంతి కిరణ్	95. స్టేషన్ ఘన్‌పూర్ (ఎస్సీ) కడియం శ్రీహరి
37. జహీరాబాద్ (ఎస్సీ) - కె.మాణిక్ రావు	96. పాలకుర్తి - ఎర్రబెల్లి దయాకర్ రావు
38. సంగారెడ్డి - చింతా ప్రభాకర్	97. డోర్నకల్ - డీఎస్ రెడ్యా నాయక్
39. పటాన్‌చెరు - గూడెం మహిపాల్‌రెడ్డి	98. మహబూబాబాద్ (ఎస్టీ) - బానోతు శంకర్ నాయక్
40. దుబ్బాక- కొత్త ప్రభాకర్ రెడ్డి	99. నర్సంపేట - పెద్ది సుదర్శన్ రెడ్డి
41. గజ్వేల్- కేసీఆర్	100. పరకాల - చల్లా ధర్మా రెడ్డి
42. మేడ్చల్- చామకూర మల్లారెడ్డి	101. వరంగల్ వెస్ట్ - దాస్యం వినయ్ భాస్కర్
43. మల్కాజ్‌గిరి- మైనంపల్లి హనుమంతరావు	102. వరంగల్ ఈస్ట్ - నన్నపునేని నరేందర్
44. కుత్బుల్లాపూర్- వివేకానంద	103. వర్ధన్నపేట (ఎస్సీ) - ఆరూరి రమేశ్
45. కూకట్‌పల్లి-మాధవరం కృష్ణారావు	104. భూపాలపల్లి - గండ్ర వెంకటరమణారెడ్డి
46. ఉప్పల్ -బండారు లక్ష్మారెడ్డి	105. ములుగు (ఎస్టీ) - బడే నాగజ్యోతి
47. ఇబ్రహీంపట్నం - మంచిరెడ్డి కిషన్ రెడ్డి	106. పినపాక (ఎస్టీ) - రేగా కాంతారావు
48. ఎల్బీనగర్ - దేవిరెడ్డి సుధీర్ రెడ్డి	107. ఇల్లందు (ఎస్టీ) - బానోతు హరిప్రియ నాయక్
49. మహేశ్వరం - సబితా ఇంద్రారెడ్డి	108. ఖమ్మం - పువ్వాడ అజయ్ కుమార్
50. రాజేంద్రనగర్ - ప్రకాశ్ గౌడ్	109. పాలేరు - కందాల ఉపేందర్‌రెడ్డి
51. శేరిలింగంపల్లి - అరెకపూడి గాంధీ	110. మధిర (ఎస్సీ) - లింగాల కమల్‌రాజు
52. చేవెళ్ల (ఎస్సీ)- కాలే యాదయ్య	111. వైరా (ఎస్టీ) - బానోతు మదన్‌లాల్
53. పరిగి - కొప్పుల మహేశ్ రెడ్డి	112. సత్తుపల్లి (ఎస్సీ) - సండ్ర వెంకట వీరయ్య
54. వికారాబాద్ (ఎస్సీ)- డా. మెతుకు ఆనంద్	113. కొత్తగూడెం - వనమా వెంకటేశ్వరరావు
55. తాండూరు - పైలట్ రోహిత్ రెడ్డి	114. అశ్వారావుపేట (ఎస్టీ) మెచ్చా నాగేశ్వరరావు
56. ముషీరాబాద్ - ముఠా గోపాల్	115. భద్రాచలం (ఎస్టీ) - తెల్లం వెంకటరావు
57. మలక్‌పేట - తీగల అజిత్ రెడ్డి	
58. అంబర్‌పేట్ - కాలేరు వెంకటేశ్	
59. ఖైరతాబాద్ - దానం నాగేందర్	

అవకాశాలు నీకోసం ఆగవు. నీవే వాటిని చేజిక్కించుకోవాలి

- ఆస్కార్‌వైల్డ్

సంపాదకీయం

రాజ్యాంగానికి తిలోదకాలా?

'మన రాజ్యాంగం గొప్పతనం అనేది దానిని అమలు చేసే పాలకుల చిత్తశుద్ధిపై ఆధారపడి ఉంటుంది. దీని అమలులో పాలకులు వైఫల్యం చెందితే ప్రజలు తిరుగుబాటు చేస్తారు.' రాజ్యాంగ నిర్ణాయక చివరి సభలో అంబేద్కర్ స్పష్టంగానే చెప్పారు. ప్రధాని ఆర్థిక సలహా మండలి అధ్యక్షుడు

వీరు కోరుకుంటున్నట్టు కొత్త రాజ్యాంగాన్ని రాస్తే భవిష్యత్తులో అనేక తరాల వారు ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత లాంటి మాటలను మరిచిపోవాల్సిందే. ఈ మౌలిక అంశాలను పరిరక్షించే బాధ్యత భారత పౌరులదే. జాతీయోద్యమ లక్ష్యాలను, ప్రజల ఆకాంక్షలను, రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేయ చూస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాల్సిందే. దేశ సంపదను కాపాడుకోవాలన్నా, దేశాభివృద్ధిని, ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలు రక్షించుకోవాలన్నా పోరాటమొక్కటే మార్గం.

వివేక్ దెబ్రాయ్ ఓ జాతీయ పత్రికకు రాసిన వ్యాసంలో 'ప్రస్తుత రాజ్యాంగం పరిపాలనకు అడ్డంకిగా ఉంది, దీనిని మార్చేసి 2047 కల్లా కొత్త రాజ్యాంగం రూపొందించుకోవాలి' అని పేర్కొన్నారు. ప్రధానమంత్రి అంతరంగికుడైన వివేక్ దెబ్రాయ్ ప్రధాని మనసులో లేని మాటలు మాట్లాడే సాహసం చేయగలరా? రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ఈ "బుద్ధిజీవుల" చిత్త శుద్ధి ఏపాటిది?

స్వాతంత్ర్యోద్యమ లక్ష్యాలు, ప్రజల ఆకాంక్షలు, భిన్నత్వాన్ని ప్రతిబింబించే విధంగా భారత రాజ్యాంగ నిర్మాణం జరిగింది. దేశాన్ని భిన్న జాతుల సమ్మేళనం(యూనియన్ ఆఫ్ ఇండియా)గా రాజ్యాంగం పేర్కొంది. ప్రజాస్వామ్యం, లౌకికవాదం రాజ్యాంగ మౌలిక లక్ష్యాలుగా ప్రకటించబడ్డాయి. పౌరుని ప్రాథమిక హక్కులు చట్టబద్ధం చేయబడ్డాయి. పౌరసత్వానికి కులం, మతం, భాష, లింగంతో సంబంధం లేదని రాజ్యాంగం స్పష్టం చేసింది. ఆదివాసులు, వెనకబడిన ప్రాంతాల ప్రజల భూమికి రక్షణలు కల్పించింది. దళితులు, ఆదివాసీలకు విద్య, ఉద్యోగం, చట్టసభల్లో తగు ప్రాతినిధ్యాలకు రిజర్వేషన్ల కల్పించింది. అలాంటి రాజ్యాంగాన్ని చడీచప్పుడూ లేకుండా ఇష్టానుసారం ఉల్లంఘించడం, ఎద్దేవా చేయడం ఈ "పరివారానికి" కొత్తేమి కాదు.



స్వాతంత్ర్యం వచ్చిన దగ్గర నుంచి ఆర్ఎస్ఎస్ అవకాశం దొరికినప్పుడల్లా రాజ్యాంగాన్ని తూర్పారపడుతూనే ఉంది. గోల్వార్కర్ దగ్గర నుంచి ప్రస్తుత బీజేపీ నాయకులందరూ రాజ్యాంగాన్ని కించపరుస్తూనే ఉన్నారు. ఇప్పుడూ అదే పనిలో ఉన్నారు. ప్రధానమంత్రి మోడీకి సైతం అందులో మినహాయింపేమిలేదు! స్వాతంత్ర్యం రావడానికి ఒక్క రోజు ముందు విడుదలైన వారి అధికార పత్రిక "ఆర్గనైజర్"లో అసలు మన జాతి నిర్మాణాన్నే తూలనాడారు. హిందుస్థాన్ హిందువులది మాత్రమేనన్నది వారి ప్రగాఢ నమ్మకం. ఆ పునాదులపైనే జాతి నిర్మించాలని వారి అభిలాష.

రాజ్యాంగాన్ని పునర్లిఖించాలన్న ఆలోచన కేవలం వివేక్ దెబ్రాయ్‌దే కాదు. వాజపేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడే అందుకు న్యాయమూర్తి ఎం.ఎన్.వెంకటాచలయ్య నాయకత్వంలో ఓ కమిటీ వేయడం... అది నివేదిక కూడా ఇవ్వడం వేగంగానే జరిగాయి. అయితే అప్పుడు ఆ సిఫార్సులను అమలు చేయలేదు. వివేక్ దెబ్రాయ్ ప్రధాన వాదన ఏంటంటే ప్రస్తుత రాజ్యాంగం ప్రభుత్వానికి ఆటంకాలు కలిగిస్తోందట. అంటే న్యాయ పరిశీలన గిట్టడం లేదన్నది దాని అంతరార్థం. న్యాయమూర్తులను ఎంపిక చేసే అధికారం కొలీజియం దగ్గరే ఉండడం బీజేపీకి అస్సలు గిట్టదు. మొన్నటి దాకా న్యాయశాఖ మంత్రిగా ఉన్న కిరణ్ రిజిజు కొలీజియం విధానాన్ని, సుప్రీంకోర్టును ఎన్ని సార్లు విమర్శించారో లెక్కలేదు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ కర్ సైతం అదే పాట పాడుతుంటారు. ఈ హిందుత్వవాదులకు దేశాభివృద్ధికి ప్రస్తుత రాజ్యాంగమే ప్రధాన అడ్డంకిగా కనిపిస్తోంది.

ఇజ్రాయిల్‌లో లాగా పార్లమెంటు ఆమోదించే చట్టాలు రాజ్యాంగ బద్ధమైనవో కాదో పరిశీలించే అవకాశం న్యాయవ్యవస్థకు ఉండకూడదన్నది వీరి అభిలాష. అందుకే 1935 నాటి భారత చట్టానికి యథాతథ రూపమే మన రాజ్యాంగం అన్న పాత వాదనను వివేక్ దెబ్రాయ్ మళ్లీ లేవనెత్తారు. మరోవైపు 'రాజ్యాంగాన్ని అనేక సార్లు సవరించాం. మునుపటి స్వరూపం లేదు కదా అందుకని కొత్తది రాసుకోవాలని' వితండవాదం చేస్తున్నారు. విచిత్రం ఏమిటంటే ప్రభుత్వానికి అనుకూలమైన తీర్పులిచ్చి ప్రస్తుత రాజ్యసభ సభ్యుడైన మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ కూడా ఇప్పుడు రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని ప్రశ్నిస్తున్నారు. నియంతృత్వం చెలాయించాలనుకునే వారికి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే, సెక్యులరిజాన్ని సమర్థించే రాజ్యాంగం అడ్డంకిగా కనిపించడంలో ఆశ్చర్యం లేదు.

వీరు కోరుకుంటున్నట్టు కొత్త రాజ్యాంగాన్ని రాస్తే భవిష్యత్తులో అనేక తరాల వారు ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, న్యాయ వ్యవస్థ స్వతంత్రత లాంటి మాటలను మరిచిపోవాల్సిందే. ఈ మౌలిక అంశాలను పరిరక్షించే బాధ్యత భారత పౌరులదే. జాతీయోద్యమ లక్ష్యాలను, ప్రజల ఆకాంక్షలను, రాజ్యాంగ స్ఫూర్తిని ధ్వంసం చేయ చూస్తున్న వారికి తగిన బుద్ధి చెప్పాల్సిందే. దేశ సంపదను కాపాడుకోవాలన్నా, దేశాభివృద్ధిని, ప్రజల ఆర్థిక, సామాజిక, రాజకీయ ప్రయోజనాలు రక్షించుకోవాలన్నా పోరాటమొక్కటే మార్గం.



అయ్యో....!!!

ఎర్రబారిన పొద్దు
కిరణాల్ని ఈటెలుగా చేసి
నిలువెల్లా తూట్లు పొడుస్తాంది
మసకబారిన జీవితాల్లో
ముసలం వచ్చి పడినట్లుగా
మురికినీటి సంద్రమైతాంది

గోకినకాడ సమ్మగా వుందని
పాలన నిద్రపోతాంది
అయ్యా.. సారూ
జోడింపుల చేతులన్నీ
విదిలించుకుని వెళ్తాంటే
అదిలింపుల ధోరణి
కన్నెర్ర చేస్తా చూస్తాందాది

నాలిక చేసిన తప్పుకు
గొంతు మీద కత్తి
కసితో నిమురుతాంటే
పాణం తల్లడిల్లుతాందాది
పోట్లాటలన్నీ ఆట్లాటలుగా
జన ప్రేక్షకులకు కనువిందై
ఉత్సాహం ఉరకలేస్తాంటే
ఏలిక నాలిక్కరుచుకుండాది

అయ్యా... ఓసారి మనసిప్పి
స్వచ్ఛందంగా చూడండి
పిసురంత ఊరట
బారెడు మన్నెత్తి కూర్చుంటే
తాటికాయంత కష్టం
తాండవం చేస్తాందాది

గుబులు గుర్రమెక్కి
జీవన మలుపుల్లో
మెరుపు వేగంతో వెళ్తుంటే
ఓటేసే చేయి వణుకుతుందాది
నిలబెట్టే నమ్మకం
రోజురోజుకూ కరుగుతుండాది

- నరెద్దుల రాజారెడ్డి
సెల్: 9666016636


తొలగని వలసదోపిడీ



సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పుడు రష్యా సహకారాన్ని కోరుతున్నాయి. గతంలో సోవియట్ యూనియన్‌గా ఉండిన కాలంలో తమ దేశాల్లో జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు ఏ విధమైన సహకారం లభించిందో ఇప్పుడు గుర్తు చేస్తున్నాయి. కాని ఇప్పటి రష్యా వేరు, అప్పటి సోవియట్ యూనియన్ వేరు. అయినప్పటికీ ప్రస్తుతం రష్యా కూడా అమెరికన్ ఆధిపత్యాన్ని ఎదిరించి వ్యవహరిస్తోంది గనుక గత కాలపు పాత్రనే తమ విషయంలో పోషించాలని బుర్కినా ఫాసో, నైగర్ వగైరా దేశాలు అభిలషిస్తున్నాయి.

గతంలో సామ్రాజ్యవాదుల పీడనలో ఉండిన దేశాలు ఆ వలస పాలన అంతమయ్యాక తమ తమ దేశాల్లో వలస దోపిడీకి ముగింపు పలికేందుకు వీలుగా ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థలను, సహజ వనరులను ప్రభుత్వ నియంత్రణలో నిర్వహించే విధానాలను అనుసరించారు. ఆ క్రమంలో సామ్రాజ్యవాద దేశాలు తమ ఖనిజ సంపదను, ఇతర సహజవనరులను కొల్లగొట్టే వీలులేకుండా చేశారు. స్వదేశాలలో పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి వీలుగా బహుళజాతి సంస్థల ప్రవేశాన్ని నియంత్రించే రక్షణ విధానాలను అనుసరించారు. ఇప్పుడు నయా ఉదారవాద విధానాలను తీసుకువచ్చి మళ్ళీ తమ ఆర్థిక, పారిశ్రామిక ఆధిపత్యాన్ని ఆ పాత వలసదేశాల మీద నెలకొల్పడానికి సామ్రాజ్యవాద దేశాలు పూనుకుంటున్నాయి.

అయితే వలస పాలన నుండి విముక్తి పొందినప్పటికీ, సామ్రాజ్యవాద దోపిడీనుండి పూర్తిగా విముక్తి సాధించలేకపోయిన దేశాలు కొన్ని ఉన్నాయి. పశ్చిమ ఆఫ్రికా ఖండంలో ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఆధిపత్యం కింద వలసలుగా ఉండిన దేశాలు ఈ కోవకి చెందుతాయి. ఆ దేశాలలో పాలకుల స్థానంలోకి స్థానికులతో ఏర్పడిన ప్రభుత్వాలు వచ్చినా, ఆ కొత్త పాలకులు తమ తమ ఆర్థిక వ్యవస్థలపై ఫ్రెంచి ఆధిపత్యాన్ని తొలగించలేక పోయాయి. దాని ఫలితంగా కనీసం తాత్కాలికంగానైనా ఫ్రెంచి సామ్రాజ్యవాద దోపిడీని నిలవరించలేకపోయాయి.



ప్రభాత్ పట్నాయక్

ఆ దేశాలలో ఫ్రెంచి సైన్యాలు తమ స్థావరాలను యథాతథంగా కొనసాగిస్తూ వచ్చాయి. ఆ దేశాలు ఫ్రెంచి కరెన్సీ వ్యవస్థ తోనే ముడిపడివున్నాయి. ప్రత్యేకంగా వలసదేశాలమీద పెత్తనం కొనసాగించడానికి 1945లో సిఎఫ్ఎ ఫ్రాంక్ అనే కరెన్సీని ఫ్రాన్స్ ప్రవేశపెట్టింది. ఆ తర్వాత ఫ్రెంచి కరెన్సీ యూరోతో అనుసంధానం అయిన తర్వాత ఈ దేశాల ఆర్థిక నిర్వహణ కూడా యూరోతో ముడిపడిపోయింది. ఈ సిఎఫ్ఎ ఫ్రాంక్ మారకపు విలువను వాస్తవానికన్నా ఎక్కువగా నిర్ధారించారు. ఆ విధంగా నిర్ణయించడం ఫలితంగా ఆ పశ్చిమ ఆఫ్రికా ప్రాంత దేశాలలో ఉన్న పరిశ్రమలు కొనసాగలేక మూతబడిపోయాయి. ఫలితంగా నిరుద్యోగం ప్రబలింది. (తూర్పు జర్మనీ పశ్చిమ జర్మనీతో విలీనం అయినప్పుడు కూడా ఇదే విధంగా జరిగింది. తూర్పు జర్మనీలో అనేక పరిశ్రమలు మూతబడ్డాయి.) ఇలా ఎందుకు జరిగింది? ఆ దేశంలో ఉత్పత్తి అయిన సరుకును కొనడానికి ఎక్కువ ధరను చెల్లించాల్సివచ్చింది. అదే సరుకును ఫ్రాన్స్ నుండి దిగుమతి చేసుకుంటే చవకగా లభించింది. దాంతో స్థానిక పరిశ్రమలు నిలదొక్కుకోలేకపోయాయి. అదే సమయంలో ఆ దేశాలలో లభించే ముడిసరుకులు, వ్యవసాయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మేటప్పుడు ఆ మార్కెట్‌లో ఉండే పోటీకి అనుగుణంగా తమ సరుకుల ధరలను సవరించుకోవలసివచ్చింది. అందువలన తమ దేశాల్లో కూలీలకు ఇచ్చే వేతనాలను కుదించవలసివచ్చింది. ఆ విధంగా దేశీయ మార్కెట్‌లో విదేశీ సరుకుల పోటీని తట్టుకుని నిలదొక్కుకోలేని పరిస్థితి ఒక పక్క, అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ ఫలితంగా తమ దేశాల శ్రామికుల వేతనాలను తగ్గించవలసిన పరిస్థితి ఇంకోపక్క ఏర్పడ్డాయి. అందువలన ఈ దేశాలు అభివృద్ధికి నోచుకోకుండా, నిరుపేదరికంలో కూరుకుపోయాయి. అంతే కాదు. ఈ దేశాలు తమ విదేశీ మారకపు నిల్వలలో అత్యధిక భాగాన్ని (కనీసం 50శాతాన్ని) ఫ్రాన్స్‌లో దాచుకున్నాయి. దాని ఫలితంగా ఫ్రాన్స్ దేశపు విదేశీమారకపు నిల్వలు అపారంగా పెరిగాయి. ఆ నిల్వల విలువలు తగ్గిపోకుండా ఉండాలంటే ఈ దేశాల కరెన్సీలు ఫ్రెంచి కరెన్సీతో మారకం ఒక స్థిరమైన రేటులో కొనసాగించాలి. అలా కొనసాగాలంటే ఆ దేశాల ద్రవ్య విధానాలు ఫ్రెంచి దేశపు ద్రవ్య విధానంతో ముడిపడివుండాలి. దాని ఫలితంగా తమ దేశాలలోఆర్థిక అభివృద్ధికి దోహదం చేసే విధానాలను అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో పశ్చిమ ఆఫ్రికా దేశాలు పడిపోయాయి.

పశ్చిమ ఆఫ్రికా దేశాలపై ఈ విధమైన ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ఫ్రాన్స్ ప్రభుత్వం నానా రకాల వికృత చర్యలకూ పూనుకుంది. తమకు అనుకూలంగా ఉండే ప్రభుత్వాలు ఏర్పడడం కోసం కొన్ని దేశాలలో ప్రజాస్వామ్యం ముసుగులో ఎన్నికల రిగ్గింగ్‌కు పాల్పడింది. మరికొన్ని దేశాలలో కుట్రల ద్వారా ప్రభుత్వాలను కూలదోసింది. మరికొన్ని చోట్ల అధినేతలను హత్య చేయించింది. ఈ విధమైన చర్యలలో మనకి కొట్టవచ్చినట్టు కనిపించే ఉదంతం 1983లో బుర్కినా ఫాసోలో జరిగింది. థామస్ సంకారా అనే సైన్యాధికారి, మార్క్సిస్ట్ విప్లవకారుడు, ఆఫ్రికా దేశాలన్నింటి మధ్యా ఐక్యత నెలకొల్పాలని వాంఛించినవాడు బుర్కినా ఫాసోలో 1983లో అధికారానికి వచ్చాడు. వెంటనే తన దేశం నుండి ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాలని ఆదేశించాడు. కాని కొద్ది రోజుల్లోనే అతనిని హత్య చేశారు. థామస్ సంకారాకు సన్నిహితులుగా ఉండినవారితోనే అతడిని హత్య చేయించారు. ఆ హత్యకు సూత్రధారిగా ఉండినవాడు ఫ్రెంచి సామ్రాజ్యవాదుల ఏజంట్. అతగాడే ఆ తర్వాత దేశాధ్యక్షుడయ్యాడు. ఆ తర్వాత పశ్చిమ ఆఫ్రికా దేశాలమధ్య ఆర్థిక సహకారం కోసం ఎకనామిక్ కమ్యూనిటీ ఆఫ్ వెస్ట్ ఆఫ్రికన్ స్టేట్స్ (ఇకోవాస్) అనే సంస్థను ఏర్పాటు చేశారు. ఈ సంస్థ నిజానికి సామ్రాజ్యవాదులకు అనుకూలంగా వ్యవహరించే నాయకులతో ఏర్పడింది. ఈ సంస్థ ద్వారా అన్ని పశ్చిమ ఆఫ్రికా దేశాలమీదా ఫ్రాన్స్ తన ఆధిపత్యాన్ని కొనసాగించగలుగుతోంది. ఈ ఆధిపత్యాన్ని ఎదిరించినందుకే థామస్ సంకారా హత్యగావించబడ్డాడు. కాని పశ్చిమ ఆఫ్రికా దేశాల ప్రజలకు అతడు ఆరాధ్యుడుగా నిలిచాడు.

అయితే ఇటీవల ఆ పశ్చిమ ఆఫ్రికా దేశాలలో కొన్నింటిలో సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలు తలెత్తుతున్నాయి. గినీ, మాలి, చాడ్, బుర్కినా ఫాసో వంటి దేశాల్లో ఇప్పుడు సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే ప్రభుత్వాలు వచ్చాయి. తమ దేశాలనుండి ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాని గత రెండు, మూడేండ్లుగా పట్టుబడుతున్నాయి. మాలిలో ఆ సైన్యాలను వెళ్ళగొట్టడంలో జయప్రదం అయారు.

ఈ దేశాల లిస్టులో తాజాగా నైగర్ చేరింది. ఈ దేశాలలో ప్రభుత్వాలన్నీ కుట్రల ద్వారా అంతకు ముందున్న సామ్రాజ్యవాద అనుకూల ప్రభుత్వాలను కూలదోసి అధికారానికి వచ్చినవే. నైగర్‌లో ఎన్నికైన ప్రభుత్వాన్ని కుట్ర ద్వారా కూలదోసి సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రభుత్వం వచ్చింది. దీంతో సామ్రాజ్యవాద దేశాలన్నీ తప్పుడు ప్రచారాన్ని మొదలుబెట్టాయి. తమ ఆధిపత్యాన్ని వ్యతిరేకించి వచ్చిన కొత్త ప్రభుత్వాలన్నీ ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రభుత్వాలే అన్న ప్రచారం చేస్తున్నాయి. అదే గతంలో తమకు అనుకూలంగా ప్రభుత్వాలు ఏర్పరచడం కోసం సాగించిన కుట్రల విషయంలో ఏనాడూ నోరు విప్పలేదు.

నైగర్ ఉదంతం సామ్రాజ్యవాదుల రెండు నాల్కల ధోరణిని స్పష్టంగా చూపిస్తుంది. ఇక్కడ ఎన్నికైన దేశాధ్యక్షుడు బాజౌమ్ సామ్రాజ్యవాదానికి పూర్తిగా అనుకూలుడు. ఎంతదాకా పోయాడంటే తన దేశంలో ఉన్న ఫ్రెంచి సైన్యాల సంఖ్యను ఇంకా పెంచాలని కోరాడు! దాంతో అతడికి సెక్యూరిటీగా ఉండిన వారినే ఉపయోగించి నైగర్ దేశం సైన్యంలోని ఉన్నతాధికారుల బృందం బాజౌమ్‌ను పదవినుండి తప్పించి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. అమెరికా దేశపు దేశాంగ సహాయ మంత్రిగా (డెప్యూటీ సెక్రటరీ ఆఫ్ స్టేట్) ఉన్న విక్టోరియా న్యూలాండ్ సవ్యంగా నైగర్ పోయి అక్కడ కుట్రదారులలో ముఖ్యుల్ని కలుసుకుని మళ్ళీ బాజౌమ్‌ను దేశాధ్యక్షుడిగా తీసుకురావాలని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని (!) కోరారు. ఇదే విక్టోరియా న్యూలాండ్ 2014లో ఎన్నికైన విక్టర్ యానుకోవిచ్ ప్రభుత్వాన్ని అధికారాన్నుంచి తప్పించడానికి పన్నిన కుట్రకు సూత్రధారిగా వ్యవహరించారు. ఆ తర్వాత అక్కడ అమెరికా అనుకూల ప్రభుత్వం ఏర్పడడం ప్రస్తుతం కొనసాగుతున్న యుద్ధానికి ఏ విధంగా దారితీసిందో మనం చూస్తున్నాం. సామ్రాజ్యవాదులకి ప్రజాస్వామ్యం మీద నిజమైన ప్రేమ లేదు అని, కేవలం తమ ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడం కోసం అవసరం వచ్చినప్పుడు మాత్రమే ఆ పదాన్ని ఉపయోగిస్తారని దీనిని బట్టి చెప్పవచ్చు.

ఏదైనప్పటికీ కుట్రల ద్వారా ప్రభుత్వాలను ఏర్పరచడం అభ్యంతరకరమే కదా! అని వాదించవచ్చు. కాని పశ్చిమ ఆఫ్రికాలోని చాలా మంది ప్రభుత్వ నేతలు ఫ్రెంచి ప్రభుత్వంతో, ఫ్రెంచి పెట్టుబడిదారీ వర్గంతో కుమ్మక్కై, తమ దేశాలలో ఉన్న అపారమైన సహజవనరుల నిల్వలను ఫ్రాన్స్ కొల్లగొట్టడానికి సహకరిస్తూ ఆ క్రమంలో స్వంతంగా ఆస్తులను విపరీతంగా పోగేసుకున్నారు. ఆ ప్రాంతంలో యురేనియం నిల్వలు అపారంగా ఉన్నాయి. ఫ్రాన్స్‌లో విద్యుత్తు ఎక్కువగా అణువిద్యుత్ ప్లాంట్లలో జరుగుతుంది. వాటికి యురేనియం ముడిపదార్థం కావాలి. దానిని కొల్లగొట్టడానికి సహకరించి, ఆక్రమంలో సంపాదించిన అపార ధనాన్ని ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేయడానికి వెదజల్లి అధికారం తిరిగి సంపాదించుకుంటున్న దేశాధినేతలు వాళ్ళు. "ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఎన్నికైన" ఈ ప్రభుత్వాలకు విస్తృత ప్రజానీకపు మద్దతు ఏమాత్రమూ లేదు. అవినీతి పద్ధతుల్లో అవినీతిపరులైన వ్యక్తులు ఎన్నికలను తారుమారు చేయడం ద్వారా అధికారంలోకి రాగలిగారే తప్ప ప్రజాభిమానం పొందడం ద్వారా కాదు.

మరో పక్క అక్కడి దేశాల సైన్యాలలో విప్లవకర భావాలున్నవారు, దేశభక్తులు గణనీయంగా ఉన్నారు. వారి సారధ్యంలో నైగర్‌లో జరిగిన "కుట్ర"కు దేశ ప్రజలనుండి విశేషమైన మద్దతు లభించింది. చివరికి పశ్చిమ దేశాల మీడియా నిర్వహించిన సర్వే కూడా నైగర్ ప్రజల్లో అత్యధిక శాతం ఫ్రెంచి సైన్యాలను వెళ్ళగొట్టాలనే అభిప్రాయాన్ని బలంగా సమర్థిస్తున్నారని తేల్చి చెప్పింది. ఎన్నికల్లో మితిమీరిన అవినీతి పద్ధతులకు పాల్పడడం ప్రస్తుతం నైజీరియాలో మనకి కనిపిస్తోంది.

అక్కడ దేశాధ్యక్షుడిగా ఉన్న బోలా టినుబు మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు, హవాలా లావాదేవీలకు సహకరించి ఆ క్రమంలో విపరీతంగా సంపాదించుకున్నాడు. అతగాడు అమెరికాలో ఉన్న కాలంలో ఆ అక్రమ వ్యాపారస్తులతో సంబంధాలు ఏర్పడ్డాయి. నైజీరియాకు తిరిగి వచ్చాక అక్కడి రాజకీయ నాయకులందరిలో తానే అత్యంత సంపన్నుడని తెలుసుకుని, ఎన్నికల్లో దిగి డబ్బుతో ఓట్లు కొని దేశాధ్యక్షుడయాడు. నైజీరియాలోని అమెరికన్ దౌత్య కార్యాలయంతో అనునిత్యం సంప్రదింపుల్లో ఉంటాడు. పొరుగుదేశం అయిన నైగర్‌లో కొత్త ప్రభుత్వం (సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించే ప్రభుత్వం) ఏర్పడగానే ఏకపక్షంగా ఆ దేశానికి విద్యుత్ సరఫరాను నిలిపివేయాలని నిర్ణయించాడు. ఇకోవాస్‌కు ఈ బోలా టినుబు ప్రస్తుతం చైర్మన్‌గా ఉన్నాడు. ఆ పదవిని ఉపయోగించి తక్కిన దేశాలనన్నింటినీ నైగర్‌కు వ్యతిరేకంగా సమీకరించడానికి పూనుకున్నాడు. నైగర్‌లో బాజౌమ్ ప్రభుత్వాన్ని తిరిగి ఏర్పరచకుంటే తమ సంస్థ సైనిక చర్యకు సైతం పూనుకుంటుందని హెచ్చరించాడు.

కాని నైజీరియాలోని పరిస్థితులు ఎంత ఇబ్బందికరంగా ఉన్నాయంటే నైగర్‌లో సైనిక జోక్యం చేసుకోగల స్థితి నైజీరియాకు లేదు. పైగా గినీ, బుర్కినా ఫాసో, మాలి దేశాలు నైగర్‌లో గనుక ఇకోవాస్ జోక్యం చేసుకుంటే తమ దేశాల సైన్యాలు నైగర్ ప్రభుత్వానికి అండగా నిలబడతాయని హెచ్చరించారు. ఈ పరిస్థితి ప్రస్తుతం పశ్చిమ ఆఫ్రికాలో ఉన్న సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రభుత్వాలకు అనుకూలంగా తయారైంది.

అయినప్పటికీ, బోలా టినుబు, అతడికి అనుకూలంగా ఉన్న కూటమి నైగర్ సరిహద్దుల్లో సైన్యాలను మోహరిస్తున్నాయన్న వార్తలు వినవస్తున్నాయి. అంటే పశ్చిమ ఆఫ్రికాలో యుద్ధ వాతావరణం ఏర్పడుతోందన్నమాట. ఈ యుద్ధం ఒకవేళ జరిగితే అది సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ప్రతిఘటించే శక్తులకూ, సామ్రాజ్యవాదానికీ మధ్య యుద్ధంగా ఉంటుంది. ఇందులో సామ్రాజ్యవాద దేశాలు ప్రత్యక్షంగా దిగకపోయినా, తమ తొత్తులద్వారా పాల్గొంటున్నట్టు గుర్తించాలి. ఇది వలస దోపిడీనుండి తమ దేశాలను విముక్తి చేయడానికి జరుగుతున్న ప్రయత్నాలను సైనిక పరమైన జోక్యంతో సామ్రాజ్యవాద శక్తులు దెబ్బ తీయడానికి చేస్తున్న కుట్ర. తాము స్వయంగా జోక్యం చేసుకోడం కన్నా తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న ఇకోవాస్ ద్వారా కార్యం సాధించుకోవాలన్నదే సామ్రాజ్యవాదుల కుట్ర.

ఇక్కడ విశేషం ఏమంటే సామ్రాజ్యవాద ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న ప్రభుత్వాలు ఇప్పుడు రష్యా సహకారాన్ని కోరుతున్నాయి. గతంలో సోవియట్ యూనియన్‌గా ఉండిన కాలంలో తమ దేశాల్లో జరిగిన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాలకు ఏ విధమైన సహకారం లభించిందో ఇప్పుడు గుర్తు చేస్తున్నాయి. కాని ఇప్పటి రష్యా వేరు, అప్పటి సోవియట్ యూనియన్ వేరు. అయినప్పటికీ ప్రస్తుతం రష్యా కూడా అమెరికన్ ఆధిపత్యాన్ని ఎదిరించి వ్యవహరిస్తోంది గనుక గత కాలపు పాత్రనే తమ విషయంలో పోషించాలని బుర్కినా ఫాసో, నైగర్ వగైరా దేశాలు అభిలషిస్తున్నాయి.

-స్వేచ్ఛానుసరణ

ప్రధానిగా కాదు... మనిషిగా ఆలోచించండి మోడీజీ!

"కారే రాజుల్, ఏలరే రాజ్యముల్, వారేరీ, సిరి మూట గట్టుకుని పోవం జాలిరే!" అన్నారు పోతన. అందుకే అధికారమే ప్రధానంగా భావించే ప్రధానిగా కాక, ప్రాణముంటే చాలనుకునే సగటు మనిషిగా ఆలోచించండి! ధనమా? ప్రాణమా? దేన్ని కోరుకుంటారు? బడా కార్పొరేట్ల ధనరాసుల కోసం, వందలాది గిరిజనుల ప్రాణాలను హరింపజేయటం మానవత్వమా మోడీజీ!

ప్రధానిగా మీరు తీసుకుంటున్న వేతనం, లక్షల విలువైన మీ సూట్లు, విదేశాల నుండి కూడా తెప్పించు కుంటున్న ఖరీదైన పౌష్టికాహారం, నివసించే ఇంద్రభవనం, విహరించే ప్రత్యేక విమానం వగైరాలన్నీ ప్రజా ధనమే గదా. కోట్లాది బడుగు జీవుల ఓట్లతో ప్రధాని వైనందునే కదా మీరింతటి విలాస జీవనం ప్రాప్తించింది! ఈ వాస్తవాన్ని విస్మరించటం కన్నా, కృతఘ్నత ఇంకేముంటుంది మోడీజీ! చాయ్ వాలాను, బీసీనంటూ ప్రధానియైన మీరు ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్లకు కట్టబెట్టి రిజర్వేషన్లు లేకుండా చేసి, కోట్లాది బీసీల పొట్ట గొట్టటం మానవీయతా మోడీజీ!



పాతూరి వెంకటేశ్వరరావు

వాళ్ళ సంపద గుట్టల్ని పెంచగలిగినంత వరకే మీ అవసరం. అది మీ వల్ల కాదనుకున్న మరుక్షణం, వాడేసిన టూత్‌పేస్ట్‌లా మిమ్మల్ని విసిరేస్తారు కార్పొరేట్లు! కానీ కష్టజీవులకు సంపదతో పనిలేదు, వాళ్ళ కూడు, గూడు, గుడ్డ, విద్య వైద్యాలకు భరోసా కల్పిస్తే చాలు, వాళ్ళు మిమ్మల్ని తమ గుండె గుడిలో ప్రతిష్ఠించుకుంటారు! చరిత్ర చెబుతున్న సత్యమిదే మోడీజీ! ఇక ప్రస్తుత విషయానికొద్దాం!

"ప్రపంచంలో ఎక్కడ యుద్ధం జరిగినా, అమెరికా చేతికి రక్తమంటుతుంది!" ఇది ప్రపంచ నానుడి! "దేశంలో ఎక్కడ మత ఘర్షణలు చెలరేగినా బీజేపీ, ఆరెస్సెస్ చేతికి రక్తమంటుతుంది!" ఇది భారతీయుల అనుభవం!

ఆయిల్ నిక్షేపాల కోసం అరబ్ దేశాలపై దాడులను ప్రోత్సహిస్తుంటుంది అమెరికా! అందుకే 'ఈ ఆయిల్ నిక్షేపాలు, మాకు వరమో? అమెరికా వల్ల, అవి మాకు శాపమో తెలియటం లేదంటూ, వాపోతుంటారు అరబ్ ప్రజలు! "ఖనిజాలున్నవని తెలిస్తేచాలు, మా నివాస ప్రాంతాలపై దాడులను ప్రోత్సహిస్తున్నది బీజేపీ ప్రభుత్వం! అందుకే ఈ అడవులు, కొండలు, ప్రకృతి మాకు ప్రసాదించిన వరమో, బీజేపీ వల్ల శాపమో అర్థం కావటం లేదంటూ బావురుమంటున్నారు భారతీయ గిరిజనులు! అమెరికాలోని ఆయుధ, ఆయిల్ వ్యాపారుల దురాశను తీర్చేందుకు ప్రపంచ వ్యాప్తంగా అపఖ్యాతి ఎదురవుతున్నా సరే యుద్ధాలకు వెనకాడని అమెరికా ప్రభుత్వం లాగే - బడా కార్పొరేట్ల దురాశను, తీర్చేందుకు జాతీయంగా, అంతర్జాతీయంగా అపఖ్యాతి చుట్టుముడుతున్నా సరే గిరిజనులపై దాడులను ప్రోత్సహిస్తూనే ఉంటుంది బీజేపీ ప్రభుత్వం! అనుకుంటున్నారు ప్రజలు! "మా పాలనలో దేశం భద్రంగా ఉంటుంది! నేను కాపలాదారును! ఈశాన్య భారతాన శాంతిని నెలకొల్పుతాను' అంటూ ప్రధాని అయ్యారు! మీ హయాంలో మీ డబులింజన్ సర్కారు పాలనలో మృగాలు కూడా సిగ్గుపడేలా స్త్రీమూర్తులను నగ్నంగా ఊరేగించారు. పైశాచికంగా అత్యాచారం చేసి, కుకీలను రాక్షసంగా హతమార్చారు. మిమ్మల్ని సిగ్గు, అవమాన, అసమర్థ, న్యూనతా భావాలు ఉక్కిరి, బిక్కిరి చేయటం లేదా మోడీజీ?

మీరలా చేయనందువల్లనే, జాతీయంగా, అంతర్జాతీయంగాను, బీజేపీ డబులింజన్ సర్కారుపై వెల్లువెత్తిన విమర్శలను, మీ అభిమానులు సైతం



నాడు ఈస్టిండియా వారు ప్రజలను విభజించి, దేశాన్ని పాలించారు! నేడు నార్తిండియా పాలకులు కష్టజీవులను విభజించి, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారంటూ సౌతిండియా ప్రజలు వాపోతున్నారు. రామాలయాన్ని కట్టాడు, దేశాన్ని రామ రాజ్యంగా రూపొందిస్తాడు మోడీ అనుకుంటే, రావణకాష్టంగా మార్చాడు అంటూ వాపోతున్నారు ఉత్తర భారతీయులు! బీజేపీ ఉన్నంత కాలం శాంతి మాట దేవుడెరుగు, అశాంతి, హాహాకారాలు చల్లారవుగాక చల్లారవంటూ బావురుమంటున్నారు ఈశాన్య భారతీయులు! దయనీయ 'ఉత్తమ ప్రధాని'వి కాలేకపోయినా, కనీసం 'ఉత్తమ మానవునిగా (నరేంద్రునిగా) నైనా జీవించండి మోడీజీ!

విశ్వసిస్తున్నారు! ఆ విమర్శలివే... నాడు గుజరాత్‌లో మైనారిటీ ముస్లింలపై మెజారిటీ హిందూ మూకుమ్మడి దాడులకు గేట్లెత్తి - హిందూ ఓటర్ల సమీకరణ ద్వారా మీరు బీజేపీ అధికారాన్ని సుస్థిరాన్ని సుస్థిరం చేసుకున్నట్లే, నేడు మణిపూర్‌లో బీరేన్‌సింగ్ మైనారిటీ కుకీ క్రైస్తవులపై, మెజారిటీ మెయితీ హిందూ మూకదాడులకు గేట్లు తెరిచి, మెయితీల సమీకరణ ద్వారా, బీజేపీ అధికారాన్ని సుస్థిరం చేసుకునే ప్రయత్న ఫలితమే 'మణిపూర్ - మారణ కాండ'ని భారతీయులే కాదు, అంతర్జాతీయ పరిశీలకులూ ప్రకటించారు! రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వమూ బుద్ధి పూర్వకంగా కొనసాగిస్తున్నదే మణిపూర్ దహనకాండ! ఎందుకంటే, రత్నాలు, వజ్రాలతో సహా 42 రకాల విలువైన ఖనిజాలున్న, మణిపూర్ పర్వత, అటవీ ప్రాంతాలపై బడా కార్పొరేట్ల కన్నుబడింది. అక్కడ నుండి కుకీలను భీతావహుల్ని చేసి పారగొట్టేందుకే అలా చేస్తున్నట్లు ప్రపంచం కోడైకూస్తున్నది! అందుకు సాక్ష్యాలు...1. మణిపూర్‌లో మీరు నియమించిన మహిళా కమిషనర్ అన్నమాటలివీ "నేనెప్పటికప్పుడు మణిపూర్ మంటల వివరాలను, సీఎం ఛాంబరుకు పంపుతూనే ఉన్నాను, వారు స్పందించటం లేదు' అన్నారు! 2. "మణిపూర్ సంఘటనలను గంటల ప్రాతిపదికన రాష్ట్ర, కేంద్ర, హెూంశాఖలకు, సీఎం, పీఎం ఛాంబర్లకు పంపుతూనే ఉన్నా"నని మణిపూర్ గవర్నర్ ప్రకటించారని మీడియా సమాచారం! 3.మిమ్మల్ని కలిసేందుకు అపాయింట్‌మెంటు దొరకనందున, మణిపూర్ మారణకాండ వివరాలను పీఎం ఛాంబర్‌లో ఇచ్చామని కొందరు మణిపూర్ ఎమ్మెల్యేలు ప్రకటించారు! 4.మానవ జాతికే అవమానకరమైన వీడియో వైరలైన సందర్భంలో ఇదే కాదు, ఇలాంటివి ఎన్నో జరిగాయని సీఎం బీరేన్‌సింగ్ ప్రకటించాడు! 5.మణిపూర్‌లో నా ఇల్లే తగలబడితే, ఇక సామాన్యుల గతేంటి? అంటూ కేంద్ర బీజేపీ సహాయ మంత్రే వాపోయారు! 6.బీజేపీ సర్కారు మీద ప్రజలు విశ్వాసాన్ని పూర్తిగా కోల్పో యారని బీజేపీ ఎమ్మెల్యేలే ప్రకటించారు. 7.మే నెలలోనే ఆర్టికల్ 355 కింద మణిపూర్‌లో కేంద్ర బలగాలను దించి, రక్షణ బాధ్యతను మీ చేతుల్లోకి తీసుకున్నారు. అయినా సరే వందలాది చర్చీలు ధ్వంసమైనయి! గ్రామాలు తగలబడ్డాయి, 180మందికి పైగా చనిపోయారు, అసంఖ్యాకులు గాయాల పాలయ్యారు. వేలాది మంది సభ్యులు కొండా, కోనల్లో తలదాచుకుంటున్నారు. మీ శిబిరాల్లో తలదాచుకుంటున్న స్త్రీ, బాల, వృద్ధులు చావలేక బతుకుతున్నారు! ఇది బీజేపీ డబులింజన్ సర్కారు ప్రణాళికా బద్ధంగా నిర్వహిస్తున్న దారుణ మారణకాండనటానికి ఇంతకన్నా నిదర్శనాలేం కావాలి? మోడీగారికి మణిపూర్ మంటల నార్పే చిత్తశు ద్ధి ఉంటే 355కు బదులు 356 ద్వారా రాష్ట్రపతి పాలన విధించి ఉండేవారని ఊరూ, వాడా వాపోతున్నారు!

అంతర్జాతీయంగా మీరు వల్లించే ఆదర్శాలకు, దేశీయంగా మీ చేతలకూ పొంతన లేకపోవటంతో, భారతీయులే కాదు, ప్రపంచ నేతలు సైతం మీరేంటో తెలియక జుట్టు పీక్కుంటున్నారు మోడీజీ! ఉదాహరణకు ప్రజాస్వామ్యం మారక్తంలోనే ఉంది! 'భిన్నత్వంలో ఏకత్వమే మా భారతీయ విశిష్టత! 'వసుదైన కుటుంబమే మాకు ఆదర్శం! అంటూ అంతర్జాతీయ వేదికల మీద విశ్వగురువులా ప్రవచించారు! కానీ భారత్‌లో మాత్రం ఒకే దేశం! ఒకేమతం! అంటూ హిందూ - ముస్లిం, హిందూ - క్రిస్టియన్ విద్వేషాలను జ్వలింపజేస్తున్నారు! 'ప్రజాస్వామ్యం' అన్న పాఠ్యాంశాన్నే పాఠ్యగ్రంథాల నుండి తొలగించేసారు! ఉదాహరణకు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని అట్ట హాసంగా ఆవిష్కరించి గిరిజనోద్ధారక నేతగా ప్రశంసించారు! మణిపూర్ స్త్రీల అమానవీయ మారణకాండకు ఏమాత్రం చలించని, కనీసం ఒక స్త్రీగానైనా స్పందించని గౌరవనీయ గిరిజన స్త్రీని రాష్ట్రపతిని చేసావు. అలా మీ గిరిజన ప్రేమను ప్రపంచానికి చాటావు! నిశ్శబ్దంగా చర్చకు అవకాశమివ్వకుండా గిరిజన వ్యతిరేక, అటవీ విధ్వంసక చట్టాలను చేసావు మోడీజీ! ఉదాహరణకు మణిపూర్ దారుణాలను కనీసం ప్రపంచం కోసమైనా ఖండించకపోగా, వాటిని గూర్చి నిలదీసిన ప్రతిపక్షాలపై మీరు ప్రదర్శించిన వెటకారాలకు, చప్పట్లు కొడుతున్న మహనీయులను, బల్లలు చరుస్తున్న మహిళా మణులను మంత్రులుగా నియమించుకున్నావు!

మణిపూర్ మంటలనార్పండి మహాప్రభో అంటూ దేశం గగ్గోలు పెడుతుంటే, ప్రజల దృష్టిని మళ్ళిం చేందుకని హర్యానాలో మత విద్వేషపు మంటల్ని రేపి అదిగో అటు చూడమంటున్నావు! నాడు ఈస్టిండియా వారు ప్రజలను విభజించి, దేశాన్ని పాలించారు! నేడు నార్తిండియా పాలకులు కష్టజీవులను విభజించి, కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారంటూ సౌతిండియా ప్రజలు వాపోతున్నారు. రామాలయాన్ని కట్టాడు, దేశాన్ని రామ రాజ్యంగా రూపొందిస్తాడు మోడీ అనుకుంటే, రావణకాష్టంగా మార్చాడు అంటూ వాపోతున్నారు ఉత్తర భారతీయులు! బీజేపీ ఉన్నంత కాలం శాంతి మాట దేవుడెరుగు, అశాంతి, హాహాకారాలు చల్లారవుగాక చల్లారవంటూ బావురు మంటున్నారు ఈశాన్య భారతీయులు! దయనీయ 'ఉత్తమ ప్రధాని'వి కాలేకపోయినా, కనీసం 'ఉత్తమ మానవునిగా (నరేంద్రునిగా) నైనా జీవించండి మోడీజీ!

సెల్:9849081889

నవతెలంగాణ

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదును పెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.





వ్యయం అధికం...పనులు స్వల్పం

నత్తనడకన కేంద్ర ప్రాజెక్టుల నిర్మాణం | గురి తప్పుతున్న లక్ష్యాలు

న్యూఢిల్లీ : దేశంలో మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ప్రధాని నరేంద్ర మోడీ తరచూ చెబుతుంటారు. అప్పుడప్పుడూ వాటికి సంబంధించిన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తూనో లేదా వాటిని ప్రారంభిస్తూనో ఉంటారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఈ హడావిడి ఎక్కువగా కన్పిస్తుంది. అయితే మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వ లక్ష్యాలు గురి తప్పుతున్నాయని ఇటీవల విడుదలైన రెండు నివేదికలు వేలెత్తి చూపాయి.

భారత్‌మాల ప్రాజెక్టుపై...

వీటిలో కాగ్ నివేదిక ఒకటి. దేశంలో 2017-2022 మధ్యకాలంలో దాదాపు 35 వేల కిలోమీటర్ల పొడవునా రూ.5.35 లక్షల కోట్ల వ్యయంతో ఆర్థిక కారిడార్లు, జాతీయ రహదారులు, సరిహద్దు రోడ్లు, కోస్తా హైవేలు నిర్మించేందుకు ఉద్దేశించిన భారత్‌మాల ప్రాజెక్ట్ నత్తనడకన సాగుతోందని కాగ్ తెలిపింది. ఈ సంవత్సరం మార్చి నాటికి కేవలం 13,499 కిలోమీటర్ల పొడవైన జాతీయ రహదారి నిర్మాణం మాత్రమే పూర్తయింది. అనుకున్న లక్ష్యంలో ఇది కేవలం 38.79% మాత్రమే. ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.8.47 లక్షల కోట్లు మంజూరు చేశారు. ప్రారంభంలో కిలోమీటరుకు రూ.15.37 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేయగా ఇప్పుడా వ్యయం రూ.32.17 కోట్లకు చేరింది. వాస్తవానికి ఈ ప్రాజెక్టు నిర్మాణం గత సంవత్సరం సెప్టెంబర్‌తోనే పూర్తి కావాల్సి ఉండగా ఆ తర్వాత ఆరు నెలలు గడిచినా కేవలం 40% మాత్రమే పూర్తయింది. మరోవైపు ప్రాజెక్టు వ్యయం ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతోంది. అటవీ అనుమతులు, ఇతర వివాదాల కారణంగా నిలిచిపోయిన ప్రాజెక్టులను సమస్యలను పరిష్కరించకుండానే భారత్‌మాల ప్రాజెక్టులో చేర్చారు. పైగా ప్రాజెక్టు నిర్మాణ దశలో అనేక మార్పులు, చేర్పులు చేశారు. కొన్ని ప్రాజెక్టుల విషయంలో కనీసం నివేదికలు కూడా రూపొందించలేదు. పర్యావరణ అనుమతులు పొందకుండానే ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించిన ఉదంతాలు ఉన్నాయి.

పీఎం గ్రామీణ్ సడక్ యోజనపై...

ఇక ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన పథకంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఇచ్చిన నివేదిక కూడా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టింది. ఇది గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల నిర్మాణానికి ఉద్దేశించిన పథకం. దీనిని 2000వ సంవత్సరంలో అప్పటి వాజ్‌పేయి ప్రభుత్వ హయాంలో ప్రారంభించారు. అప్పటి నుండి గత



సంవత్సరం అక్టోబర్ 25వ తేదీ వరకూ రూ.2,87,798 కోట్లు ఖర్చు చేశారు. ఈ రోడ్ల నిర్మాణంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కూడా భాగస్వాములను చేసింది. మొదటి దశలో 1.57 లక్షల ఆవాసాలను కలుపుతూ 6.45 లక్షల కిలోమీటర్ల రోడ్లు నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా గత సంవత్సరం అక్టోబర్ నాటికి 6.21 లక్షల కిలోమీటర్ల రోడ్లను నిర్మించారు. 2013లో ప్రారంభించిన రెండో దశలో 48,383 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరిగింది. మోడీ హయాంలో ఉగ్రవాద కార్యకలాపాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం కోసం ఓ పథకాన్ని ప్రారంభించారు. అయితే లక్ష్యంలో సగం కూడా నెరవేరలేదు. ఇదిలావుండగానే 2019లో మార్కెట్లు, పాఠశాలలు, ఆస్పత్రులను అనుసంధానం చేసే మరో ప్రాజెక్టును చేపట్టారు. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వ పాలనలో గ్రామీణ సడక్ యోజన పథకం తొలి దశను ప్రారంభించగా రెండు దశాబ్దాలు గడిచినా ఇప్పటికీ 24 వేల కిలోమీటర్ల నిర్మాణం జరగాల్సి ఉంది. దశాబ్దం క్రితం ప్రారంభమైన రెండో దశలో 1600 కిలోమీటర్ల నిర్మాణం ఇంకా ప్రారంభమే కాలేదు. వాటిని పూర్తి చేయకుండానే మోడీ ప్రభుత్వం మరికొన్ని పథకాలకు శ్రీకారం చుట్టింది. అయితే వాటి పరిస్థితి కూడా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది.

గ్రామీణ సడక్ యోజన పథకంలో భాగంగా తొలి దశ, రెండో దశ పనులను పూర్తి చేయని రాష్ట్రాలకు మూడో దశ ప్రాజెక్టులు కేటాయించలేదని కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ పార్లమెంటరీ కమిటీకి తెలిపింది. దీంతో పథకం అమలులో బాగా జాప్యం జరుగుతోంది. గతంలో ఈ పథకానికి అయ్యే ఖర్చును కేంద్రమే భరించేది. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర, రాష్ట్రాలు 60:40 నిష్పత్తిలో వ్యయాన్ని భరించాలని నిర్దేశించారు. కొండ ప్రాంత రాష్ట్రాలు పది శాతం ఖర్చును భరిస్తే సరిపోతుంది. అయితే కోవిడ్ ప్రభావంతో రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి కుదేలైంది. దీంతో అవి పథకానికి అయ్యే తమ వంతు వాటాను జమ చేయలేకపోతున్నాయి. ఫలితంగా పథకం అమలు నత్తనడక నడుస్తోంది.

నిధుల కొరత సాకుతో...

పైగా 2001 సంవత్సరపు జనగణన ఆధారంగా జనాభాను, ఆవాస ప్రాంతాలను పరిగణనలోకి తీసుకున్నారు. ఇప్పటికి 22 సంవత్సరాలు గడిచాయి. 2001-2011 మధ్య కాలంలో దేశ జనాభా సగటున 17.7% పెరిగింది. 2011-2021 మధ్య అదే స్థాయిలో జనాభా పెరుగుతుందని అంచనా వేసినా 2001తో పోలిస్తే 2021 నాటికి జనాభా 30% పెరుగుతుంది. అంటే తొలుత నిర్దేశించుకున్న లక్ష్యాల కంటే ఆవాస ప్రాంతాల సంఖ్య అధికంగా ఉంటాయి. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ దృష్టికి తెచ్చామని, అయితే నిధుల కొరతను కారణంగా చూపి తమ ప్రతిపాదనను తిరస్కరించిందని పార్లమెంటరీ కమిటీకి గ్రామీణాభివృద్ధి శాఖ వివరణ ఇచ్చింది. దీనిని బట్టి అర్థమవుతోంది ఏమంటే గ్రామీణ ప్రాంతాలలో రోడ్లు నిర్మించడం ప్రభుత్వానికి ఇష్టం లేదు. దీనిపై పెట్టే ఖర్చు అనవసరమని కేంద్రం భావిస్తోంది. మరోవైపు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నానని గొప్పలు చెప్పుకుంటోంది.

గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది ?

న్యూఢిల్లీ : తన 27వారాల గర్భాన్ని తొలగించుకోవడానికి అనుమతి కోరుతూ లైంగికదాడి బాధితురాలు పెట్టుకున్న పిటిషన్‌పై గుజరాత్ హైకోర్టు వ్యవహరించిన తీరు పట్ల సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తిని, అసహనాన్ని వ్యక్తం చేసింది. ఈ కేసు విషయంలో తమ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఎలా వ్యవహరిస్తారంటూ గుజరాత్ హైకోర్టును ప్రశ్నించింది. బాధిత మహిళ మానసిక వేదన, వైద్య నివేదికలను పరిగణనలోకి తీసుకుని ఆమె తన 27 వారాల గర్భాన్ని తొలగించుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతినిచ్చింది. సుప్రీంకోర్టు ధర్మాసనం సమావేశమైన వెంటనే, గుజరాత్ హైకోర్టు ఈ కేసును తనకు తానుగా పరిగణనలోకి తీసుకుని సోమవారం విచారణ చేపట్టి, ఆ మహిళ పిటిషన్‌ను కొట్టివేసిందని న్యాయవాదులు తెలియజేశారు. దానిపై జస్టిస్ నాగరత్న, జస్టిస్ భుయాన్‌లతో కూడిన బెంచ్ తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేసింది. తోసిపుచ్చిన పిటిషన్‌ను తిరిగి విచారణకు స్వీకరించాల్సిన అవసరమేం వచ్చిందని జస్టిస్ నాగరత్న ప్రశ్నించారు. అది కూడా సుప్రీం విచారణ ముగిసిన వెంటనే ఎందుకు చేపట్టాల్సి వచ్చిందన్నారు. 'అసలు గుజరాత్ హైకోర్టులో ఏం జరుగుతోంది? అత్యున్నత న్యాయస్థానం ఉత్తర్వులకు వ్యతిరేకంగా దేశంలో ఏ న్యాయస్థానమూ కూడా ఆదేశాలు జారీ చేయరాదు. ఇది రాజ్యాంగ సూత్రాలకే విరుద్ధం' అని నాగరత్న వ్యాఖ్యానించారు. తొలుత బాధితురాలి పిటిషన్‌ను విచారించేందుకు శనివారం ప్రత్యేకంగా సమావేశమైన సుప్రీంకోర్టు బెంచ్, గుజరాత్ హైకోర్టు తీరును తప్పుబట్టింది. అబార్షన్ కోసం ఆమె చేస్తున్న పోరాటాన్ని పట్టించుకోకుండా 12రోజుల పాటు కేసును వాయిదా వేయడాన్ని ప్రశ్నించింది. విలువైన సమయాన్ని ఎందుకు వృథా చేశారని ప్రశ్నించింది. తక్షణమే ఆమెకు వైద్య పరీక్షలు జరపాల్సిందిగా ఆదేశించింది. తదుపరి విచారణకు సోమవారానికి కేసును వాయిదా వేసింది. శనివారం సుప్రీం విచారణ ముగిసిన వెంటనే సమావేశమైన గుజరాత్ హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఆ పిటిషన్‌ను కొట్టివేసింది. పైగా తన బిడ్డ ప్రభుత్వ సంరక్షణలో పెరగడానికి ఆమె సుముఖంగా వుందా? లేదా? అన్న అభిప్రాయం తెలుసుకునేందుకే ఈ కేసును వాయిదా వేశారంటూ వివరణ ఇచ్చారని న్యాయవాదులు సుప్రీం బెంచ్‌కు తెలియజేశారు. ఆ విషయమై బెంచ్ మరింత కలత చెందింది. అత్యాచార బాధితురాలిపై ఇటువంటి అన్యాయమైన షరతులను కొనసాగించరాదని జస్టిస్ భుయాన్ వ్యాఖ్యానించారు.

లైంగికదాడి వల్ల గర్భం దాల్చడం మాన్పలేని గాయం !

లైంగికదాడి వల్ల గర్భం దాల్చాల్సి రావడం బాధితురాలికి కోలుకోలేని గాయం వంటిదేనని, అది తీవ్ర మనోవేదనకు గురిచేస్తుందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'వివాహ వ్యవస్థలో ఒక మహిళ తల్లవడం అనేది అందరికీ అత్యంత సంతోషకరమైన విషయమే కానీ, వివాహ బంధానికి వెలుపల తన సమ్మతి లేకుండా ఇలా గర్భం దాల్చడం అనేది ఆ మహిళ శారీరక, మానసిక ఆరోగ్యానికి అత్యంత హానికరం. లైంగిక దాడిని ఎదుర్కోవడమే అత్యంత బాధాకరమంటే, దాని ఫలితంగా గర్భం దాల్చడమన్నది కోలుకోలేని గాయమే అవుతుంది" అని బెంచ్ వ్యాఖ్యానించింది. బాధితురాలు మంగళవారమే ఆసుపత్రిలో చేరాలని ఆదేశించింది. అబార్షన్ సమయంలో పిండం సజీవంగా వున్నట్టైతే వెంటనే ఇంక్యుబేషన్‌లో పెట్టి సంరక్షించాలని సూచించింది. ఆ తర్వాత చట్టప్రకారం ఆ చిన్నారి సంరక్షణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాలని ఆదేశించింది.

'పట్నం' కోసం నేడు మంత్రివర్గ విస్తరణ..?

(మొదటిపేజీ తరువాయి)

చెప్పిన విషయం తెలిసిందే. 'తాండూరులో కూడా పట్నం మహేందర్ రెడ్డి... రోహిత్ రెడ్డికి మద్దతు ఇస్తున్నారు. అందువల్ల మహేందర్‌రెడ్డికి ఏం చేస్తమో.. మీరు త్వరలోనే చూస్తరుగదా...' అంటూ ఆయన సోమవారం వ్యాఖ్యానించిన సంగతి విదితమే. అన్నట్టుగానే ఆయనకు పెద్ద పదవినే కేసీఆర్ కట్టబెట్టబోతున్నారు. ఈటల రాజేందర్ పార్టీ నుంచి బయటకు వెళ్లిపోయిన క్రమంలో ఖాళీ అయిన క్యాబినెట్ బెర్తును పట్నం మహేందర్‌రెడ్డితో భర్తీ చేయబోతున్నారు. ఇందుకోసం మంగళవారం ప్రత్యేకంగా మంత్రివర్గ విస్తరణ చేపట్టబోతున్నట్టు సమాచారం. గత ప్రభుత్వంలో రవాణాశాఖ మంత్రిగా పని చేసిన మహేందర్‌రెడ్డి... 2018లో నిర్వహించిన ముందస్తు ఎన్నికల్లో ఓటమి పాలైన సంగతి తెలిసిందే. అయితే ఆయనపై కాంగ్రెస్ నుంచి గెలిచిన రోహిత్‌రెడ్డి... ఆ తర్వాత గులాబీ గూటికి చేరిపోయారు.

16న బీఆర్‌ఎస్ మేనిఫెస్టో : సీఎం కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన బీఆర్‌ఎస్ పార్టీ మేనిఫెస్టోను అక్టోబర్ 16న వరంగల్ వేదికగా జరగబోయే సింహగర్జన సభలో విడుదల చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు. సోమవారం హైదరాబాద్ లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సారి తప్పకుండా 95 నుంచి 105 స్థానాల్లో గెలుస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు.

ఫలించిన ఎంపీ రంజిత్ రెడ్డి మంత్రాంగం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రంగారెడ్డి జిల్లా తాండూరు సీటు పంచాయతీని సీఎం కేసీఆర్ చాకచక్యంగా పరిష్కరించారు. అక్కడ్నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి బరిలోకి దిగేందుకు శత విధాల ప్రయత్నించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిద్దరి మధ్య సయోధ్య నెరిపేందుకు సీఎం కేసీఆర్ చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిని రంగంలోకి దించినట్టు బీఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి. ఈ క్రమంలో సీఎం అప్పగించిన బాధ్యతను రంజిత్ రెడ్డి సమర్థవంతంగా పోషించారని రంగారెడ్డి జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. దాంతో రోహిత్ రెడ్డి, మహేందర్ రెడ్డి రాజీకి వచ్చారనీ, ఆ తర్వాతే సీఎం రోహిత్ రెడ్డికి తాండూరు టికెట్ ను కేటాయించారని ఆ ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు.

బీఆర్‌ఎస్ జాబితాతో కాంగ్రెస్ గెలుపు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

అయినప్పటికీ మైనంపల్లి హనుమంతరావు తిరగుబాటు తదితర పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని తెలిపారు. బీఆర్‌ఎస్ లో ఇంకా తిరుగుబాట్లు ఉంటాయని చెప్పారు.వాడుకుని వదిలేయడం కేసీఆర్‌కు మొదట్నుంచి ఉన్న అలవాటేనని విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. రెండు స్థానాల్లో పోటీ చేస్తానని ప్రకటించడం ద్వారా సీఎం కేసీఆర్ ఓటమి, భయం కనబరిచారని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో కేసీఆర్‌పై మాజీ మంత్రి షబ్బీర్ అలీ గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. సీఎం అసలు రూపం తెలుసు గనుకే...చింతమడకకు వెళ్లకుండా కామారెడ్డికి వెళ్లారని తెలిపారు. ఆయన అక్కడికి పారిపోతున్నారని తాను మొదట్నుంచి చెబుతున్నానని రేవంత్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. సిరిసిల్ల, సిద్దిపేటకు పోకుండా రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత షబ్బీర్ అలీపై పోటీకి వెళ్లడమంటే మైనారిటీలను అవమానించడమేనని అభిప్రాయపడ్డారు. తొలుత 12.03 నిమిషాలకు బీఆర్‌ఎస్ జాబితా విడుదల అని చెప్పి ఆ సమయంలో మద్యం షాపుల కేటాయింపునకు డ్రా నిర్వహించడం ద్వారా కేసీఆర్ ప్రాధాన్యత ఏంటో తెలిసిందని ఎద్దేవా చేశారు.

రూ.2 లక్షల రుణమాఫీ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని రేవంత్ హామీ ఇచ్చారు. రైతులు బ్యాంకుల నుంచి రూ.2 లక్షల రుణం తీసుకోవాలని సూచించారు. రూ.99,999 వరకు మాత్రమే రుణమాఫీ పేరుతో అతి తెలివి ప్రదర్శించి సీఎం కేసీఆర్ రూ.11 వేల కోట్లు మిగుల్చుకున్నారని విమర్శించారు. రూ.ఒక లక్షకు ఒక్క రూపాయే తక్కువగా కనిపిస్తున్నా ...దాంతో వేలాది మంది రైతులకు రుణమాఫి కావడం లేదని తెలిపారు.

అభివృద్ధిపై చర్చకు రావాలి

కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిపై ప్రశ్నిస్తున్న సీఎం కేసీఆర్ చర్చకు రావాలని రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. 60 ఏండ్లలో బడ్జెట్ ఎంత? చేసిన అభివృద్ధి ఏంటి? బీఆర్‌ఎస్ పాలించిన పదేండ్లలో బడ్జెట్ ఎంత? చేసిన అభివృద్ధి ఎంత? దీనిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు. నాగార్జున సాగర్ కేసీఆర్ తాతలు కట్టారా?, గ్రామపంచాయతీలకు విద్యుత్ సౌకర్యం, ఔటర్ రింగ్ రోడ్డు, మెట్రో నిర్మాణం తదితర అభివృద్ధి పనులు కాంగ్రెస్ పాలనలోనే జరిగాయని తెలిపారు. తన బినామీల భూముల ధరలు పెంచడం కోసం సీఎం.... హైటెక్ సిటీ నుంచి ఎయిర్ పోర్టుకు మెట్రో రూట్‌ను మార్చారని విమర్శించారు.

సమైక్య పాలన వివక్షను కాంగ్రెస్‌కు ఆపాదిస్తావా?

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సమైక్య పాలనలో చోటు చేసుకున్న వివక్షను కేసీఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆపాదిస్తున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఉమ్మడి రాష్ట్రంలో 2004లో కాంగ్రెస్‌తో, 2009లో టీడీపీతో, ఆ తర్వాత బీజేపీతో పొత్తు పెట్టుకున్న కేసీఆర్‌కు ఆ పాపంలో భాగముందని రేవంత్ రెడ్డి తెలిపారు. టీడీపీలో రాష్ట్ర మంత్రిగా, అనంతరం యుపీఏలో కేంద్ర మంత్రిగా చేసిన కేసీఆర్ ఆ నిర్ణయాల్లో భాగమే కదా? అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ కోసం ఢిల్లీలో ధర్నా చేయడం కాదు... సామాజిక న్యాయం చేయమని సీఎం కేసీఆర్‌ను ప్రశ్నించాలని...ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు రేవంత్ సూచించారు.

కమ్యూనిస్టులను మోసం చేశారు...

'సీఎం కేసీఆర్ తీరు....అవసరమున్నంత సేపు ఓడమల్లన్న...అవసరం తీరాక బోడి మల్లన్నలా ఉంటుంది. మునుగోడు ఉప ఎన్నికల్లో కమ్యూనిస్టులను వాడుకున్నారు. అదే కేసీఆర్, సూది, దబ్బణాల పార్టీలంటూ కమ్యూనిస్టు పార్టీలను హేళన చేశారు. కమ్యూనిస్టు పార్టీలకు జెండాలు మోసే వారే లేరనీ, అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎర్రజెండాలిచ్చి మోపిస్తున్నారని వ్యాఖ్యానించడం ద్వారా మంత్రి హరీశ్ రావు అవమానించారు. అందరిని వాడుకుని వదిలేసే అలవాటున్న సీఎం కేసీఆర్ కమ్యూనిస్టులను నమ్మించి మోసం చేశారు. ఇంత అవమానించినా... అదే చూరు పట్టుకుని వేలాడతామంటే అది వారిష్టం. కమ్యూనిస్టులు ఆలోచించుకోవాలి. వామపక్షాలు గతంలో యూపీఏ హయంలో మాతో కలిసి పని చేశాయి. అప్పుడు సోమనాథ ఛటర్జీ లోక్‌సభ స్పీకర్‌గా ఉన్నారు. కమ్యూనిస్టులు అధికారం కోసం తాపత్రాయపడే వారు కాదు. ప్రజా సమస్యలపై పోరాడేవారు. నమ్మించి మోసం చేసిన కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలి....' అని రేవంత్ సూచించారు.

మద్యం దుకాణాలకు లక్కీడ్రా

(మొదటిపేజీ తరువాయి)

134 మద్యం దుకాణాలకుగాను 10,908 దరఖాస్తులు, శంషాబాద్‌లో 100 షాపులకు 10,811 దర ఖాస్తులు వచ్చిన విషయం తెలిసిందే. ఇక నల్లగొండలో 155 దుకాణాలకు 7,058, ఖమ్మంలో 122 షాపులకు 7,0 27, మేడ్చల్‌లో 114 దుకాణాలకు 7,017, మల్కాజిగిరిలో 6,722, కొత్తగూడెంలో 5,057 అప్లికేషన్లు వచ్చాయి.



లాటరీ ప్రక్రియ

హైదరాబాద్ జిల్లాకు సంబంధించి మద్యం దుకాణాలకు వచ్చిన దరఖాస్తులను సోమవారం అంబర్‌పేట ఛే నంబర్‌లోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ ప్యాలెస్‌లో లాటరీ ద్వారా ఎంపిక చేశారు. జిల్లాకు సంబంధించి 179 మద్యం దుకాణాలకు 7,138 దరఖాస్తులు వచ్చాయి. హైదరాబాద్ యూనిట్ పరిధిలో మొత్తం 80 షాపులకు 3,628 దరఖాస్తులు వచ్చాయి. 80 షాపుల్లో ఎస్టీలకు-ఒకటి, ఎస్సీలకు-4, గౌడ్‌లకు-5 షాపులు కేటాయించారు. ఇక సికింద్రాబాద్ యూనిట్ పరిధిలో మొత్తం 99 మద్యం షాపులకు 3510 దరఖాస్తులు వచ్చాయి. 99 షాపుల్లో ఎస్సీలకు-7, ఎస్టీలకు ఒకటి, గౌడ్‌లకు-6 దుకాణాలు కేటాయించారు. సికింద్రాబాద్ యూనిట్ డ్రా పరిశ్రమల శాఖ సంచాలకులు కృష్ణ ఆదిత్య పర్యవేక్షణలో నిర్వహించగా.. హైదరాబాద్ యూనిట్ లక్కీ డ్రా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నేతృత్వంలో నిర్వహించారు. ఈ లాటరీ ప్రశాంతంగా జరిగింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్ యూనిట్‌లో 114 దుకాణాలు మల్కాజిగిరిలో 88 దుకాణాలు ఉన్నాయి. మేడ్చల్ యూనిట్‌లో 7519, మల్కాజిగిరి ఎక్సైజ్ యూనిట్‌లో 6722 దరఖాస్తులు వచ్చాయి. రెండు యూనిట్లలో కలిపి 14,241 దరఖాస్తులు వచ్చాయి. నాగోల్ డివిజన్‌లోని అనంతుల రామ్‌రెడ్డి గార్డెన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ అమయ్ కుమార్, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ భారతి హెూలీ కేరి లు పాల్గొని లక్కీ డ్రా ద్వారా దుకాణ దారులను ఎంపిక చేశారు.రంగారెడ్డిజిల్లాకు సంబంధించిన లాటరీ శంషాబాద్‌లోని మల్లికా కన్వెన్షన్‌లో సోమవారం అధికారులు నిర్వహించారు. ఈ వేలం పాటలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ పాల్గొన్నారు. శంషాబాద్ జోన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పరిధిలో 100 వైన్ షాపులకు, సరూర్‌నగర్ పరిధిలో 134 వైన్ షాపులకు వేలంపాట నిర్వహించారు. కలెక్టర్ల సమక్షంలో లాటరీ పద్ధతిని అనుసరించి కేటాయించారు. 50 నుంచి 170 వరకు ఒక్కో వైన్ షాప్‌కు వేలంపాటలో పోటీదారులు పాల్గొన్నారు. వేలాదిమంది వేలంపాటలో పాల్గొనడానికి రావడంతో నేషనల్ హైవే ప్రధాన రహదారితో పాటు మల్లికా కన్వెన్షన్ సింప్లెక్స్ ఏరియా కార్లతో నిండిపోయింది.

అయిదు చోట్ల వాయిదా..

దరఖాస్తులు తక్కువ వచ్చాయన్న కారణంతో అయిదు చోట్ల లాటరీలను వాయిదావేసినట్టు అధికారులు తెలిపారు. భూపాలపల్లి (3), కామారెడ్డి (1), ఆసిఫాబాద్ (5), నిర్మల్ (4), ఆదిలాబాద్ (9)లో దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు చర్చించుకొని తర్వాత లాటరీ తీస్తారని తెలిపింది.

రాజధానిలో మతోన్మాదుల వీరంగం

(మొదటిపేజీ తరువాయి)

చింపేసేందుకు ప్రయత్నించారు. కొందరిని బయటికి లాగి చితకబాదారు. 'డెమొక్రసీ న్యూస్ ఇండియా' విడుదల చేసిన వీడియో ప్రకారం దుండగుల దాడిలో సంగీత వాయిద్యాలు కూడా ధ్వంసమయ్యాయి. ఓ కత్తితో డ్రమ్స్‌ను కోసేశారు. ఘటనపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించకపోతే ఎవరైనా వచ్చి తమపై దాడి చేసే అవకాశం ఉన్నదని పాస్టర్ భాటీ చెప్పారు. బజరంగ్‌దళ్, ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన వారే తమపై దాడి చేశారని ఆయన తెలిపారు. ఫిర్యాదు చేసేందుకు తాను మరి కొందరితో కలిసి జీటీబీ ఎన్‌క్లేవ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా బజరంగ్‌దళ్, ఆర్‌ఎస్‌ఎస్, వీహెచ్‌పీ సంస్థలకు చెందిన సుమారు వంద మంది అక్కడ చేరి జై శ్రీరాం అంటూ నినాదాలు చేశారని వివరించారు. గత దశాబ్ద కాలంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలకు మాతృభూమిలోనే రక్షణ కరువైందని, బతికి బట్టకట్టే పరిస్థితే కన్పించడం లేదని చెప్పారు. కాగా చర్చిలో హిందువులను మతమార్పిడులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన ఓ వ్యక్తి ఆరోపించాడు. గుర్తు తెలియని వ్యక్తులు చర్చి పైన, క్రైస్తవుల పైన దాడి చేశారంటూ పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

పెండింగ్ స్థానాల్లో...

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సోమవారం బీఆర్‌ఎస్ ప్రకటించిన తొలి జాబితాలో నర్సాపూర్, నాంపల్లి, గోషా మహల్, జనగాం స్థానాలను పెండింగ్‌లో ఉంచిన సీఎం కేసీఆర్...ఆయా సీట్లలో నర్సాపూర్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి స్థానంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డికి అవకాశమివ్వాలని ఆయన యోచిస్తున్నారు. ఆ మేరకు వారిద్దరితో ఈ క్రమంలో ఆమెతోపాటు మదన్‌రెడ్డితో సీఎం చర్చలు జరపనున్నారు. ఒకవేళ మదన్‌రెడ్డికే టిక్కెట్ ఇవ్వాలనుకుంటే సునీతకు మెదక్ నుంచి ఎంపీగా అవకాశమివ్వనున్నారు. ఇక హైదరాబాద్‌లోని నాంపల్లి నియోజకవర్గం నుంచి తనకు అత్యంత సన్నిహితుడు, హోం మంత్రి మహమూద్ అలీని బరిలోకి దించాలని కేసీఆర్ యోచిస్తున్నారు. ఆయనతోపాటు జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ పేరును కూడా సీఎం పరిశీలిస్తున్నారు. గోషా మహల్ నుంచి బలమైన అభ్యర్థిని నిలపాలని బీఆర్‌ఎస్ భావిస్తోంది. అయితే అక్కడ బీజేపీ నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న రాజాసింగ్ కారు పార్టీలోకి రానున్నారని ప్రచారం జరుగుతోంది. ఒకవేళ ఆయన వస్తే... బీఆర్‌ఎస్ నుంచి ఆయనే బరిలోకి దిగుతారు. రాకపోతే ఆయనకు ధీటుగా మరొకరికి టిక్కెట్ ఇస్తారు. వీటితోపాటు వివాదాలకు కేంద్ర బిందువుగా ఉన్న జనగాం టిక్కెట్‌పై గులాబీ బాస్ మరింత లోతుగా చర్చలు జరుపుతున్నారు. అక్కడి సిట్టింగ్ ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని కాదని... ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరెడ్డికి టిక్కెట్ ఇస్తారనే ప్రచారం జరిగినా... దానికి కారు సారు చెక్ పెట్టారు. 115 మంది జాబితాలో జనగాం పేరు లేకుండా చూసుకున్నారు. అక్కడ ఇస్తే... ముత్తిరెడ్డికి లేదా కేటీఆర్ అనుచరుడు, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డికి టిక్కెట్ ఇచ్చే అవకాశాలున్నట్టు తెలిసింది. అయితే తనకు మరోసారి ఛాన్స్ ఇవ్వాలని కోరుతూ ముత్తిరెడ్డి సీఎంను అభ్యర్థించారు. ఈ మేరకు సోమవారం ప్రగతి భవన్‌కు వెళ్లి సీఎంను కలిశారు. దీనిపై కేసీఆర్ ఏం నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి.

కీలకాంశాలపై బ్రిక్స్ దృష్టి

న్యూఢిల్లీ : నేటి నుంచి దక్షిణాఫ్రికాలోని జోహన్నెస్‌బర్గ్‌లో బ్రిక్స్ దేశాల 15వ శిఖరాగ్ర సమావేశం జరగనున్నది. ఈనెల 24 వరకు ఇది కొనసాగనున్నది. కోవిడ్ మహమ్మారి అనంతరం సభ్య దేశాల తొలి సమావేశం ఇదే. దీంతో ఈ శిఖరాగ్ర సదస్సు గతంలో ఎన్నడూ లేనంతగా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నది. ఇటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ఆతిథ్యం ఇవ్వకూడదని దక్షిణాఫ్రికా తీవ్ర దేశీయ, అంతర్జాతీయ ఒత్తిడికి గురైంది. అయితే, జులై 19న పుతిన్ సమ్మిట్‌కు హాజరుకావడం లేదని ప్రకటించడంతో దక్షిణాఫ్రికా దౌత్యపరమైన చిక్కుల నుంచి బయటపడింది.

జీ7 దేశాలను అధిగమించిన బ్రిక్స్ జీడీపీ

బ్రిక్స్ ప్రపంచ ఆర్థిక పాలనలో పెరుగుతున్న పలుకుబడితో ఒక ముఖ్యమైన సమూహంగా ఉద్భవించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తనదైన ప్రభావాన్ని చూపుతున్నది. ప్రపంచ జీడీపీలో 31.5 శాతంతో ఐదు బ్రిక్స్ దేశాలు బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలు కలిసి 30.7 శాతం వద్ద ఉన్న జీ7 దేశాల జీడీపీ సహకారాన్ని అధిగమించటం గమనార్హం. మహమ్మారి అనంతర ప్రపంచంలో, ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, పాశ్చాత్య ఆర్థిక ఆంక్షలు, అమెరికా, చైనా దేశాల మధ్య పెరిగిన విరోధాలు, రష్యాతో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, స్విఫ్ట్ పరిమితులు, ఆర్థిక మందగమనంతో పాటు ఇతర కారణాలతో విధానపర చర్చలు వేడెక్కాయని అంతర్జాతీయ విశ్లేషకులు తెలిపారు.

కొత్త సభ్యులు, కొత్త పాలన, కొత్త కరెన్సీ గురించి చర్చలకు అవకాశం

న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్(ఎన్‌డీబీ.. కొన్నిసార్లు బ్రిక్స్ బ్యాంక్ అని పిలుస్తారు) బ్రిక్స్ రాజకీయ సమూహానికి ఒక నిర్దిష్ట విజయంగా నిస్సందేహంగా ఉన్నది. అభివద్ధి చెందుతున్న దేశాలలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ఫైనాన్సింగ్‌ను ప్రోత్సహించడానికి ఎన్‌డీబీ స్థాపించబడింది. ఆ తర్వాత అది విస్తరించింది. ఇప్పటికే ఉన్న పలు అభివృద్ధి సంస్థలను సవాలు చేసేలా ఉన్నదని విశ్లేషకులు తెలుపుతున్నారు. మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి ప్రాజెక్టుల కోసం వనరులను సమీకరించడం ఎన్‌డీబీ యొక్క ఆదేశం. బ్రిక్స్ ఐదు సభ్య దేశాలు ఒకరికొకరు స్థానిక కరెన్సీలో క్రెడిట్ సౌకర్యాలను విస్తరించడానికి అంగీకరించాయి. అయితే గ్లోబల్ ట్రేడ్‌లో యూఎస్ డాలర్ ప్రస్తుత మూల కరెన్సీ అయినందున ఇది అంత సులభం కాదని నిపుణులు అంటున్నార. ఎన్‌డీబీ ఫైనాన్సింగ్ ప్రపంచంలోని ప్రధాన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల నుంచి వస్తుంది. అయితే ఎన్‌డీబీ భవిష్యత్తులో సున్నితమైన, సంక్లిష్టమైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడుతుందా అనేది కీలక ప్రశ్న అని విశ్లేషకులు అన్నారు.

కొత్త కరెన్సీపై..

బంగారంతో కూడిన కరెన్సీ గురించి ఊహాగానాలు ఉన్నాయి. కానీ డి-డాలరైజేషన్ గురించి చర్చలు కొత్త కాదు. గతంలో కూడా బ్రిక్స్ ప్రపంచ రిజర్వ్ కరెన్సీ ఆలోచన చేసింది. కొత్త కరెన్సీకి విస్తృతమైన చర్చలు, మార్పిడి రేట్లు, చెల్లింపు వ్యవస్థలు, ఆర్థిక మార్కెట్ నియంత్రణ కోసం యంత్రాంగాల ఏర్పాటు అవసరం. రాబోయే బ్రిక్స్ సమ్మిట్‌లో సీమాంతర వాణిజ్యం కోసం దీర్ఘకాలిక ఇంటిగ్రేటెడ్ పేమెంట్ సిస్టమ్‌కు సంబంధించి చర్చ జరిగే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ నిపుణులు అంచనా వేశారు.

బ్రిక్స్‌లో చేరటానికి ఇతర దేశాల ఆసక్తి

ఇటు బ్రిక్స్‌లో చేరటానికి అనేక దేశాలు ఆసక్తిని కనబరుస్తున్నాయి. 23 దేశాలు సమూహంలో చేరాలనే కోరికను వ్యక్తం చేయడంతో బ్రిక్స్ విస్తరణ అనేది మీడియా దృష్టిని చాలా ఆకర్షించే అంశం. ప్ర స్తుత మందగమనం ఉన్నప్పటికీ, చైనా నేడు ప్రపం చంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, కొనుగోలు శక్తి సమానత్వం(పీపీపీ) ప్రాతిపదికన మొదటిది. ప్రపంచంలోని అతిపెద్ద చమురు ఎగుమతిదారుగా సౌదీ అరేబియా యొక్క ప్రత్యేక ప్రాముఖ్యత కారణం గా బహుశా దాని చేరిక జరిగే అవకాశం ఉండొచ్చని విశ్లేషకులు తెలిపారు. దీంతో బ్రిక్స్‌లోకి ఇతర దేశాల ను చేర్చుకోవటం పైనా సమావేశంలో చర్చ జరిగే అవకాశం ఉన్నదని అంతర్జాతీయ నిపుణులు తెలుపుతున్నారు.

'పశ్చిమం'తో సమస్యలపై చర్చ

బ్రిక్స్ దేశాల అంతర్జాతీయ సంబంధాలను, ముఖ్యంగా పశ్చిమ దేశాలతో వారి తరచుగా సమస్యాత్మక సంబంధాలను చర్చించడానికి ప్రస్తుత పరిస్థితి అనువైన సమయం. అయితే, దీనికి ముందు, బ్రిక్స్ దేశాల మధ్యనే ఏవైనా అంతర్గత సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉన్నదని నిపుణులు, విశ్లేషకులు అన్నారు. సభ్య దేశాలు ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి, శ్రేయస్సు లక్ష్యాలు వంటివి బ్రిక్స్ దేశాలు కొనసాగించాలని సూచించారు.

భారీ విస్తరణపై బిగ్ సి దృష్టి

- వచ్చే రెండేళ్లలో రూ.300 కోట్ల పెట్టుబడులు



[illegible]

హైదరాబాద్ : ప్రముఖ మొబైల్ రిటైల్ చెయిన్ బిగ్ సి భారీ విస్తరణపై దృష్టి పెట్టింది. వచ్చే రెండేళ్లలో కొత్తగా 150 స్టోర్‌లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం రూ.300 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం ఈ సంస్థకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో 250 స్టోర్లున్నాయి. ఆర్థిక సంవత్సరం 2023-24లో 50 శాతం వద్ధితో రూ.1,500 కోట్ల టర్నోవర్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని బిగ్ సి ఫౌండర్, సిఎండి బాలు చౌదరి తెలిపారు. కంపెనీ రెండు దశాబ్దాల వేడుకల్లో భాగంగా బిగ్-సి బ్రాండ్ అంబాసిడర్, సినీ నటుడు మహేశ్ బాబుతో కలిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వై స్వప్న కుమార్, డైరెక్టర్లు జి.బాలాజీ రెడ్డి, ఆర్.గౌతమ్ రెడ్డి, కైలాశ్ లఖ్యానితో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2002 డిసెంబర్ 23న బిగ్‌సి ప్రయాణం ప్రారంభమయ్యిందన్నారు. ఇప్పటి వరకు తొలి స్థానంలో నిలిచామని.. మూడవ దశాబ్దంలోనూ అగ్ర స్థానాన్ని కొనసాగిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు 3 కోట్ల మంది వినియోగదారులను చేరకున్నామన్నారు.

నిరుత్సాహంలో ఆశావహులు

నవతెలంగాణ-కంటోన్మెంట్

మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందితకు పార్టీ అధిష్టాన వర్గం టికెట్ ఖరారు చేయడంతో నియోజకవర్గం నుండి టికెట్ ఆశించిన ఆశావ హుల్లో నిరుత్సాహంతో ఉన్నారు. టికెట్ కోసం విశ్వ ప్రయత్నాలు చేసినా గజ్జ ల నగేష్ క్రిశాంక్ శ్రీ గణేష్ కూడా నిరుత్సాహానికి గురయ్యారు. కాగా క్రిశాంక్ తాను కేటీఆర్ కుటుం బంలో ఒకడినని పార్టీ కోసం పని చేస్తానని చెప్పారు. సోమవారంప్రజాభిప్రాయ పాదయాత్ర కార్యక్రమం కూడా స్వీకా రం చుట్టినట్లు తెలిపారు. గజ్జల నాగేష్ మాత్రం తీవ్ర అసంతృప్తితో ఉండటం, టికెట్ రాకపోతే స్వతంత్ర అభ్యర్థిగా అయినా పోటీ చేయాలన్న కృతనిశ్చయంతో ముందుకు సాగారన్నాయి. నాగేష్ గతంలో కూడా టికెట్ ఆశించి వంగ పడ్డారు. చివరికి రెబల్ అభ్యర్థిగా సాయన్న పై పోటీచేసి స్వల్ప మెజార్టీతో ఓటమికి గురయ్యారు. ఆ తర్వాత మళ్లీ పార్టీ పెద్దలను కలిసి కార్పొరేషన్ పదవిని పొందారు. ఈసారి కూడా పార్టీ అధిష్టానం ఆయనను బుజ్జగిం చకపోతే రెబల్‌గా పోటీ చేసే అవకాశాలు కూడా లేకపోలేదని ఆయన వర్గీయులు చెప్తున్నారు

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

అదనపు కలెక్టర్ మధుసూదన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదుల ను సత్వరమే పరిష్కరించాలని హైద రాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ మధు సూదన్ అన్నారు. సోమవారం కలెక్టరే ట్‌లో ప్రజావాణి కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం ప్రజలు సమర్పించే దరఖా స్తుల పై అధికారులు ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో మొత్తం 105 దరఖాస్తులు వచ్చాయి. అందులో హౌజింగ్‌కు సంబంధించినవి 71ఉండగా.. ఇతర శాఖ లకు సంబంధించిన దరఖాస్తులు 34 వచ్చాయని అదనపు కలెక్టర్ వివరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి, జిల్లా ప్రణాళిక అధికారి సురేందర్, బీసీ వెల్ఫేర్ అధికారి ఆశన్న, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి యాదయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

హస్త కళాకారులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

● మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

హస్త కళాకారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుం దని, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమ వారం సికింద్రాబాద్ రంగ్రేజ్ బజార్‌లో గల సిఖ్వాల్ సమాజ్‌లో సిఖ్వాల్ బ్రాహ్మణ సమాజ్ మహిళా మండల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తీజ్ మేళా ఎగ్జిబిషన్‌ను మంత్రి, మాజీ కార్పొరేటర్లు అత్తెల్లి అరుణ శ్రీనివాస్‌గౌడ్, కోషికే కిరణ్మయి కిషోర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలు తమ ఇండ్లల్లో ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్వయంగా చేసిన హస్తకళ ఉత్పత్తులను మొదటి సారి ఇలా ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ప్రతి ఏటా ప్రదర్శనలను ఏర్పాటు చేస్తే ప్రభుత్వం తరపున కావలసిన పూర్తి సహాయ సహకారాలను అందజేస్తామ న్నారు. అనంతరం నిర్వాహకులు సంతోషి వ్యాస్, బబితా పాండే, శాంతి పాండేలు మాట్లాడుతూ మూడు రోజుల పాటు కొనసాగే ఈ ప్రదర్శన ఉదయం 8గంటల నుండి రాత్రి 8 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఈ ప్రద ర్శనలో తెలంగాణతో పాటు హర్యానా, ఉత్తర్ ప్రదేశ్, రాజ స్థాన్, మహారాష్ట్ర, బెంగాల్, తమిళ నాడు, కేరళ, తదితర రాష్ట్రాలకు చెందిన మహిళా మండలి సభ్యులు తమ హస్త కళా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సమాజ్ అధ్యక్షులు విజయ్ ఉపాధ్యాయ్, కార్యదర్శి తుల సిరాం వ్యాస్, పండిట్ రామేశ్వర్ లాల్ వ్యాస్, సత్యనారా యణ ఓజా, ఆనంద్ ప్రకాష్ వ్యాస్, మురళీధర్ వ్యాస్, బాల్ కిషన్ పాండ్య, ఘన్ శ్యామ్‌వ్యాస్ పాల్గొన్నారు.

7వ రోజు కొనసాగిన కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమ్మె



ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

నవతెలంగాణ-అంబర్‌పేట

కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)ఆధ్వర్యంలో ఆగస్టు 15 నుండి సమ్మె పిలుపు నిచ్చారు. సోమవారం నాటికి ఈ సమ్మె 7వ రోజుకు కొనసాగుతున్నది. హైదరాబాద్ నగరంలో ఏఎన్ ఎంలు ట్యాంక్ బండ్ పైన గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమ ర్పించారు. ముఖ్యఅతిథిగా హాజరైన యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు భూపాల్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం రెండుసార్లు యూనియన్లతో చర్చ లు జరిపినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని వీడడం లేదని, రాష్ట్రంలో పని చేస్తున్న ఏఎన్ఎం అందర్నీ డైరెక్ట్‌గా రెగ్యులర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి పెట్టకుండా మొండిగా రాత పరీక్ష ద్వారానే రిక్రూ ట్మెంట్ చేస్తామని అంటున్నదన్నారు. వారు అన్నట్లు తెలి ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌లో 1520 పోస్టులు ప్రకటించి యూనియన్లతో చర్చల అనంతరం 400 పైచి లుకు పోస్టు లు పెంచిందన్నారు. గతంలో లేని పోస్టులు చర్చల అనం తరం ఎలా పెరిగాయన్నారు. ప్రభుత్వం రాష్ట్ర జనాభా ప్రాతిపదికన, సబ్ సెంటర్ ప్రాతిపదికన కనుక లెక్కలు తీస్తే ఏఎన్ఎం పోస్టులు పెరగడానికి అవకా శాలు విస్తృత ంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం మొండిగా ఉండకుండా కాంట్రాక్ట్ ఏఎన్ఎం అందరిని రెగ్యులర్ చేయాలని, లేని పక్షంలో సమ్మె ఉధృతంగా ముందుకు వెళుతుందని, ఏదైనా జరిగితే రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిం చాల్సి ఉంటుందని హెచ్చరించారు. నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర కోశాధికారి ఎ.కవిత, నగర అధ్యక్షులు జె. కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి కిరణ్మయి, నగర నాయకులు రాజేశ్వరి, లక్ష్మి, అమ్మాజీ, విజయ, ప్రణయశీల పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

● ఎన్‌హెచ్‌ఎం జేఏసీ కన్వీనర్ లక్ష్మారెడ్డి డిమాండ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రభుత్వ ఆసుపత్రులలో ఎన్‌హెచ్‌ఎం (నేషనల్ హెల్త్ మిషన్)లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషి యన్లు. ఫార్మసిస్టులు. ఏఎన్ఎంలు. స్టాఫ్ నర్సులు లను ఎలాంటి రాత పరీక్ష లేకుండా రెగ్యులర్ చేయాలని ఎన హెచ్‌ఎం జాయింట్ ఆక్షన్ కమిటీ (జేఏసీ) కన్వీనర్ కే.లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కోటీలోని డిఎంహెచ్‌ఎస్ క్యాంపస్ ఆవరణలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరినీ ఎలాంటి రాత పరీక్ష లేకుం డా రెగ్యులర్ చేయాలన్నారు. 20 ఏండ్లుగా ఎన్‌హెచ ఎంలో పనిచేస్తున్నామన్నారు. కోవిడ్ సమయంలో కుటు ంబాలకు దూరంగా ఉంటూ ప్రాణాల ను సైతం లెక్క చేయకుండా ప్రజలకు వైద్య సేవలు అందించామన్నారు. ప్రభుత్వం వైద్యుల మాదిరిగానే మాకు కూడా వెయిటేజీ ఇచ్చి రెగ్యులర్ చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఉద్యోగులందరికీ ఇవ్వాలన్నారు. పిఆర్సి పే స్కేల్. హెచ్‌ఆర్ పాలసీ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు కూడా వరి ంపజేయాలని డిమాండ్ చేశారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. ఈ ధర్నాలు వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ సామీ. ప్రధాన కార్యదర్శి బి నరేష్ కుమార్. ట్రెజరర్ తిరు మలరెడ్డి. ఫార్మసిస్ట్ రంజిత్. శంకర్ శ్రీనివాసరావు వివిధ క్యాడర్లకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డిహెచ్ డాక్టర్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యలపై స్పందించిన ఆయన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

బేగంపేట్ డివిజన్‌లో సమస్య లేకుండా చూస్తా



● కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-బేగంపేట

ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, మరోవైపు పేదల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం కట్టుబడి ఉందంటూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రజలకు వివరించారు. సోమవారం బేగంపేట్ డివిజన్‌లో కార్పొరేటర్ మహేశ్వరి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి బేగంపేట్లోని మయూర్ మార్గ పాదయాత్ర నిర్వహించారు. ప్రజల వద్దకు వెళ్లి ఇంటింటా తిరుగుతూ బస్తీ, కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్సుల్లో సమస్యలైన అంతర్గత రోడ్లను బాగు చేయిస్తానని, అలాగే ముంపు ప్రాంతాలలో సందర్శించి అక్కడ ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రధానంగా బేగంపేట్ డివిజన్ లోతట్టు ప్రాంతంలో ఉండటం వలన వర్షాలు అధికంగా పడినప్పుడు లోతట్టు ప్రాంతాల్లో నాలాలు ఉప్పొంగి ముంపునకు గురవుతున్న విషయం తెలిసిందేనని, ప్రస్తుతం ఈ సమస్యను పరి ష్కరించే దిశగా పనులు చేసుకుంటూ వస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. భవిష్యత్తో పూర్తి స్థాయిలో ఈ ముంపు సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీహరి, బీఆర్ఎస్ పార్టీ బేగంపేట్ డివిజన్ అధ్యక్షుడు సురేశ్ యాదవ్, ప్రధా న కార్యదర్శి నరేష్, విశాలుడం, తాళ్ల రాజయ్య, సీ సత్య నారాయణ, నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

పేద ప్రజల మేలు కోసమే బస్తీ దవాఖానల ఏర్పాటు

● డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్‌రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

సికింద్రాబాద్, తార్నాక డివిజన్‌లోని నాగా ర్జుననగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న బస్తీ దావాఖానను గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మే యర్ మోతే శ్రీలతశోభన్‌రెడ్డి, బీఆర్ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డితో కలిసి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య ఆరోగ్యం శాఖపై ప్రత్యేక దృష్టి పెట్టిం దని, వైద్యరంగంలో అన్ని సదుపాయం పేద ప్రజలకి అందుతుందని, పేద ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలను చేరువ చేయాలనేది ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమన్నారు. 160కి పైగా బస్తీ దవాఖానల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలు 134 రకాల వైద్యపరీక్షలు ఉచితంగా అందు బాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఉచితంగా అంది స్తున్న అన్ని రకాల వైద్య సేవలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ అధికా రులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రయినేజీ పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బేగంపేట

బీకేగూడా, సాయిబాబానగర్‌కాలనీలో 19 లక్షల వ్యయంతో డ్రయినేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అర్జున్ పటేల్ గౌడ్, జనరల్ సెక్రెటరీ, కార్యవర్గ సభ్యులు, కార్పొరేటర్ లక్ష్మీ బాల్ రెడ్డి , హెచ్‌ఎండబ్ల్యుఎస్-ఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉత్కంఠకు తెర..నగరంలో పాతముఖాలే








నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత కొద్దిరోజులుగా ఎవరికి టికెట్ దక్కుతుందోనని నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే టికెట్ దక్కించుకునేందుకు సిట్టింగ్‌లతోపాటు సెకండ్ క్యాడర్, కొత్తవారు సైతం ఆసక్తిచూపారు. అయితే సోమవారం రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ ఉత్కంఠకు తెందించారు. ఎమ్మెల్యే రేస్‌లో అనేకమంది పేర్లు వినిపిస్తున్నప్పటికీ సీనియార్టీతోపాటు అందరినీ కలుపుకుపోయే ఆర్థిక, అంగబలం ఉన్న నేతకు అధినా యకత్వం పగ్గాలు అప్పగించినట్టుతెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 119 ఎమ్మెలే సీట్లకుగాను తొలిజాబితాల్లో 115 బీఆర్ఎస్ అభ్య ర్థులను కేసీఆర్ ప్రకటించారు. హైదరాబాద్‌లో 15నియోజకర్గాల్లో 13మందిని ప్రకటించిన సీఎం కేసీఆర్ గోషామహల్, నాంపల్లిని పెండింగ్‌లో పెట్టారు. 15 నియోజకవర్గాల పరిధిలో అధికారిక లెక్కల ప్రకారం దాదాపు 40,30,989 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 22,09,972 మందికాగా, మహిళా ఓటర్లు 20,90,727 మంది ఉన్నారు. మిగిలివారు 290మంది ఉన్నారు. అత్యధికంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 3,56,995 మంది, అత్యల్పంగా చార్మినార్ నియోజకవర్గంలో 2,16,648 మంది ఓటర్లున్నారు.

ఇదిలావుండగా ముషీరాబాద్ నియోజకవర్గం సీటీను సిట్టింగ్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌కు, మలక్‌పేట్‌లో తీగల అజిత్‌రెడ్డి, అంబర్‌పేట్ కాలేరు వెంకటేశ్, ఖైరతాబాద్ దానం నాగేందర్, జూబ్లీ హిల్స్ మాగంటి గోపీ నాథ్, సనత్‌నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్, కార్వాన్ కే.కృష్ణయ్య, చార్మినార్ ఇబ్రాహీంలోథీ, చాంద్రయాణిగుట్ట ఎం.సీతారాంరెడ్డి, యాకుత్‌పురా సామ సుందర్‌రెడ్డి, బహద్దూర్‌పురా అలీ బక్రీ, సికింద్రాబాద్ టీ.పద్మారావు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ) జీ.లాస్యా నందితకు సీట్టుదక్కగా, నాంపల్లి, గోషామహల్ నియో జక వర్గంలో అభ్యర్థులను ప్రకటించలేదు.

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

● దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్సీ రామచందర్

నవతెలంగాణ-అడిక్‌మెట్

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరి ష్కరించాలి అని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సం ఘం (టీసీయూఎస్) ఆధ్వర్యంలో విద్యా రంగ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఉపాధ్యాయ ఉద్యమ జాగరణ లో భాగం గా చివరిదశ పోరాటంగా సోమవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వ హించారు. ఈ ధర్నాకు మద్దతుగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ రామ చందర్, ఏబీఎస్ రెడ్డి, తెలంగాణ ప్రాంతం ఉపా ధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు హను మంతరావు హాజరై మాట్లాడుతూ విద్యారంగ, ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను వెం టనే పరిష్కరించాలని, పెండింగ్ లో ఉన్న 3డీఏ లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశా రు. ఉపాధ్యాయుల సమస్యలేగాక విద్యారంగ సమస్యల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తూ ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని దీర్ఘకాలి కంగా పెండింగ్లో ఉన్న సమ స్యలను పరిష్కరి ంచాలన్నారు.ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్న తులు వెంటనే జరపాలని, పండితుల, పిఇటి ల ఉన్నతీకరణ చేపట్టాలని, మధ్యంతర భృతిని (ఐఆర్) వెంటనే ప్రకటించాలని కోరారు. పీఆర్సీ కమిటీ వేయా లని, 317 జీవో ద్వారా స్థానిక తను కోల్పోయిన ఉపాధ్యా యులకు సొంత జిల్లా లో అవకాశం కల్పించాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ ను పునరు ద్ధరించాలని, డీఎస్సీ-2003 ఉపాధ్యాయులకుపాతపెన్షన్‌ను వర్తింపజేయాలని, కేజీబీవీ మోడల్ స్కూల్ ఉపా ధ్యాయుల, గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యా యుల సమస్యలు పరిష్కరించాలని, ప్రతీ పాఠ శాలలో పారిశుధ్య కార్మికులను నియమించాలని, పాఠశాలలకు ఉచిత విద్యుత్తును ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహాధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ , నాయకులు పాలే టి వెంకట్రావు, డాక్టర్ సూరం విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర సహా ధ్యక్షులు అయిలీనేని నరేందర్ రావు, అలుగుపల్లి పాపిరెడ్డి, బెండి ఉష రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెలకలపల్లి పెంట య్య, పాపగాని రామ కృష్ణారెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కరణం లక్ష్మీ కాం తారావు, రవీంద్రనాథ్ నాయకులు పాల్గొన్నారు.



ఆధునిక కాలంలో సాంకేతికను వినియోగించుకోవాలి



● డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-బంజారాహిల్స్

మాక్సిల్లో ఫేషియల్ సర్జరీలో వస్తున్న అత్యాధునిక టెక్నాలజీని విని యోగించుకుని వైద్యులు మరింత నాణ్యమైన సేవలందించాలని ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ చైర్మెన్ డాక్టర్ నాగేశ్వరెడ్డి అన్నారు. సో మవారం పంజాగుట్ట, గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖా న లో అసోసియేషన్ ఆఫ్ ఓరల్ అండ్ మాక్సిలోఫేషియల్ సర్జన్ ఆఫ్ ఇండియా తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న 8వవార్షిక సదస్సుకు ఆయన హాజరై ప్రారంభించారు.ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో వస్తున్న అత్యా మధునిక టెక్నాలజీని సక్ర మంగా వినియోగిం చుకుంటూ మెరుగైన వైద్య సేవలం దించాలన్నారు.మహబూబునగర్‌కు చెందిన ఎస్ వీఎస్ డెంటల్ కాలేజ్ ప్రిన్సిపాల్ వివేకవర్ధన్‌రెడ్డికి 2023 లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవా ర్డును అందజేశారు. అనంతరం సదస్సు గౌరవ అధ్యక్షులు డాక్టర్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ఓరల్, మాక్సిల్లో ఫేషియల్ సర్జన్లు శస్త్ర చికి త్సలో ముందు వరుసలో నిలుస్తు దేశానికి ఆదర్శంగా నిలు స్తున్నారన్నారు. ఫేషియల్ సర్జన్లు సరికొత్త సాంకేతికత, గొప్ప నైపుణ్యాలను కలిగి ఉన్నారని, సదస్సులో ప్రముఖ వైద్యులు అబ్స్ట్రక్టివ్ అప్నియా, ముఖ పునర్నిర్మాణంలో 3డీ సాంకేతికత, చీలిక, అంగిలి శస్త్రచికిత్సలు, ఆరోగ్నారు సర్జరీలు, నోటి క్యాన్సర్, ముఖ అసమానత, ముఖ సౌం దర్య చికిత్సలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవీన్ కొక్కుల, హరీష్ తేనేట్, రాజశేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ వెనగల, రమాకాంత్. తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకిచ్చిన మాట నిలబెట్టుకోవాలి : విజయరెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

జూబ్లీహిల్స్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయం వద్ద జూబ్లీహిల్స్ సర్కిల్‌లో పనిచేసే జీహెచ్‌ఎంసీ శానిటేషన్ ఎంటమాలజీ సిబ్బంది, జీహెచ్‌ఎంసీ సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సోమ వారం ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.విజయ రెడ్డి కూర్చుని మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖైరతాబాద్ జిహెచ్‌ఎంసి, జూబ్లీహిల్స్‌లో సర్కిల్‌లో పని చేస్తున్న తాత్కాలిక సిబ్బందికి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వెంటనే పర్మినెం ట్ చేసి వారికి ఆరోగ్యబీమా , డబు ల్ బెడ్రూంలు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు. సుమారు 30 వేలమంది సిబ్బందిని పర్మ నెంట్ చేసి ప్ర భుత్వ ఉద్యోగు లు గా గుర్తించాల న్నారు. పర్మనెంట్ చేసేవరకు జీహెచ్‌ఎంసీ పరిధి లోని అన్ని సర్కిల్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహిస్తామని అధికారు లను, పాలకులను ఆమె హెచ్చరించారు.

బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తా

ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవతెలంగాణ-అంబర్‌పేట:

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమ వారం పార్టీ అభ్య ర్థులను ప్రకటించారు. అంబర్‌పేట ఎమ్మె ల్యే అభ్యర్థిగా కాలే రు వెంకటేశ్ పేరును ప్రకటించడంపై స్థాని కంగా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు అభి మానులు నియోజకవర్గంలో పాలు చోట్ల బాంబులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యకర్తలు నిర్వహి ంచిన ర్యాలీలో మహంకాళి ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయన మాట్లా డుతూ మ రోసారి అంబర్‌పేట నియోజక వర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగరవే స్తామన్నారు. అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్ గౌడ్, డివిజన్ అధ్య క్షులు సిద్ధార్థ ముదిరాజ్, మేడి ప్రసాద్, ఎర్ర భీష్మ దేవ్, చం ద్రమోహన్, సీని యర్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇవ్వాలని మంత్రులను కలిసిన విద్యాసాగర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గత కొన్ని ఏండ్లుగా బీఆర్ఎస్ నమ్ముకుని పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తున్నానని బీఆర్ఎస్ నాయకులు ఎం.విద్యాసాగర్ అన్నారు. సోమవారం హోంమంత్రి మహ్మద్ అలీ, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లను కలిసి నాంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. విద్యాసాగర్‌కు నాంపల్లి నియోజకవర్గ టికెట్ ఇవ్వాలని నాంపల్లి కాంటెస్ట్ కార్పొరేటర్ సాయి శిరీష, నాయకురాలు లక్ష్మమ్మ, లలిత, నాయకులుఅభిషేక్ అశ్విన్ విక్కీ వినతపత్రం అందజేశారు.

బండారి లక్ష్మారెడ్డికి టికెట్.. నాయకుల సంబురాలు



నవతెలంగాణ-కాప్రా

బండారి లక్ష్మారెడ్డికి ఉప్పల్ ఎమ్మెల్యే టికెట్ ప్రకటించిన సందర్భంగా బండారి వర్గీయులు, బీఆర్ఎస్ కార్యకర్తలు కుషాయిగూడలో టపాకాయలు కాల్చి సందడి చేశారు. బండారి లక్ష్మారెడ్డిని శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో పనగట్ల చక్రపాణి గౌడ్, రఘుగౌడ్, మహేష్‌గౌడ్, జీ. కృష్ణకుమార్, నర్సింగ్‌రావు, శంకర్, నాగరాజు, బుడంపెల్లి వెంకటేష్, శ్రీను, పాల్గొన్నారు.

యువతి పెండ్లికి తీన్మార్ మల్లన్న బియ్యం అందజేత



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్ మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన ఓ పేద దళిత బిడ్డ వివాహానికి తీన్మార్ మల్లన్న 2కింటాళ్ల బియ్యం అందజేశారు. సోమవారం తీన్మార్ మల్లన్న టీమ్ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గణేష్ (కీసర) ఆధ్వర్యంలో బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా పెండ్లి కూతురు తల్లిదండ్రులు కిచ్చిగారి లలిత నర్సింహ్మా దంపతులు మాట్లాడుతూ..ఈ నెల 24న మా కూతురు పెండ్లి ఉన్నందున తీన్మార్ మల్లన్న మా పేదరికాన్ని గుర్తించి మంచి మనస్సుతో స్వచ్చందంగా బియ్యం అంద జేశారని తెలిపారు. తీన్మార్ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీమ్ సభ్యులు బందెలా యాదగిరి, చిలక గణేష్, మేడబోయిన గణేష్, కిచ్చిగారి నరేష్, పెంట శ్రీను, సోమని ఉపేందర్, జంగయ్య పాల్గొన్నారు.

'కడియం శ్రీహరిని అధిక మెజార్టీతో గెలుపిస్తాం'



నవతెలంగాణ-బోడుప్పల్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టేషన్ గణపురం బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా కడియం శ్రీహరిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పీసీ రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లోని తన నివాసంలో మాట్లాడుతూ.. నమ్మిన సిద్ధాంతం కోసం కడియం శ్రీహరి నిరంతరం కృషి చేశారని తెలిపారు. ఇరవై ఏండ్ల క్రితమే ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి పదవులకు వన్నె తెచ్చిన నాయకుడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం పార్లమెంట్ సభ్యుడిగా, ఉపముఖ్య మంత్రిగా, శాసన మండలి సభ్యులుగా ముఖ్య మంత్రి కేసీఆర్‌కు చేదోడు వాదోడుగా నిలిచారని తెలిపారు. నేడు అధినేత ఆశీస్సులతో స్టేషన్ గణపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికయ్యారని తెలి పారు. వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన లెక్చరర్‌గా పనిచేసి రాజకీయాల్లోకి వచ్చారని గుర్తు చేశారు. క్రమశిక్షణతో నాటి నుంచి నేటి వరకు రాజకీయాలలో కొనసాగుతున్నారని పేర్కొన్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి : రాగిడి



నవతెలంగాణ-ఉప్పల్

జీహెచ్ఎంసీ ఉప్పల్ సర్కిల్ 2 ఆఫీసులో అవుట్ సోర్సింగ్‌లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఉప్పల్ సర్కిల్ కార్యాలయం ముందు కార్మికులు చేస్తున్న ధర్నాకు ఆయన సోమవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్ మాట తప్పారన్నారు. తక్షణమే ఇచ్చిన హామీని నెరవేర్చాలని, అందరినీ మోసం చేసినట్టుగానే చివరకు పారిశుధ్య కార్మికులను సైతం సీఎం మోసం చేశారని తెలియజేశారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. సీఎం కేసీఆర్ కార్మికులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మేడల మల్లికార్జున గౌడ్, పత్తి కుమార్, నాయకులు సుధాకర్ శెట్టి, కాలేరు నవీన్, మొహమ్మద్ రఫీక్, సెక్రెటరీ షేక్ మాదర్ వలీ, శ్రీనివాస్ యాదవ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మెన్ హెచ్ఆర్ మోహన్, నవీన్ రెడ్డి, యూత్ లీడర్ ప్రేమ్ కుమార్ ఉన్నారు.

ఓటరు నమోదుకు మరో అవకాశం : పీర్జాదిగూడ కమిషనర్



నవతెలంగాణ-బోడుప్పల్

ఓటర్ నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం మరో అవకాశం కల్పించిందని పీర్జాదిగూడ కమిషనర్ ఇస్లావత్ నమ్య, మేడిపల్లి తహశీల్దార్ ఎంఎస్ హసినా తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ..అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలు రాబోతున్న తరుణంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్లందరికీ మరోసారి తమ ఓటు హక్కును చెక్ చేసుకునే అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో పేరు లేని వారితో పాటు, ఈ ఏడాది అక్టోబర్ 1 నాటికి 18 ఏండ్లు నిండుతున్న వాళ్లంతా ఓటర్లుగా నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఓటర్లు తమ చిరునామా మార్చుకునే అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. నగర ప్రజల సౌకర్యం కోసం ఓటర్ జాబితా ప్రతులను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఓటర్ జాబితా పరిశీలనను సెప్టెంబర్ 28 కల్లా పూర్తిచేసి అక్టోబర్ 4న తుది జాబితాను ప్రకటించనున్నట్లు ఎన్నికల సంఘం పేర్కొన్నదని తెలిపారు. అక్టోబర్ 4న ప్రకటించే తుది జాబితా ప్రకారమే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.



ప్రదర్శనకు ముసాయిదా ఓటర్ల జాబితా

శామీర్‌పేటలో..

తూంకుంట మున్సిపాల్టీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్, సహాయ ఎన్నికల అధికారి డి. జైతురాంనాయక్ ఆధ్వర్యంలో ముసాయిదా ఓటర్ల జాబితాను నోటీసు బోర్డుపై ప్రదర్శనకు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏవైనా ఆక్షేపణలు ఉంటే సవరించుటకు సంబంధిత బీఎల్‌వోలను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తా : కార్పొరేటర్ బన్నాల



నవతెలంగాణ-ఉప్పల్

ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తామని కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. సోమవారం చిల్కానగర్ డివిజన్‌లోని రాఘవేంద్ర నగర్ కాలనీలో రూ.14లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చిల్కానగర్ డివిజన్‌లోని బస్తీలల్లో, కాలనీలలో ప్రణాళిక బద్ధంగా నూతన సీసీ రోడ్లువేయిస్తున్నామని చెప్పారు. ప్రజలకు అసౌకర్యం కలుగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ నిఖిల్‌రెడ్డి, ఏఈ రాజుకుమార్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ కొండల్‌రెడ్డి కోకోండ జగన్, సోమేష్ ,శ్యామ్, బాలు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యను పరిష్కరించిన కౌన్సిలర్ అర్చనా సందీప్ గౌడ్



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు కుమ్మరి బస్తీలో సింగిల్ ఫేజ్ కరెంట్ సమస్య వల్ల కాలనీ వాసు లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాగా సమస్య ను పరిష్కరించాలని కౌన్సిలర్ అర్చనా సందీప్ గౌడ్ పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై స్పందించిన విద్యుత్ అధికారులు సోమవారం సింగిల్ ఫేజ్‌గా ఉన్న విద్యుత్ లైన్లను త్రీ ఫేజ్‌గా మార్చారు. ఈ సందర్భంగా కుమ్మరి బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఏఈ శిధర్ రెడ్డి, లైన్‌మాన్ రామారావులకు కౌన్సిలర్ అర్చనాసందీప్‌గౌడ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా బీరప్ప కామరాతి దేవాలయ వార్షికోత్సవం



నవతెలంగాణ-ఉప్పల్

రామంతపూర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవం, రేణుక ఎల్లమ్మ కల్యాణ మహెూత్సవం, గణపతి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి బండారు శ్రీవాణి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. కార్యక్రమంలో రేవు కృష్ణయ్య కురుమ, రావుల బీరప్ప కురుమ, సాగర్ రవి కురుమ, రేవు నరసింహ కురుమ, బాలం భిక్షపతి కురుమ, ముత్యాల నరసింహ మాజీ కౌన్సిలర్, వల్లూరి మల్లయ్య, కొడే యాదయ్య, బడక ఆగమయ్య, కుల పెద్దలు చాలామంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్
- స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- కలెక్టరేట్ ఎదుట ధర్నా.. అరెస్టు..
- శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ విద్యారంగ, సంక్షేమ వసతి గృహాల సమస్యను పరిష్కరించాలని, రూ.5177 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. వందలాది మంది విద్యార్థులతో కలెక్టరేట్ దద్దరిల్లింది. కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శి అశోక్, రాథోడ్ సంతోష్, మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కలెక్టరేట్‌కు వెళ్తే అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్రంలో మూడేండ్లుగా స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదన్నారు. గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్స్‌లో సమస్యలు అలాగే ఉన్నాయని, వాటిని పరిష్కారం చేయలేదన్నారు. మెస్ బిల్లులు విడుదల చేయలేదన్నారు. యూనివర్సీటీలో ఫీజులు పెంచి పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తున్నారని తెలిపారు. ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో భారీగా పెంచిన ఫీజులు తగ్గించాలని, విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, తగ్గిన నిధుల కేటాయింపు, గురుకులాలకు సొంత భవనాలు నిర్మాణం చేయాలని, యూనివర్సిటీలకు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు రోజు పాటు నిర్వహించిన అధ్యయన యాత్రలో వచ్చిన సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించడం సరికాదన్నారు. గురుకుల పాఠశాలల్లో ఒక్క బిల్డింగ్‌లోనే మూడు నుంచి నాలుగు పాఠశాలు నిర్వహించి, 1200 నుంచి 2000 మంది విద్యార్థులకు ఒక్కరే ప్రిన్సిపాల్, ఆరుగురు టీచర్లు ఉన్నారని తెలిపారు. కొంతమంది కాంట్రాక్ట్ టీచర్లు మాత్రమే ఉండటం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మన్న ట్రస్ట్ నుంచి వచ్చే మధ్యాహ్న భోజన నాణ్యతగా లేదన్నారు. విద్యార్థులు ఈ మధ్యాహ్న భోజనం తినడం లేదని, ప్రభుత్వం వెంటనే మన్న ట్రస్టుని రద్దుచేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సరిపడా కూరగాయలు, గుడ్లు, పండ్లు, కూడా ఇవ్వడం లేదన్నారు. ఖాళీగా ఉన్న టీచర్స్, లెక్చరర్స్, ఎంఈఓ, వర్కర్స్, వాచ్‌మెన్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యారంగంలో అనేక సమస్యలు కనబడుతున్నా ప్రభుత్వ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, లేదంటే రాబోయే రోజుల్లో చలో ప్రగతి భవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సుమంత్, చంద్రకాంత్, కిరణ్, జిల్లా సహాయ కార్యదర్శిలు అరుణ్, వంశీ, జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్, ఎండీ.ఆదిల్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహమ్మద్ అలీ, ప్రసాద్, నిఖిల్, మహేశ్వర్, సతీష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.




సేవకు దక్కిన ప్రతిఫలం

- ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగరవేస్తా
- అందరినీ కలుపుకుపోతా
- బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

సేవే పరమావధిగా భావించి, పదవి లేకున్నా ప్రజలకు సేవ చేస్తూ పేద, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉంటూ ఆర్థికం గా ఇబ్బందుల ఉన్న ప్రజలను అక్కున చేర్చు కొని సేవే లక్ష్యంగా ముందుకు వెళ్లిన బండా రు లక్ష్మారెడ్డికి ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ ప్రకటించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టీఆర్ఎస్‌లో చేరి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేశారు. అనంతరం అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. నియోజకవర్గంలో అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ ముందుకు వెళ్లారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని పోతామన్నా రు. గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా పార్టీ గెలుపునకు కృషి చేస్తా అని చెప్పారు. తనపై నమ్మకంతో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావులకు కృతజ్ఞతలు తెపారు.



బండారు లక్ష్మారెడ్డి / జంగారెడ్డి
విద్యార్హత: బిటెక్
స్వస్థలం: కాప్రా:
పుట్టిన తేదీ:27/11/1976

మల్లారెడ్డికి టికెట్.. సంబురాల్లో క్యాడర్





నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ మల్లారెడ్డికి టికెట్ ప్రకటించడంతో మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలోని బీఆర్ఎస్ నాయకులు టపాసులు కాల్చి స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మంత్రి మల్లారెడ్డి కష్టానికి ఫలితంగా మరోసారి కేసీఆర్ టికెట్ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. మల్లారెడ్డి వెంటే ఉంటూ భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. కార్యకమంలో మేడ్చల్ మండలాధ్యక్షుడు దయానంద్ యాదవ్, మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ రాజు, ఉప సర్పంచ్ పెంటమ్మ, గ్రామ శాఖ అధ్యక్షులు గోమారం శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సంతోష్ భాను, మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి, వార్డు సభ్యులు సదానంద్ గౌడ్,సుదర్శన్ రెడ్డి,డైరెక్టర్ కృష్ణ, తదితరులు న్నారు.

మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన శామీర్‌పేట నాయకులు

శామీర్‌పేటలో..

త్వరలో జరగబోయే సాధారణ ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత కార్మిక మంత్రి చామకుర మల్లారెడ్డిని కేసీఆర్ ప్రకటించడంతో శామీర్ పేట మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నర్సింహ రెడ్డి, ఇతర నేతలు మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వంగ వెంకట్ రెడ్డి, మజీద్ పూర్ సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ దీపికా నర్సింహరెడ్డి హర్షం

రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి రెండోసారి మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్ టికెట్ కేటాయించడంతో మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహరెడ్డి మంత్రి మల్లారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ మంత్రి మల్లారెడ్డి వెంటే నిలబడతారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ హాట్రిక్ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.





గాంధీ భవన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు సమర్పించిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి.

-నవతెలంగాణ-కాప్రా

మేడ్చల్ మున్సిపల్ అభివృద్ధికి నిరంతరం కృషి : మంత్రి మల్లారెడ్డి




నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ మున్సిపాల్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మంత్రి మల్లారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాల్టీ పరిధిలోని పలు వార్డుల్లో పర్యటించి రూ.46లక్షల వ్యయంతో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవలు నిర్వహించారు. అంతకు ముందు మేడ్చల్ నుంచి జయదర్శిని కాలనీ వరకు ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. మేడ్చల్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో రామగుండం ఫర్టిలైజర్ వారి సహకారంతో రూ.38లక్షలతో నిర్మించబోతున్న కిచెన్ రూమ్, డైనింగ్‌హాల్ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపాల్టీ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి, వైస్ చైర్మెన్ రమేష్, జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ భాస్కర్ యాదవ్, జిల్లా రైతు బంధు అధ్యక్షుడు నందారెడ్డి, ఎంపీపీ రజిత రాజమల్లారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వెస్ట్ హైదరాబాద్‌లో ఉన్న డిమాండ్..

ఈస్ట్, నార్త్‌లో ఎందుకు లేదు?


- ఈస్ట్ హైదరాబాద్‌ను అభివృద్ధి
- చేయడంలో ప్రభుత్వం విఫలం
- పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి



నవతెలంగాణ-బోడుప్పల్

హైదరాబాద్‌లోని ప్రభుత్వ భూముల అమ్మకంతో ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతోందని, వెస్ట్ హైదరాబాద్‌లో ఉన్న ధర ఈస్ట్, నార్త్ భూములకు ఎందుకు పెట్టలేకపోతున్నారని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి ప్రశ్నించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లోని కోకాపేటలో ఒక ఎకరం రూ.100 కోట్ల ధర పలికి దేశంలోనే సంచలనం సృష్టించిందని తెలిపారు. రెండు నెలల క్రితం ఖానమెట్‌లోనూ రూ.60 కోట్లకు ఎకరం చొప్పున అమ్ముడుపోయిందని, గజాల లెక్కన కూడా భారీ ధరకు అమ్ముడుపోయిందని పేర్కొన్నారు. వెస్ట్‌లోని మోకిలలో హెచ్ఎండీఏ వేలంలో గజం రూ.లక్షా ఐదు వేలు పలికిందని తెలిపారు. హైదరాబాద్‌లో భూముల వేలానికి ఉన్న డిమాండ్ ఈస్ట్, నార్త్ హైదరాబాద్‌లో లేదని పేర్కొన్నారు. ఈస్ట్, నార్త్ హైదరాబాద్‌లో రైతుల భూములను అభివృద్ధి చేసి వేలం పాటలు నిర్వహిస్తోందని వివరించారు. మొదట్లో భారీగా ధర పలికిన ఉప్పల్ భగాయత్ తర్వాత అంతగా కొనుగోళ్లు జరగలేదని, కొంతమంది వేలం పాటలో ప్లాట్లు దక్కించుకున్న తర్వాత డబ్బులు కట్టలేక చేతులు ఎత్తేశారని తెలిపారు. ఈ మధ్య కాలంలో వేలం పెట్టిన మేడిపల్లి, బాచుపల్లి హెచ్ఎండీఏ వేలంలో అనుకున్న ధర పలక లేదని తెలిపారు. ఈస్ట్ హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నారు. వెస్ట్ హైదరాబాద్‌లో ఐటీ పరిశ్రమల వల్లనే డిమాండ్ ఎక్కువగా ఉందని ప్రభుత్వం చెప్తోందని, అదే నిజమైతే ఈస్ట్ హైదరాబా ద్‌లో అతిపెద్ద ఇన్ఫోసిస్ క్యాంపస్ ఉందని తెలిపారు. ఉప్పల్‌లో జెన్‌పాక్ట్‌తో పాటు ఐటీ సెజ్ ఉందని, తూర్పు హైదరాబాద్ రింగ్ రోడ్డుకు సమీపంలోనే బీబీనగర్‌లో కొత్తగా ఏయిమ్స్ ఏర్పాటు అయ్యిందని పేర్కొన్నారు. ఒకటి రెండు ప్రయివేట్ యూనివర్సిటీలు, చాలా ప్రయివేట్ ఇంజనీరింగ్ కళాశాలలున్నాయని తెలిపారు. మేడిపల్లిలోనే రాచకొండ కమిషనరేట్ కూడా నిర్మిస్తున్నారని, తార్నాకలో ఉప్పల్ ఈసీఐఎల్ ఏరియాలో పదుల సంఖ్యలో కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఉన్నా వేలంపై ఆసక్తి చూపకపోవడానికి ప్రధాన కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమన్నారు. డిమాండ్‌కు తగ్గట్టుగా వేగంగా మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ఐదేళ్ల క్రితం మొదలు పెట్టిన అంబర్‌పేట, రామంతాపూర్, ఉప్పల్, నారపల్లి వరకు నిర్మించ తలపెట్టిన ఎలివేటెడ్ బ్రిడ్జి నిర్మాణం పనులు మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య మరింత ఎక్కువై ప్రజలు నరకం అనుభవిస్తున్నారు. రాచకొండ కమిషనరేట్ నిర్మాణం ఊగిసలాటలో ఉందన్నారు. సింగపూర్ టౌన్ షిప్‌లో అర్బన్ హెల్త్ కేర్ ఆస్పత్రిలో నిర్మాణం చేయడం లేదన్నారు. ఈస్ట్ హైదరాబాద్ చెరువుల సుందరీకరణ, పార్కులు, అంతర్గత, లింకు రోడ్ల నిర్మాణం పై దృషి పెట్టడం లేదని విమర్శించారు. ఇన్ఫోసిస్‌తో మరిన్ని ఐటీ సంస్థలు వచ్చేలా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఒక్క ఇన్ఫోసిస్‌కే 450 ఎకరాలు కేటాయించిన ప్రభుత్వం అందులో కొంత భూమి ఇతర సంస్థలకు కేటాయించి ఉంటే మరిన్ని కంపెనీలు వచ్చి ఐటీ అభివృద్ధి చెందేదన్నారు. ఇక ఇన్ఫోసిస్‌కు పక్కనే మాదారంలో ఐటీ పార్కును ప్రకటించి మౌలిక వసతులు కల్పించకుండా వదిలేశారన్నారు. మంత్రి మల్లారెడ్డి ఈ ఐటీ పార్కును కొంపల్లికి తరలించుకుపోయారని, దీనిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరం నలుమూల అభివృద్ధి సమాన స్థాయిలో జరగాలనే ఉద్దేశ్యంతోనే ఈస్ట్‌లో ఇన్ఫోసిస్, రహెజ, సౌత్‌లో టీసీఎస్ ఈ రెండింటి మధ్యలో మాధారంలో ఐటీ పార్కుకు వెయ్యి ఎకరాలు సేకరించారని తెలిపారు. వెస్ట్ హైదరాబాద్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి తీసుకున్న శ్రద్ధ ఈస్ట్ హైదరాబాద్‌పై తీసుకోవడం లేదని ఆరోపించారు. అందుకే శంషాబాద్ ఎయిర్ పోర్టుకు వెస్ట్‌తో సమాన దూరంలో ఉన్నా కావల్సినంత భూమి అందుబాటులో ఉన్నా అభివృద్ధి జరగడం లేదన్నారు. ఈస్ట్‌లో భూముల వేలంపై ఆసక్తి చూపడం లేదన్నారు. నార్త్ హైదరాబాద్‌లో కూడా మౌలిక సదుపాయాలు లేకపోవడమే కారణమన్నారు. సికింద్రాబాద్ నార్త్ హైదరాబాద్ మధ్యలో కంటోన్మెంట్ రోడ్ల సమస్య వల్ల ట్రాఫిక్ ఇబ్బంది ఎక్కువగా ఉందన్నారు. వేగంగా ఫ్లై ఓవర్‌లు నిర్మిస్తే భూములకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందన్నారు. కాలుష్య కారక పరిశ్రమలు, ట్రాఫిక్, సమస్య వల్లనే బాచుపల్లి ఏరియాలో డిమాండ్ లేదన్నారు. ప్రభుత్వం కొన్ని ప్రాంతాలపై కాకుండా అన్ని ప్రాంతాల అభివృద్ధిపై సమ దృష్టి పెడితేనే సమగ్రాభివృద్ధి జరుగుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరచి హైదరాబాద్ ఈస్ట్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు.





వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని మాణిక్యనగర్ కమిటీ హాల్‌లో జరిగిన ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవ వేడుకల కార్యక్రమానికి సోమవారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ఏ ముఖ్యమంత్రి ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.200 రూపాయలు ఉన్న పింఛన్‌ని రూ.2000 రూపాయలకు పెంచింది అని నియోజకవర్గ పరిధిలో సీనియర్ సిటిజెన్ కొరకు కమిటీ హాల్ నిర్మించి, వాళ్లను గుర్తించామని తెలిపారు.

నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలి : కార్పొరేటర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి



ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మా గాంధీ నగర్ రోడ్డు నెంబర్ 3 లో పదిహేను లక్షల రూపాయల నిధులతో, నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, నాణ్యతా ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా సిసి రోడ్ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును ప్రణాళికా పద్ధతిలో లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సమ్మారెడ్డి, ఉపాధ్యక్షులు చిన్నోళ్ల శ్రీనివాస్, రామ స్వామి, వెంకట్ యాదవ్, రాములుగౌడ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిట్టింగ్‌లకే పెద్దపీట



- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 4 స్థానాల్లో పాతవారే పోటీ
- బండారి లక్ష్మారెడ్డికి ఉప్పల్ టికెట్
- పూర్తయిన బీఆర్ఎస్ టికెట్ల కేటాయింపు

నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఎవరో తేలిపోయింది. ఇన్నాళ్ల ఉత్కంఠకు తెరపడింది. అందరూ ఊహించినట్టుగానే సిట్టింగ్‌లకే పెద్ద వేశారు. మొదటి విడతలోనే అధిష్టానం ఐదు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించింది. అందరూ ఉప్పల్‌పై ఉత్కంఠ నెలకొంటుందని, మొదటి విడతలో ఈ స్థానంపై క్లారిటీ రాకపోవచ్చు అనుకున్నారు. కానీ సీఎం కేసీఆర్ అనూహ్యంగా ఈ స్థానం అభ్యర్థిని కూడా ప్రకటించడంతో పోటీలో ఉండే అభ్యర్థులు ఎవరో అందరికీ తెలిసింది. జిల్లాలో మొత్తం ఐదు నియోజకవర్గాలకు గాను నలుగురు సిట్టింగ్‌లు, ఒక కొత్త అభ్యర్థికి టికెట్లు దక్కాయి. దీంతో గంపెడు ఆశలు పెట్టుకున్న ఆశావహులు టికెట్ దక్కకపోవడంతో అంతర్మథంలో పడ్డారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలు ఉన్నాయి. గత అసెంబ్లీల్లో ఎన్నికల్లో ఈ ఐదు స్థానాలనూ బీఆర్ఎస్సే కైవసం చేసుకుంది. మేడ్చల్ నుంచి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి నుంచి మైనంపల్లి హనుమంతరావు, ఉప్పల్ నుంచి భేతి సుభాష్‌రెడ్డి, కూకట్‌పల్లి నుంచి మాధవరం కృష్ణారావు, కుత్బుల్లాపూర్ నుంచి కేపీ వివేకానంద గెలుపొందారు. మల్లారెడ్డికి మంత్రి వర్గంలో చోటు దక్కింది. శంభీపూర్ రాజుకు ఎమ్మెల్సీతోపాటు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్ష పదవి వరించింది.

ఉప్పల్‌లో ముగ్గురు పోటీ..

చాలా కాలం నుంచి ఉప్పల్ నియోజకర్గం గ్రేటర్ హైదరాబా ద్‌లో హాట్ టాపిక్‌గా ఉన్నది. 2018 ఎన్నికల్లో భేతి సుభాష్‌రెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. ఈ సారి మాత్రం ఈ స్థానంపై సిట్టింగ్ ఎమ్మెల్యేతోపాటు గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బండారి లక్ష్మారెడ్డి ముగ్గురూ గంపెడు ఆశలు పెట్టుకున్నారు. తనకే టికెట్ వస్తుందనే ధీమాతో ఎవరికి వారే ప్రచారం చేసుకున్నారు. ఇక మాజీ మేయర్ బొంతు రామ్మోహన్‌కు మంత్రి కేటీఆర్ హామీ ఇచ్చినట్టు చాలా కాలం నుంచి ప్రచారం జరిగింది. కానీ చివరికి టికెట్ మాత్రం బండారి లక్ష్మారెడ్డిని వరించింది.

కూకట్‌పల్లి సీటు హాట్..

హైదరాబాద్ సిటీలో కూకట్‌పల్లి సీట్ హాట్ నియోజకవర్గం. 2009లో ఏర్పడిన నియోజకవర్గానికి ఇప్పటి వరకు మూడు సార్లు ఎన్నికలు జరిగాయి. రెండు ఎన్నికల్లోనూ ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపొందారు. మాధవరం 2014లో టీడీపీ తరుపున గెలిచి తర్వాతి కాలంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సారి కూడా బీఆర్ఎస్ టికెట్ దక్కింది. ఈ సీటును ఎమ్మెల్సీ నవీన్‌రావు కూడా ఆశించి బంగపడ్డారు.

మేడ్చల్‌లో ఇద్దరి మధ్య పోటీ..

గ్రేటర్ శివారు సీటు మేడ్చల్‌లోనూ ఇద్దరు అభ్యర్థులు పోటీ పడ్డారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మల్లారెడ్డితోపాటు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి కూడా మేడ్చల్ ఎమ్మెల్యే టికెట్‌ను ఆశించారు. ఈ స్థానం నుంచి 2014 ఎన్నికల్లో మలిపెద్ది సుధీర్‌రెడ్డి గెలుపొందగా.. 2018 ఎన్నికల్లో మంత్రి మల్లారెడ్డి విజయం సాధించారు. ఈ సారి ఇద్దరూ టికెట్ ఆశించినా మంత్రి మల్లారెడ్డికే మళ్లీ అవకాశం దక్కింది.

కుత్బుల్లాపూర్‌పై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఆశలు..

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి సిట్టింగ్ ఎమ్మెల్యే కేపీ వివేకాంద, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు పోటీ చేయాలని సిద్ధపడ్డారు. ఇక్కడి నుంచి 2014లో టీడీపీ నుంచి, 2018లో బీఆర్ఎస్ తరుపున కేపీ వివేకానంద వరుసగా విజయం సాధించారు. ఈ సారి కూడా టికెట్ దక్కడంతో సంబురాలు చేసుకుంటున్నారు. ఇక ఇక్కడి టికెట్ ఆశించిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు నిరాశే మిగిలింది. ఈ సారి తాను కూడా పోటీలో ఉన్నట్టు ఇప్పటికే తన అనుచరుల ద్వారా సంకేతాలు పంపారు ఎమ్మెల్సీ. ఉద్యమ నాయకుడిగా పేరున్న శంభీపూర్ రాజు 2018లోనూ టికెట్ ఆశించి భంగపడ్డారు. ఈ సారి సైతం టికెట్ దక్కలేదు.

మల్కాజిగిరిలో ఒకే ఒక్కడు..

మల్కాజిగిరి నుంచి బీఆర్ఎస్ టికెట్ ఆశించి వారిలో సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాత్రమే ఉన్నారు. ఇక్కడ పోటీ ఎవరూ లేకపోవడంతో టికెట్ కేటాయింపు సులభత రమైంది. తన కుమారుడికి మెదక్ టికెట్ దక్కకపో వడంతో మైనంపల్లి బరిలో ఉంటారా..? ఉండరా..? అన్న విషయంపై క్లారిటీ రావాల్సి ఉంది.

ప్రజల ఆశీర్వాదంతోనే మళ్లీ గెలుస్తా : ఎమ్మెల్యే



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే మళ్లీ హ్యాట్రిక్ గెలుపు సాధిస్తానని కుత్బుల్లాపూర్ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. సోమవారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పంచశీల కాలనీలో రూ.15.5లక్షలు, గిరినగర్‌లో 90లక్షల వ్యయంతో నూతనంగా చేపడుతున్న భూగర్భ డ్రయినేజీ నిర్మాణ పనులకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానిక కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్‌ల సహకారంతో గడిచిన 9 సంవత్సరాలలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి డివిజన్‌ని అన్ని రంగాల్లో దశల వారీగా అభివృద్ధి పరిచామన్నారు. రానున్న రోజుల్లో డివిజన్‌ని ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రజల సహాయ సహకారాలతో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఏర్వ.శంకరయ్య ప్రధాన కార్యదర్శి జి. సుధాకర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ కటకం జయరామ్, స్థానిక సీనియర్ నాయకులు, కాలనీ వాసులు,స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితా ప్రకటనతో సంబరాలు

నవతెలంగాణ-బాలానగర్

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజక వర్గాల పోటీకి నిలిపే అభ్యర్థుల తొలి జాబితాను సీఎం కేసీఆర్ సోమవారం తెలంగాణ భావనలో ప్రకటించడంతో నాయకులు, కార్యకర్తలు, అభిమానులలో సందడి వాతావరణం నెలకొంది. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి మూడోసారి అభ్యర్థిగా మాధవరం కృష్ణారావును ప్రకటించడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి నినాదాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కొత్త



ఫతేనగర్ డివిజన్‌లో...



బాలానగర్ డివిజన్‌లో...

ఆశలు, కొత్త ఆకాంక్షలతో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుందని, నోటిపికేషన్ రాక ముందే అభ్యర్థులను ప్రకటించి, ప్రత్యర్థులకు సీఎం కేసీఆర్ గట్టి సవాల్ విసిరారని కార్పొరేటర్ తెలిపారు. అత్యంత భారీ మెజారిటీతో కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావును మూడోసారి గెలిపిస్తామని కార్పొరేటర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలతో బీఆర్ఎస్ పార్టీతో దేశ వ్యాప్తంగా మార్పు సాధించడం ఖాయమని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, డివిజన్ జనరల్ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, శంకర్ గౌడ్, పురుషోత్తం, సలాఉద్దీన్, ఇమ్రాన్, అఫ్జల్, మహేందర్, సాయినాథ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి: బీఆర్ఎస్ పార్టీ కూకట్‌పల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా అభివృద్ధి ప్రధాత మాధవరం కృష్ణారావుకి మరొకసారి అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి, కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో, బీఆర్ఎస్ శ్రేణులు టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి సంబురాలు చేసుకున్నారు. ముచ్చటగా మూడోసారి కూడా కూకట్‌పల్లి ఎమ్మెల్యేగా మాధవరం కృష్ణారావు భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని అన్నారు. ఎమ్మెల్యే పనితనం మీద విశ్వాసంతో మరోసారి అవకాశం కల్పించినందుకు కేసీఆర్‌కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జిల్లా గోపాల్ ప్రధాన కార్యదర్శి తిరుపతి, సీనియర్ నాయకులు అశోక్, టి.నర్సింగ్ రావు, తుకారాం, విష్ణు, రాజు, రమేష్ యాదవ్, రవి సింగ్, రాము, తదితరులు పాల్గొన్నారు.



మూసాపేట్ ఆధ్వర్యంలో...

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాధవరం కృష్ణారావు పేరు ప్రకటించడంతో, కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారయణ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికలలో మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కూకట్‌పల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేరును, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినందుకు కార్పొరేటర్ కృతజ్ఞతలు తెపారు.

కేపీహెచ్‌బీ: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును మూడోసారి భారీ మెజారిటీతో గెలిపిస్తామని అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసోద్దీన్, కార్పొరేటర్



మందడి శ్రీనివాస్ రావు అన్నారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రకటించడంతో కార్పొరేటర్ ఆధ్వర్యంలో అల్లాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వివేకానంద నగర్ కమిటీ హాల్ దగ్గర బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మంత్రి పదవిలో చూడాలని కార్పొరేటర్ గారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ కోఆర్డినేటర్ వీరారెడ్డి, జాహెద్ షరీఫ్ బా బా, సంపత్ రెడ్డి, రోనంకి జగన్నాథం, రాము యాదవ్, రవీందర్ రెడ్డి, జావీదుద్దీన్, దేవరింటి మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కేపీహెచ్‌బీలో...కార్పొరేటర్ సబీహా గౌసోద్దిన్



కార్పొరేటర్ మందడి శ్రీనివాస్ రావు..

పారిశ్రామిక రంగంలో పోటీతత్వంవల్లే ప్రగతి సాధిస్తోంది



- మెగా ఇంజనీరింగ్ సంస్థ చైర్మెన్ పి.పి. రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

పారిశ్రామిక రంగంలో పోటీతత్వంవల్లే అద్భుత ప్రగతి సాధించి, నూతన ఆవిష్కరణలతో అద్భుత ఫలితాలను సాధించిందని మేఘా ఇంజనీరింగ్ సంస్థ చైర్మెన్ పి.పి.రెడ్డి తెలిపారు. బాలానగర్ పారిశ్రామిక ప్రాంతంలోని టెక్నోక్రాట్స్ అసోసియే షన్(టీఐఈ,ఐడీఏ) స్వర్ణోత్సవ వేడుకలను బాలానగర్ ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. మేఘా ఇంజనీరింగ్ రూబీ టవర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పి.పి.రెడ్డి మాట్లాడుతూ గత 50 ఏండ్ల పారిశ్రామిక ప్రస్థానంలో హై-టెక్నాలజీ రంగం ప్రోత్సాహంతో విద్యుత్, సాగు, తాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణ రంగాలలో ఎన్ని అవాంతరాలెదురైనా ఎదుర్కొంటూ నేడు ఈ స్థాయికి చేరుకున్నామని గుర్తు చేశారు. ఏండ్ల నాటి పారిశ్రామిక విధా నాన్ని భర్తీ చేయడానికి ప్రపంచంతో మెరుగైన వ్యూహాత్మకంగా నిశ్చయాలతో సరికొత్త విధానాన్ని రూపొందించడానికి ఇంత సమయం పట్టిందంటూ నేడు అభివృద్ధి పథంలో నిలిచిన విధానాన్ని తెలియజేశారు. అసోసియేషన్ మాజీ ప్రతినిధులు, అధ్యక్షులను టెక్నోక్రాట్స్ అసోసియేషన్ నిర్వాహకులు సన్మానించారు. పరిశ్రమల నిర్వాహకులకు మెమెంటోలను అందజేశారు. గౌరవ అతిథులుగా లోకేష్ మెషిన్ టూల్స్ అధినేత లోకేశ్వర రావు, డైనమిక్ టూల్స్ అధినేత జీ.ఆర్.సూర్యరాజ్, వసంత టూల్స్ క్రాఫ్ట్స్ అధినేత దయానంద్ రెడ్డి, టెక్నోక్రాట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వాసుదేవ రావు, జె. విశ్వేశ్వరరావు, రంజన్ గోయల్, జె. జగన్మోహన్ రెడ్డి తదితర అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

టీపీసీసీ కాంగ్రెస్ కమిటికి ఎన్నికల అభ్యర్థి దరఖాస్తు అందజేత..



టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలతో గాంధీ భవన్‌కు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా టీపీసీసీ ప్రతినిధి కోలన్ హన్మంత్ రెడ్డి తన ప్రొఫైల్ ను డీడీకీ అందజేసారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అవిజె.జేమ్స్, శ్రవణ్ కుమార్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, సువ్వారి శ్రీనివాస్, వీరేష్ గుప్తా, ఎల్లయ్య, శ్రీశైలం యాదవ్, ప్రవీణ్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు రూ.18 వేల వేతనం ఇవ్వాలి



- ప్రమాద బీమా పథకం కల్పించాలి
- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్ని కృష్ణన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆశా కార్మికులకు రూ.18వేల వేతనం ఇవ్వాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణన్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ ఆఫీస్ ఎదుట యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి కళ్యాణి అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్మికులకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలని, సాధారణ మరణానికి, ఆశా కార్మికుల కుటుంబానికి ప్రభుత్వం రూ.25 లక్షలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణన్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, పనిభారం తగ్గించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కొంత మంది ఆశాలను అధికారులు వేధిస్తున్నారని, ఆశా కార్మికులకు సంబంధం లేని పనులు కూడా చేపిస్తున్నారని తెలిపారు. ఆశా వర్కర్లను సమాజం గౌరవిస్తుంటే అధికారులు మాత్రం గౌరవించడం లేదని, ఈ పద్ధతి మానుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికే టెలిఫోన్, బిల్లులు, జిరాక్స్‌లు, చాకిపీస్ ఖర్చులు, ఆశా కార్మికులే భరిస్తున్నారని, అధికారులు పట్టించుకోవడం లేదని చెప్పారు. అనంతరం అడిషనల్ కలెక్టర్, డీఎంఅండ్‌హెచ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు జయ, వాసంతి, రాధా, జిల్లా నాయకురాలు కోమల, లలిత, మంగ, రాజకుమారి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మైనంపల్లికి అవకాశం కల్పించడం హర్షనీయం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 2 వ సారి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావుకు అవకాశం కల్పించడం హర్షనీయమని మల్కా జిగిరి మీడియా కన్వీనర్ గుండా నిరంజన్ అన్నారు. తొలి జాబితాలో మల్కాజిగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా హన్మంతరావు ప్రకటించడం సంతోషకరమన్నా రు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో మల్కాజిగిరిలో బీఆర్ఎస్ అభ్యర్థి హన్మంతరావు మంచి మెజార్టీతో గెలవడం తథ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

9 ఏండ్ల బాలుడిపై హత్యాయత్నం

- గొంతు కోసి పరారైన ఆటో డ్రైవర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



అభం శుభం తెలియని బాలుడి పై కర్కశంగా హత్యయత్నానికి పాల్పడ్డాడు దుర్మార్గుడు. ఈ సంఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం సంచలనం రేపింది. దీంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. సీఐ క్రాంతి కుమార్, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నగర శివారు ప్రాంతం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట కూనమహాలక్ష్మి నగర్ ప్రాంతంలో ఆది అనే 9 ఏండ్ల బాలుడు తల్లిదండ్రులతో కలిసి అదే ప్రాంతంలో నివాసముంటున్నాడు. వీధిలో బాలుడు మధ్యాహ్నం ఇంటి వద్ద ఆడుకుంటుండగా ఒక్కసారిగా ఆటో డ్రైవర్ అటు ఇటు చూసి అతని అదిమి పట్టుకొని పక్క వీధిలోకి తీసుకెళ్లి తన వెంట తెచ్చుకున్న బ్లేడుతో గొంతును కోసి గాయాల పాలు చేశాడు. బాబు ఏడుస్తుండడంతో చుట్టుపక్కల వాళ్ళు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న పాదా చారులు ఉలిక్కిపడి అక్కడికి రావడంతో నిందితుడు అక్కడి నుండి పరారయ్యాడు. స్పృహ తప్పిపోయిన బాలుడిని గమనించిన స్థానికులు జగద్గిరిగుట్ట పోలీస్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సీఐ క్రాంతి కుమార్ పోలీసు బృందం అక్కడికి చేరుకొని ఘటన వివరాలు స్థానికులను అడిగి తెలుసుకుని సీసీ పుటేజ్‌ను పరిశీలించారు. తీవ్ర గాయాల పాలైన బాలుడిని ఆస్పత్రికి తరలించారు. బాబు పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్టు సీఐ తెలిపారు. నిందితుడిని కఠినంగా శిక్షించాలని స్థానికులు డిమాండ్ చేశారు. త్వరలోనే నిందితుడిని పట్టుకుంటామని సీఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేసు పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

శ్రీ బాలాజీ డెంటల్ ఆస్పత్రి, ఇంప్లాంట్ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-దుండిగల్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ పరిధిలోని సాయి అనురాగ్ కాలనీ భ భగవతి మార్ట్ ఎదురుగా శ్రీ బాలాజీ డెంటల్ ఆసుపత్రి, ఇంప్లాంట్ కేంద్రం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు 18వ డివిజన్ కార్పొరేటర్ కోలను వీరేందర్ రెడ్డి , 11వ డివిజన్ కార్పొరేటర్ రవి కిరణ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ రంగరాయ ప్రసాద్‌లు శ్రీ బాలాజీ డెంటల్ ఆసుపత్రి అధినేత డాక్టర్ బాలాజీ కేతినేనిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ శరీర భాగాల్లో అన్ని అవయవాలు వేటి ప్రాముఖ్యత వాటికుందని అందులో భాగం దంతాలు వాటి పరిరక్షణ ఒకటి, నిత్యం మనం తినే ఆహార పదార్థాలు ప్రతిదీ దంతాలతో ముడిపడి ఉందని, దంతాల పట్ల ఎప్పటికప్పుడు శ్రద్ధ తీసుకుంటూ వాటిని సంరక్షించుకోవలసిన బాధ్యత ఉందని తెలిపారు. దంతాల లోపంతో అనేక వ్యాధులు పొంచి ఉంటాయని , వాటి పరిరక్షణ ముఖ్యమన్నారు. అటువంటి వ్యాధిన పడకుండా వైద్యం అందించేందుకు మన పరిసరాల్లో డెంటల్ ఆస్పత్రిలో మెరుగైన ఆధునిక సౌకర్యాలతో మన సాయి అనురాగ్ కాలనీలో సీనియర్ డాక్టర్ బాలాజీ కేతినేని పర్యవేక్షణలో ఆధ్యాత్మిక అత్యాధునిక పరికరాలతో ఆసుపత్రి ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలాజీ కేతినేని మాట్లాడుతూ ఈ శ్రీ బాలాజీ డెంటల్ ఆస్పత్రి ఇంప్లాంట్ కేంద్రం ద్వారా ఈ ప్రారంభం ఈరోజు నుంచి ప్రజలకు వచ్చేనెల సెప్టెంబర్ 30 వరకు ఉచిత దంతాల పరీక్షలు, వైద్య సేవలు డాక్టర్ ప్రేమ, డాక్టర్ సుమ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, సేవా సమితి నాయకులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన పేరుని ప్రకటించినందుకు కృతజ్ఞతగా సోమవారం తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసి నియోజ కవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే కె.పి వివేకానంద్ ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఇంకా ఉత్సాహంగా పని చేస్తానాని కేసీఆర్‌కు తెలిపారు.
తెలంగాణ-కుత్బుల్లాపూర్/దుండిగల్



ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని సన్మానించిన కార్పొరేటర్

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో శేరిలింగంపల్లి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆరెకపూడి గాంధీకి మరోసారి పోటీ చేసే అవకాశాన్ని కల్పించిన సందర్భంగా సోమవారం హైదర్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో, పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమికరించాలి : సీపీఐ(ఎం)



నవతెలంగాణ-మల్కాజిగిరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కడుతూ ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించాలని ప్రయివేటు టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. మల్కాజిగిరి సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో కీసరగుట్టలో, పార్టీ సభ్యులు వారి కుటుంబాలతో కలిసి ఆదివారం పిక్నిక్ (వనభోజన)కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బంగారు నర్సింగ్ రావ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు అందరూ పాల్గొన్నారు. ఆటల పోటీలు నిర్వంచి గెలిచిన వారికి బహుమతులు ఇచ్చారు. ఈమ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రయివేట్ టీచర్స్, లెక్చరర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఎన్ని ఏండ్లు గడచినా, ఎన్ని ప్రభుత్వాలు మారినా, మన బతుకుల్లో మార్పు రాలేదని, దీనికి కారణం ప్రభుత్వ విధానాలే అన్నారు. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. యువత అనేక దురలవాట్లకు లోనవుతున్నారు. రోజు వారి కూలీలకు పనిలేదు. ధరలు విపరీతంగా పెరిగినాయి. 77ఏండ్ల స్వాతంత్ర్యంలో ప్రజల కొరిగిందేమి లేదు. అదానీ, అంబానీ లాంటి పెట్టుబడీ దారులు అతివేగంగా పెరిగినారు. రాజ్యాంగానికి పెద్ద ప్రమాదం వచ్చింది. మహిళలకు, మేధావులకు ప్రశ్నించే వారికి రక్షణలేదు సనాతన ధర్మాలు బలవంతంగా రుద్దుతున్నారు. మైనారిటీల మీద, దళితుల మీద దాడులు పెరిగాయి. వ్యక్తి స్వేచ్ఛ కు భంగం కలుగుతున్నది. ఈ దృష్ట విధానాల మీద పెద్ద ఉద్యమం నిర్వహించడం అవసరం అని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కృపాసాగర్ మాట్లాడుతూ పిక్నిక్ ప్రాధాన్యతను వివరించారు. ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుంటి లక్ష్మన్, కొండల్, నాగరాజు, మంగ, నాయకులు శ్రీనివాస్, సాయి షంతన్, నర్సయ్య, సుమిత్ర, రాజ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రికి రుణపడి ఉంటా..

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

నవతెలంగాణ-కూకట్‌పల్లి



తొమ్మిది సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలో చేసిన సేవలను, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని గుర్తించి మరోసారి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కి మంత్రి కేటీఆర్‌కి రుణపడి ఉంటానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఎన్నికల్లో గెలిపించిన ప్రజల కోసం ఇచ్చిన హామీలను నెరవేర్చమని కూకట్‌పల్లిలో ట్రాఫిక్ సమస్య మంచినీటి సమస్యలను మంత్రి కేటీఆర్ సహకారంతో పరిష్కారం చేశామన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన ప్రజలతో మమేకమై నియోజకవర్గంలో అభివృద్ధి చేశామని రాబోయే ఎన్నికల్లో కూకట్‌పల్లిలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మరోసారి కూకట్‌పల్లిలో గులాబీ జెండాను ఎగరేస్తానని ఎమ్మెల్యే అన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేల తొలి జాబితాను ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో కూకట్‌పల్లి బీఆర్ఎస్ శ్రేణులు టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

శ్రీనిధి గురుననాక్ ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి : ఓయూ జేఏసీ చైర్మెన్ ఓరుగంటి కృష్ణ,

నవతెలంగాణ-ఓయు

శ్రీనిధి అండ్ గురునానక్ ఇంజనీరింగ్ కాలేజీలు గత సంవత్సరం నుంచి యూనివర్సిటీ పర్మిషన్ లేకున్నా పర్మిషన్ ఉందని వేల మంది విద్యార్థుల ను జాయిన్ చేసుకొని మోసం చేస్తున్నారని ఓయూ జేఏసీ చైర్మెన్ ఓరుగంటి కృష్ణ, పీడీఎస్‌యూ నేత లెనిన్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మా ట్లాడుతూ గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అదే అడ్డదారిలో పర్మి షన్ ఉందని వేల మంది విద్యార్థులను కాలేజీలో జాయిన్ చేసుకొని వారి మోసం చేసి జీవితాలను ప్రశ్నర్థకం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు కళాశాలపై చర్యలు చేపట్టాలని ఉన్నత విద్యామండలి చైర్మెన్ ప్రొ.లింబాద్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కాలేజీలపై చట్టపరమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

తలసాని శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే టిక్కెట్ ఖరారు



నవతెలంగాణ-బేగంపేట్

సనత్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థిగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేరు ఖరా ఠైంది. సోమవారం తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గాలకు సంబంధించి ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. ఈ నేపథ్యంలో తెలంగాణ భవన్ వద్ద సనత్ నగర్ నియోజకవర్గ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. అనంతరం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తలసాని సాయి కిరణ్ యాదవ్, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, తలసాని ధర్మేందర్ యాదవ్, ఆకుల హరికృష్ణ, కొలన్ బాల్ రెడ్డి, హన్మంత రావు, వెంకటేష్ రాజు, శ్రీహరి, నరేందర్ రావు, అశోక్ యాదవ్, నాగులు, ఆరీఫ్, కుమార్ యాదవ్ తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి



సీపీఐ(ఎం) నాయకుల నిరసన

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యూసఫ్‌గూడాలోని జీహెచ్ఎంసీ సర్కిల్ 19 ఆఎ స్ వద్ద , డబల్ బెడ్ రూమ్ అప్లికేషన్స్ అన్ని న్యాయబద్ధంగా వెరిఫికేషన్ చేసి, అర్హులైన ప్రతి ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే ఇవ్వాలని, సీపీఐ(ఎం) ఆధ్వ ర్యం లో లబ్ధిదారులతో కలిసి నిరసన తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ఇండ్లు లేని వారికి అందరికీ, వెరిఫికేషన్ చేయకుండా డబల్ బెడ్ రూములు ఇస్తున్నట్లు చెప్పి ఇప్పుడు ప్రభుత్వం ఇండ్లు లేని పేదలను మోసం చేస్తుందని సీపీఐ(ఎం) జూబ్లీహిల్స్‌జోన్ కన్వీనర్ అశోక్ అన్నారు. జీహెచ్ఎంసీ ఆఫీసు ఎదుట దరఖాస్తుదారులు నిరసన తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరి అప్లికేషన్స్ వెరిఫికేషన్ జరగకపోవడంవల్ల వారు, ఎమ్మార్వో ఆఫీస్‌కు, జీహెచ ఎంసీ ఆఫీస్‌కు కాళ్లకు చెప్పులు అరిగేలా తిరుగుతున్నారని, వారి బాధను వినే నాధులు జీహెచ్ ఎంసీ కార్యాలయం లోగాని, ఎమ్మార్వో ఆఫీస్‌లో గాని ఎవరు అందుబాటులో ఉండటం లేర న్నారు.త్వరితగతిన వెరిఫికేషన్ చేసి డబల్ బెడ్ రూమ్‌ఇండ్లు కేటాయించాలని లేని యెడల లబ్ధిదారులతో కలిసి భారీ నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ , షహనా బేగం తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE Xth JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT : HYDERABAD
O.S.NO. 3114 OF 2019

BETWEEN:
Telangana State Tourism Development Corporation Ltd. ....PLAINTIFF
A N D
M/s.Oravel stays Pvt Ltd. .... DEFENDANT

To,
M/s. Oravel Stays Pvt Ltd., Ms.Sruthi, A/a: Major, Occ: Executive, Plot No.5, Park View Kondapur, Hyderabad. .....DEFENDANT

PLEASE TAKE NOTICE THAT, THE ABOVE NAMED PLAINTIFF HAS FILED ABOVE SUIT AGAINST YOU FOR RECOVERY OF Rs.37,140 (Thirty Seven Thousend One hundread and Fourty) only, You are hereby summoned to appear in the above Hon'ble Court on **18-09-2023, at 10:30 a.m.** either in person or through an advocate duly instructed, failing which the case will be heard in your absence and decided on merits.

//By order of the Court//
D.Srinivas Rao
Advocate,
H.No. 3-4-381, Basanth Nagar Colony, Kacheguda, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT JUDGE : RANGA REDDY DISTRICT : AT PRASHANTH NAGAR
O.S.No. 123 OF 2022

Between:
Gangaraju Bala Satyavathi Rao & 2 others. ....Plaintiffs
AND
1. Tahsildar. Serlingampally Mandal. Chandanagar., Ranga Reddy District.
2. To whom so ever it may concern

To.
To whom so ever it may concern ....Defendants

The above named Plaintiffs have filed the above suit O.S.No.123 of 2022 to declar the plaintiffs as the legal heirs of Late Sri. Gangaraju Durga Prasad Rao before the Hon'ble Court referred supra, which is posted on 30.08.2023 for objections it any from all concerned. Please lake notice that if any body has any objection in declaring the plaintiffs as the legal heirs of Late Sri. Gangaraju Durga Prasad Rao they shall appear either in person or through advocate on **30.08.2023 at 10.30 A.M.** before the said court, failing which the matter will be decided accordingly.

(By Order of the Hon' ble Court)
Sd/-
M. HAMSA RAJ.
M. TARUN
Advocates for the plaintiff
H.No.3-5-780/11B. Beside Old MLA Quarters. HYDERABAD-500 029.
Cell- 9701585746 & 9700848881

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 222 OF 2023
IN
O.S. NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @Kummari Sathaiah and another *.....Petitioners/ Plaintiffs*
AND
Kolichalma @Kummari Papaiah (Since died) his LRS and others
.....Respondents/Defendants & Proposed Defendant no.46 to 49

To
46. Chittipally Madhusudhan, S/o: Mallaiah, Age: Major, R/o: H.No.1-7-506/6/1, Bakaram, Musheerabad, Hyderabad - 500 020.
47. Ravulakollu Shailaja, W/o: Late Narender, Age: Major, R/o: H.No.1-7-219, Bakaram, Musheerabad, Hyderabad - 500 020.
48. Yuppalanchi, Lavanya, W/o: Anjaneyulu, Age: Major, R/o: H.No.1-3-689, Kavadiguda, Hyderabad - 500 080.
49. Yamjala Madhavi, W/o: Ramesh, Age: Major, R/o: H.No. 36-218/IER, Jagath Nagar Colony, (Devamma Basthi), Road No.12, Beside Ganesh Mandapam, Jagadgirigutta, Hyderabad - 500 037.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against the respondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' 2 share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documents as null and void and not binding on the plaintiffs and also the LR petition to bring the respondents/ proposed defendant no.46 to 49 as the Legal Heirs of deceased defendantno.27. The said matter is posted on 23-08-2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 220 OF 2023
IN
O.S. NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @ Kummari Sathaiah and another *.....Petitioners/ Plaintiffs*
AND
Kolichalma @ Kummari Papaiah (Since died) his LRs and others
.....Respondents/ Defendants & Proposed defendant no.39 to 41

To
39. Elagandula Anjamma, W/o: Rajalah, Age: Major, Occ: House Hold, R/o. H.No.118/5-B, Beside Sai Vakshitha Cement Market, Medchal Town and Mandal, Medchal-Malkajgiri District-500039.
40. Darga Vasantha, W/o: Pandu, Age: Major, Occ: House Hold, R/o: H.No.12-1-95, Asifnagar, Kummariwada, Beside Police Station, North Hyderabad - 500 006.
41. Ravulakollu Rajeshwari, W/o: Ramesh, Age: Major, R/o: H.No.2-5-26/1, HarijanaBasti, VTC, Uppal, Post: Uppal, Medchal-Malkajgiri District.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against the respondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' 1/2 share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documents as null and void and not binding on the plaintiffs and also the LR petition to bring the respondents/ proposed defendant no.39 to 41 as the Legal Heirs of deceased defendantno.1. The said matter is posted on 23-08-2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO. 2845 OF 2022

BETWEEN:
Sri. B. Balaraju ... Plaintiff
AND
Sri. B. Kishore and another ... Defendants

To,
Smt. Rekha, W/o. B. Kishore, Aged : 50 years, Occ: House wife, R/o. H.No.6-3-841/5/FF, Shanti Nagar, Ameerpet, Hyderabad. ...Defendant No.2

Please take notice that my Client i.e.,B. Balraju filed a case in O.S.No.2845 of 2022 on the file of the Hon'ble V Junior Civil Judge, city Civil Court, At Hyderabad, and the same is posted to 13-09-2023 for your appearance. Now you are hereby required to be present either in person or through Advocate on 13-09-2023 at 10.30 AM before the Hon'ble V Junior Civil Judge, City Civil Court, At : Hyderabad, failing which the matter will be proceeded as per law.

//BY THE ORDER OF THE COURT//
D.A. PREMCHAND
Advocate
Off at : Down Town Mall, Shop No.312, 3rd Floor, Lakadikapul, Hyderabad -004.
Ph: 9885647605

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT HYDERABAD
O.S.NO.3533/2021

BETWEEN:
Union Bank of India (Andhra Bank) Banjarahills Branch .....Plaintiff
AND
M/s. N.V.Packing, A Partnership Firm & Others ......Defendants

To
M/s.N.V.Packing, A Partnership Firm, Flat No.81, Shed No.19, IDA Phase No.1, Cherlapally, Hyderabad - 500 001, Represented by its Mr.Indukuru Venkata Krishnam Raju & Nadmi pally Venkata Rama Reddy (Defendants No.1)

Take notice that the above named plaintiff instituted the suit against your for recovery of **Rs.16,58,772/-** You are hereby summoned to appear in this court in person or by pleader duly instructed and able to answer all material questions on **14-09-2023** at 10.30 AM. Take notice that in default of your appearance the suit will be heard and decided in your absence.

//BY ORDER OF THE COURT//
V.SETHU MADHAVA RAO
V.DYUMANI
Advocates
3-5-873/A-407 Mathrusri Apts, Hyderguda, Hyderabad -29
Counsel for the Plaintiff

IN THE COURT OF THE JUNIOR CIVIL JIDGE AT :: MAHABUBNAGAR
O.S. No.303 of 2023

Between:
Kyasani Narsimulu and others ....Plaintiffs
And
Ayyadapu Anil Reddy and another .....Defendants

TO,
1.Ayyadapu Anil Reddy S/o late Ayyadapu Buchi Reddy,aged 40 years, Occ; Business,
2.Smt.Ayyadapu Uma Devi W/o Ayyadapu Buchi Reddy,aged 62 years,
Both are R/o plot no.950,Ayyappa Society,Madhapur,Hyderabad.
.....Defendants No.1 & 2

Take notice that the above O.S. No.303/2-23 filed by the plaintiffs against the defendants,and the case is posted on 31-10-2023 for your appearance in person or through your advocate,in case failed to appear before this Hon'ble Court on 31-10-2023 at 10;30 AM,either in persons or through your advocate,failing which,the matter will be decided by the Hon'ble Court basing on the record available on record.

(By the order of the Hon'ble Junior Civil Judge,Chevella)
G.Vikram Dev
Advocate
Mahabubnagar
Cell No;8374169905

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE: AT BHONGIR
I.A. NO. 3 OF 2021
IN
O.S.No.105 OF 2007

Between:
Chiluguri Alivelu ***.....Petitioner/Plaintiff***
AND
Mandadi Prabhakar Reddy (died) & others ***.....Respondents/Defendants***

To
(R-7) Mandadi Manogna, D/o: Late Prabhakar Reddy, Aged: 20 years, Occ: Student, R/o: Chandupatla Village, Bhongir Mandal, Yadadri Bhuvanagiri district. Presently residing at H.No.1-86/2, Devi Homes, Budhanagar, Peerzadiguda, Medipally Mandal, Medchal Malkajgiri district.

NOTICE

Please take Notice that the above named plaintiff is filed the above suit against you and others as you made party as the legal heir of Mandadi Prabhakar Reddy for partition and separate possession in respect of lands in Sy.No.90, 93, 98, 99, 100, 101, 103, 111 and 114 admg Ac. 16-17 ½ gts and house property bearing No.3-145 situated at Chandupatla Village, Bhongir Mandal, Yadadri Bhuvanagiri district and the above suit is posted to 30-08- 2023 for your appearance. Therefore you may appear in person or through an Advocate by 10-30 A.M. on 30-08-2023. In case of your absence on the said date and time before the said court, the matter will be decided in ex-parte.

//BY ORDERS OF THE HON'BLE COURT//
PAILLA LINGA REDDY
Advacate, Bhongir,
Cell: 9848026024

Place: Bhongir
Date: 21-08-2023

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE: R.R.DIST: AT:: RAJENDRANAGAR
O.S.NO. 191 OF 2023

Between:-
Smt. Muddagouni Vijayalaxmi & others .....Plaintiffs
And
The Tahasildar, Shamshabad & another .....Defendants

NOTICE

To
All Concerned

That the above named plaintiffs have filed the above suit for Declaration of Legal Heirs to declare them as Legal heirs of late Muddagouni Venkatesham Goud s/o late M. Swamy and the Hon'ble court posted the said matter on **24.8.2023**. And if any person/persons has got any claim/objection in the above matter shall appear before the said Hon'ble court along with relevant documentary evidence on the above said date at 10.30 AM, if no objections are received the Hon'ble court proceed in the matter and will be decided on merits.

// By order of the Court //
M/s. J. BHASKER GOUD
Advocate
Plot No.53, Road No.4 Padmanagar Colony Karmanghat, Hyderabad - 079

IN THE COURT OF THE HON'BLE XXII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT HYDERABAD
O.S.No. 1911 of 2021

Between:-
Canara Bank, R.K. Muth Branch, Hyderabad .....Plaintiff
And
Sri Yeppa Prabhakar .....Defendant

To
Sri Yeppa Prabhakar S/o Y. Muralidhar, aged about 42 years, Occ: Business, R/o Plot No.10 & 11, Block Hal Colony, Gajularamaram X Roads, Medchal, Malkajgiri District-500055.
PH NO: 9396672766.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs. 4,45,394/- together with costs and future interest. You appear before the Hon'ble Court in are hereby summoned to person on the **04th October, 2023, at 10.30 am.** In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N.Venugopala Rao
Advocate
1-2-234/2/1, Plot No:2/P, Road No. 24, S.R.L. Colony. Kothapet, Hyderabad
Ph: 98492 64568

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 223 OF 2023
IN
O.S. NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @ Kummari Sathaiah and another *.....Petitioners/ Plaintiffs*
AND
Kolichalma @ Kummari Papaiah (Since died) his LRs and others
.....Respondents/Defendants & Proposed Defendant no.42 to 45

To
42. Mamindla Jahangir Babu, S/o: Sathyanarayana, Age: Major, Occ: Business, R/o: H.No.1-28-25, Bapuji Nagar, Bowenpally, Hyderabad-500 011.
43. Mamindla Shiva Ganesh, S/o: Sathyanarayana, Age: Major, Occ: Business, R/o: H.No.1-28-25, Bapuji Nagar, Bowenpally, Hyderabad-500 011.
44. Thigala Padma, W/o: Ramulu, Age: Major, Occ: House Hold, R/o: H.No.11-260, Sanjaygrandhinagar, Hyderabad-500055.
45. Yamjala Madhavi, W/o: Laxman, Age: Major, Occ: House Hold, R/o: H.No.9-57/5, Near Goutham Model High School, Opp: Dinesh Building, Risala Bazar, Bollaram,Secunderabad-500 010.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against the respondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' 1/2 share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documents as null and void and not binding on the plaintiffs and also the petition to condone the delay in filing the LR petition and to bring the respondents/ proposed defendant no.42 to 45 as the Legal Heirs of deceased defendantno.26. The said matter is posted on 23-08-2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 221 OF 2023
IN
O.S: NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @Kummari Sathaiah and another *.....Petitioners/ Plaintiffs*
AND
Kolichalma @ Kummari Papaiah (Since died) his LRs and others
.....Respondents/ Defendants & Proposed defendant no.39 to 41

To
39. Elagandula Anjamma, W/o: Rajaiah, Age: Major, Occ: House Hold, R/o: H.No.118/5-B, Beside Sai Vakshitha Cement Market, Medchal Town and Mandal, Medchal-Malkajgiri District-500039.
40. Darga Vasantha, W/o: Pandu, Age: Major, Occ: House Hold, R/o: H.No.12-1-95, Asifnagar, Kummariwada, Beside Police Station, North Hyderabad - 500 006.
41. Ravulakollu Rajeshwari, W/o: Ramesh, Age: Major, R/o: H.No.2-5-26/1, Harijana Basti, VTC, Uppal, Post: Uppal, Medchal-Malkajgiri District.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against the respondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' 1/2 share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documents as null and void and not binding on the plaintiffs and also the petition to condone the delay in filing the LR petition and to bring the respondents/ proposed defendant no.39 to 41 as the Legal Heirs of deceased defendant no.1. The said matter is posted on 23-08-2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 218 OF 2023
IN
O.S. NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @ Kummari Sathaiah and another *.....Petitioners/Plaintiffs*
AND
Kolichalma @Kummari Papaiah (Since died) his LRs and others
.....Respondents/ Defendants & Proposed Defendant no.42 to 45

To
42. Mamindla Jahangir Babu, S/o: Sathyanarayana, Age: Major, Occ: Business, R/o: H.No.1-28-25, Bapuji Nagar, Bowenpally, Hyderabad - 500 011.
43. Mamindla Shiva Ganesh, S/o: Sathyanarayana, Age: Major, Occ: Business, R/o: H.No.1-28-25, Bapuji Nagar, Bowenpally, Hyderabad-500 011.
44. Thigala Padma, W/o: Ramulu, Age: Major, Occ: House Hold, R/o: H.No.11-260, Sanjaygrandhinagar, Hyderabad-500 055.
45. Yamjala Madhavi, W/o: Laxman, Age: Major, Occ: House Hold, R/o: H.No.9-57/5, Near Goutham Model High School, Opp: Dinesh Building, Risala Bazar, Bollaram, Secunderabad-500 010.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against therespondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' 1/2share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village,Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documentsas null and void and not binding on the plaintiffs and also the petition to Set asidethe abatement orders deemed to have been passed against the death of deceaseddefendant no.26 and to bring the respondents/ proposed defendant no.42 to 45 asthe Legal Heirs of deceased defendant no.26. The said matter is posted on 23-08-2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM beforethe above said Hon'ble Court either in person or through your advocate, the matterwill be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 221 OF 2023
IN
O.S. NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @ Kummari Sathaiah and another *.....Petitioners/ Plaintiffs*
AND
Kolichalma @ Kummari Papaiah (Since died) his LRs and others
.....Respondents/ Defendants & Proposed Defendant no.42 to 45

To
42. Mamindla Jahangir Babu, S/o: Sathyanarayana, Age: Major, Occ: Business, R/o: H.No.1-28-25, Bapuji Nagar, Bowenpally, Hyderabad - 500 011.
43. Mamindla Shiva Ganesh, S/o: Sathyanarayana, Age: Major, Occ: Business, R/o: H.No.1-28-25, Bapuji Nagar, Bowenpally, Hyderabad - 500 011.
44. Thigala Padma, W/o: Ramulu, Age: Major, Occ: House Hold, R/o: H.No.11-260, Sanjaygrandhinagar, Hyderabad - 500 055.
45. Yamjala Madhavi, W/o: Laxman, Age: Major, Occ: House Hold, R/o: H.No.9-57/5, Near Goutham Model High School, Opp: Dinesh Building, Risala Bazar, Bollaram, Secunderabad-500 010.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against the respondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' /½ share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documents as null and void and not binding on the plaintiffs and also the petition to condone the delay in filing the LR petition and to bring the respondents/ proposed defendant no.42 to 45 as the Legal Heirs of deceased defendant no.26. The said matter is posted on 23-08-2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

IN THE COURT OF THE HONBLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 219 OF 2023
IN
O.S. NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @ Kummari Sathaiah and another *.....Petitioners/ Plaintiffs*
AND
Kolichalma @ Kummari Papaiah (Since died) his LRs and others
.....Respondents/ Defendants & Proposed Defendant no.46 to 49

To
46. Chittipally Madhusudhan, S/o: Mallaiah, Age: Major, R/o: H.No.1-7-506/6/1, Bakaram, Musheerabad, Hyderabad - 500 020.
47. Ravulakollu Shailaja, W/o: Late Narender, Age: Major, R/o: H.No.1-7-219, Bakaram, Musheerabad, Hyderabad - 500 020.
48. Yuppalanchi, Lavanya, W/o: Anjaneyulu, Age: Major, R/o: H.No.1-3-689, Kavadiguda, Hyderabad - 500 080.
49. Yamjala Madhavi, W/o: Ramesh, Age: Major, R/o: H.No.36-218/IER, Jagath Nagar Colony, (Devamma Basthi), Road No.12, Beside Ganesh Mandapam, Jagadgirigutta, Hyderabad-500 037.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against the respondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' /½ share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documents as null and void and not binding on the plaintiffs and also the petition to Set aside the abatement orders deemed to have been passed against the death of deceased defendant no.27 and to bring the respondents/ proposed defendant no.46 to 49 as the Legal Heirs of deceased defendant no.27. The said matter is posted on 23-08- 2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE YADADRI BHONGIR AT: ALAIR
O. S. No. 62 of 2022

Between:-
Jogu Balraj, ...Petitioner.
And
Smt. M. Swaroopa & others. ...Respondents.

NOTICE

To
4. M/s. Enal Drugs Private Limited, having registered Office at Phase -1, D – 34 & 35 IDA Jeedimetla Hyderabad – 55. Represented by its Managing Director S. Suresh Babu, S/o. Ramappaiah, Aged about: 61 Years, Occ: Business, R/o. H. No. Phase – 1, Plot No. 136, Kalyan Nagar, Vengal Rao Nagar, 500038.
8. Kemiddi Nagamani, D/o. G. Laxmi W/o. Ramu, R/o. Nagaram Village Janagaon, Yadagiri gutta Mandal, Nalgonda District.

Please take notice that, the above said Plaintiffs has filed a SUIT FOR PARTITION AND SEPARATE POSSESSION AND DECLARATION TO DECLARE THE SALE DEED VIDE. DOCUMENT BEARING No. 7081 OF 2014 AND 7082 OF 2014, BOTH DATED: 30-07-2014 AS NULL AND VOID AND NOT BINDING ON THE PLAINTIFF AND CONSEQUNETIAL INJUNCION, with regard to the suit schedule property against both of you and that, you are arrayed as Defendant No. 4 and 8 in the said Application. And Suit is posted on 18-09-2023.

It is stated that, you are hereby directed to appear either in person or through your counsel to defend your case on 18.09.2023 at 10.30 a.m. in the court along with your material papers to defend your case. In failure, to appear before the Court in time either in person or through an Advocate matter shall be decided material available on record against you by the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT//
P. PRASHANT
B. SANTOSH SINGH,
ADVOCATES
OFFICE AT # 23-5-920, NEAR RAGHAVENDRA SWAMY TEMPLE, MURAD MAHAL SHAH ALI BANDA, HYDERABAD
Cell: 9133090999

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE YADADRI BHONGIR AT: ALAIR
I.A. No. 116 of 2022
In
O. S. No. 62 of 2022

Between: -
Jogu Balraj, ...Petitioner.
And
Smt. M. Swaroopa & others. ...Respondents.

NOTICE

To
4. M/s. Enal Drugs Private Limited, having registered Office at Phase -1, D–34 & 35 IDA Jeedimetla Hyderabad – 55. Represented by its Managing Director S. Suresh Babu, S/o. Ramappaiah, Aged about: 61 Years, Occ: Business, R/o. H. No. Phase – 1, Plot No. 136, Kalyan Nagar, Vengal Rao Nagar, 500038.
8. Kemiddi Nagamani, D/o. G. Laxmi W/o. Ramu, R/o. Nagaram Village Janagaon, Yadagiri gutta Mandal, Nalgonda District.

Please take notice that, the above said Plaintiffs has filed a SUIT FOR PARTITION AND SEPARATE POSSESSION AND DECLARATION TO DECLARE THE SALE DEED VIDE. DOCUMENT BEARING No. 7081 OF 2014 AND 7082 OF 2014, BOTH DATED: 30-07-2014 AS NULL AND VOID AND NOT BINDING ON THE PLAINTIFF AND CONSEQUNETIAL INJUNCION, along with injunction application with regard to the suit schedule property against both of you and that, you are arrayed as Respondent No. 4 and 8 in the said Application. And injunction petition is posted on 18-09-2023.

It is stated that, you are hereby directed to appear either in person or through your counsel to defend your case on **18.09.2023 at 10.30 a.m**. in the court along with your material papers to defend your case. In failure, to appear before the Court in time either in person or through an Advocate matter shall be decided material available on record against you by the Hon'ble Court.

//BY ORDER OF THE HON'BLE COURT//
P. PRASHANT
B. SANTOSH SINGH,
ADVOCATES
OFFICE AT # 23-5-920, NEAR RAGHAVENDRA SWAMY TEMPLE, MURAD MAHAL SHAH ALI BANDA, HYDERABAD
Cell: 9133090999

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 215 OF 2023
IN
O.S. NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @ Kummari Sathaiah and another *.....Petitioners/ Plaintiffs*
AND
Kolichalma @Kummari Papaiah (Since died) his LRs and others
.....Respondents/Defendants & Proposed Defendant no.46 to 49

To
46.Chittipally Madhusudhan, S/o: Mallaiah, Age: Major, R/o: H.No.1-7-506/6/1, Bakaram, Musheerabad, Hyderabad-500020.
47. Ravulakollu Shailaja, W/o: Late Narender, Age: Major, R/o: H.No.1-7-219, Bakaram, Musheerabad, Hyderabad - 500 020.
48. Yuppalanchi, Lavanya, W/o: Anjaneyulu, Age: Major, R/o: H.No.1-3-689, Kavadiguda, Hyderabad - 500 080.
49. Yamjala Madhavi, W/o: Ramesh, Age: Major, R/o: H.No.36-218/IER, Jagath Nagar Colony, (Devamma Basthi), Road No.12, Beside Ganesh Mandapam, Jagadgirigutta, Hyderabad - 500 037.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against the respondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' /½ share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documents as null and void and not binding on the plaintiffs and also the petition to condone the delay in filing the LR petition and to bring the respondents/ proposed defendant no.46 to 49 as the Legal Heirs of deceased defendant no.27. The said matter is posted on 23-08-2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

IN THE COURT OF THE HON'BLE 1st ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, YADADRI-BHUVANAGIRI: AT BHONGIR
I.A.NO. 218 OF 2023
IN
O.S. NO. 124 OF 2017

BETWEEN:
Kolichalma @Kummari Sathaiah and another *.....Petitioners/ Plaintiffs*
AND
Kolichalma @Kummari Papaiah (Since died) his LRs and others
.....Respondents/ Defendants & Proposed defendant no.39 to 41

To
39. Elagandula Anjamma, W/o: Rajaiah, Age: Major, Occ: House Hold, R/o: H.No.118/5-B, Beside Sai Vakshitha Cement Market, Medchal Town and Mandal, Medchal-Malkajgiri District-500039,
40. Darga Vasantha, W/o: Pandu, Age: Major, Occ: House Hold, R/o: H.No.12-1-95, Asifnagar, Kummariwada, Beside Police Station, North Hyderabad - 500 006.
41. Ravulakollu Rajeshwari, W/o: Ramesh, Age: Major, R/o: H.No.2-5-26/1, Harijana Basti, VTC, Uppal, Post: Uppal, Medchal-Malkajgiri District.

NOTICE

That the above case is filed by the petitioners/ plaintiffs against the respondents/ defendants for Partition and Separate Possession of the plaintiffs' 1/2 share out of the suit schedule property situated at Nemuragomula Revenue Village, Bibinagar Mandal, Yadadri-Bhongir District and also to declare the Regd documents as null and void and not binding on the plaintiffs and also the petition to Set aside the abatement orders deemed to have been passed against the death of deceased defendant no.1 and to bring the respondents/ proposed defendant no.39 to 41 as the Legal Heirs of deceased defendant no.1. The said matter is posted on 23-08- 2023 for your appearance. If you fail to appear on 23-08-2023 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
S.SREEKANTH
G.SUMAN KEERTHI
ADVOCATES-BHONGIR
CELL: 8309329633

ప్రతీ ఇంటికి రోజూ మంచినీళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

- మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్



నవతెలంగాణ-మీర్ పేట్

ప్రతీ ఇంటికి రోజూ మంచినీళ్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ అన్నారు. సోమవారం మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 45వ డివిజన్ పరిధిలో రూ. 8లక్షల నిధుల అంచనా వ్యయంతో చేపట్టనున్న మంచినీటి పైపు లైన్ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రతీ ఇంటికి రోజు మంచినీళ్లు ఇవ్వడమే లక్ష్యంగా మిషన్ భగీరథ పథకంతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. మంత్రి సహకారంతోనే కార్పొరేషన్ అభివద్ధి పథంలో నడుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వాణి, డిఈ గోపీనాథ్, ఎఈ శ్రీనివాస్, కార్పొరేటర్లు అక్కి మాధవి, కీసర గోవర్ధన్ రెడ్డి, పెండ్యాల నర్సింహా, వాటర్ వర్క్స్ ఎఈ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి



నవతెలంగాణ-వనస్థలిపురం

జీహెచ్ఎంసీ పారిశుధ్య కార్మికులు చేస్తున్న సమ్మెకు టీడీపీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎస్ వీ కష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు సోమవారం టీడీపీ బి.యన్.రెడ్డి డివిజన్ అధ్యక్షులు గద్దె విజయనేత, నాయకులు సంఘీభావం సమ్మెలో పాల్గొన్నారు. తెలంగాణ రాగానే మొదట పారిశుధ్య కార్మికులను పర్మనెంట్ చేస్తానని చెప్పిన మాట గుర్తుచేస్తూ ఇప్పటికైనా ఈ నిరుపేద కార్మికుల ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని, లేని పక్షాన ఈ ఉద్యమంలో తెలుగుదేశం పార్టీ ముందుండి పోరాడుతుందని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత బి.ఎన్.రెడ్డి డివిజన్ అధ్యక్షులు కార్పెంటర్ శీను, రాజు, రఘు, శశాంక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులు, వృద్ధులతో భిక్షాటన

- భిక్షాటన చేయకుంటే చిత్రహింసలు
- రోజుకు ఒక్కో గ్యాంగ్ రూ.4 నుంచి 7వేల సంపాదన



నవతెలంగాణ-సిటీబ్యూరో

గతంలో నగర శివారులోని పసుమాముల అంటేనే ఉల్కిపడేవారు. దేశంలోని ఇతర రాష్ట్రాలు, జిల్లాలల నుంచి చిన్నారులను తీసుకొచ్చి నగరంలో భిక్షాటన చేస్తున్నారని పలు కేసులో బయటపడిన విషయం తెలిసిందే. ముఠా సభ్యులు నగరశివార్ల నుంచి ఆటోలో చిన్నారులను, మహిళలను, వృద్ధులను తీసుకొచ్చి నగరంలోని వివిధ కూడళ్ల వద్ద విడిచిపెట్టేవారు. భిక్షాటన చేసిన తర్వాత తిరిగి వారిని రాత్రి ఆటోలల్లో తీసుకెళ్లేవారు. అయితే భిక్షాటన చేయని వారిపట్ల ముఠా సభ్యులు కఠినంగా వ్యవహరించేవారు. దాడులు చేసేవారు, చిత్రహింసలకు గురిచేసేవారు. గతంలో నగరంలో చోటుచేసుకున్న ఇలాంటి సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపాయి. ఇదిలాఉండగా 2017, నవంబర్‌లో భారత్‌కు ఇవాంకా ట్రంప్ పర్యటన నేపథ్యంలో నగరంలో భిక్షాటన చేస్తున్నవారిపై దృష్టిసారించిన అధికారులు పలుకూడళ్ల వద్ద భిక్షాటన చేస్తున్న వారందరిని తీసుకెళ్లి పునరావాస కేంద్రాలకు తరలించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నగరంలో భిక్షాటన చేస్తున్న వారిపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు కొందరిపై కేసులు నమోదు చేశారు. మరికొందరిని పునరావాస కేంద్రాలకు తరలించారు. ఆ తర్వాత చేతులు దులుపుకున్నారు.

బెగ్గర్స్ మాఫియాను అరికడ్తామని...

హైదరాబాద్‌లో ఎక్కడా యాచకులు కనిపించకుండా చేయాలన్న లక్ష్యంతోవున్నామని పలుసార్లు అధికారులు ప్రకటించిన విషయం తెలిసిందే. గతంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ దగ్గర బెగ్గర్ ఫ్రీ సొసైటీతోపాటు పాలు ప్రాంతాలల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించిన అధికారులు బిచ్చగాళ్లకు దానం చేయొద్దని, నిజమైన బిచ్చగాళ్లకు పునరావాసం కల్పిస్తామని హామీలనిచ్చారు. బెగ్గర్స్ మాఫియాను అరికడతామని ప్రగల్భాలు పలికారు. ఆ తర్వాత పత్తాలేకుండా పోయారు. అధికారులిచ్చిన మాటలు నీటిబుడగలుగా మారాయి. దాంతో మూడు కమిషనరేట్ల పరిధిలో బెగ్గర్ మాఫియా తిరిగి రెచ్చిపోతుంది.

నెలకు లక్షలల్లో సంపాదన.. ఒక్కో గ్యాంగ్ ది ఒక్కో ఏరియా

నగరంలోని ట్రాఫిక్ జంక్షన్‌ల వద్ద భిక్షాటన చేయిస్తున్న ముఠాలు రోజుకు ఒక్కోగ్యాంగ్ రూ.4 నుంచి 7వేల సంపాదిస్తున్నారని విచారణలో తేలింది. నెలకు దాదాపు రూ.1.5 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు సంపాదిస్తున్నాయి. గత గురువారం నగరంలో భిక్షాటన చేయిస్తున్న ప్రధాన నిందితుడు కర్ణాటక గుల్బర్గాకు చెందిన అనిల్ పవార్‌ను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. చిన్నారులను, దివ్యాంగులను, వృద్ధులను, ఒంటరి మహిళలను ఎంగేజ్ చేసుకుని పలు చౌరస్తాలల్లో భిక్షాటన చేయిస్తున్న నిందితులు రోజుకు వేలల్లో సంపాదిస్తున్నానని విచారణ చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. మరికొన్ని బిచ్చగాళ్ల మాఫియాలు హైదరాబాద్‌తోపాటు సైబరాబాద్, రాచకొండ ట్రై-కమిషనరేట్లలో ట్రాఫిక్ జంక్షన వద్ద సైతం భిక్షాటన చేస్తున్నారని తేలింది. ఒక గ్యాంగ్ ఒక ఏరియాను ఎంచుకుంటే ఆ ఏరియాలోకి మరో గ్యాంగ్ వెళ్లదని తెలిసింది. ఆ ఏరియాను, జంక్షన్‌ను ఆ గ్యాంగ్ స్వాధీనం చేసుకుని భిక్షాటన చేస్తారు. ఇతరులను అక్కడ ఆపరేట్ చేయడానికి అనుమతించరు. సగటున, వారు రోజుకు రూ. 4,000 నుండి రూ. 6,000 వరకు సంపాదిస్తారు. ప్యారడైజ్, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్, మాసబ్ ట్యాంక్, అబిడ్స్ రోడ్, ట్యాంక్ బండ్, కోఠి మహిళా కళాశాల, చాంద్రాయణగుట్ట, దిల్‌సుఖ్‌నగర్, మెహదీపట్నం వంటి జంక్షన్లకు ప్రాధాన్యత ఉంటుంది. ఒకరి ఏరియాకు మరో గ్యాంగ్ వెళ్లదు. ఉదయం 10 గంటలకు ఆటో రిక్షాలల్లో తీసుకొస్తున్న ముఠా సభ్యులు వారిని రోజంతా జంక్షన్ల వద్ద భిక్షాటన చేయిస్తారు. సాయంత్రానికి ఆటో రిక్షాల ద్వారా తిరిగి తీసుకెళున్నారని తెలిసింది.

మరో గ్యాంగ్ ప్రధాన నిందితుడి అరెస్టు

నగరంలో చిన్నపిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళ లతో భిక్షాటన చేస్తున్న అనిల్ పవార్‌ను పోలీసులు అరెస్టు చేయడం తో నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ సంఘట మర్చిపోక ముందే మరో సంఘటన ఆందోళన కలిగిస్తోంది. భిక్షాటన చేయడా నికి పార్ట్‌టైంలో చేస్తే 50, ఫుల్ టైం చేస్తే 100 రూపాయలు ఇస్తానని బస్తీ పిల్లలనే టార్గెట్ చేస్తూ భిక్షాటన చేయిస్తున్న సంఘటన ఫిల్మ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఫిలింనగర్ బసవతారక నగర్‌లో నివాసం ఉండే సూర్య ప్రకాష్ మద్యం, గంజాయితోపాటు ఇతర చెడు అలవాట్లకు బానిసయ్యాడు. డబ్బు కోసం స్థానికంగా నివాసముండే చిన్నారులను టార్గెట్ చేశాడు. మైనర్లచే పలు చౌరస్తాలల్లో భిక్షాటన చేయిస్తున్నాడు. సమాచారం అందుకున్న వెస్ట్ జోన్ టాస్క్ ఫోర్స్, జూబ్లీహిల్స్ పోలీసులు ప్రధాన నిందితుడు సూర్యప్రకాష్‌ను అరెస్టు చేశారు.

అభివృద్ధే మా విధానం : మంత్రి సబితా

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేదల సంక్షేమం తమ ధ్యేయమని, అభివద్ధి మా విధానమని భావించి పనిచేస్తున్నామని రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివద్ధికి సీఎం కేసీఆర్, పట్టణాభివద్ధి శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో కోట్లాది రూపాయల నిధులతో అభివద్ధి పనులు జరుగుతున్నాయని మంత్రి తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో అభివద్ధికి బాటలు వేస్తూ 28,29వ డివిజన్లలో రూ. 2 కోట్ల 72 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో చేపట్టనున్న పలు అభివద్ధి కార్యక్రమాలకు స్థానిక కార్పొరేటర్లు సూర్ణగంటి అర్జున్,పెద్దబావి శోభ ఆనంద్ రెడ్డలతో కలిసి మంత్రి సబితా ఇంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో మహేశ్వరం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్‌ను ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతామన్నారు. పట్టణ ప్రగతిలో భాగంగా పట్టణాలు ఆదర్శంగా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.సీఎం కేసీఆర్ మహేశ్వరం పర్యటనలో విడుదల చేసిన రూ.150 కోట్లతో రెండు కార్పొరేషన్లలో, మున్సిపాల్టీలలో వివిధ అభివద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ట్రంక్ లైన్లు,నాలాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. నాలాల అభివద్ధికి రూ.110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో అభివద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా చేయటానికి రూ.210 కోట్లతో మిషన్ భగీరథ ద్వార నూతన పైపు లైన్,రిజర్వాయర్లు,ట్యాంకుల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బడంగ్ పేట్,మీర్ పేట్,జల్ పల్లి,తుక్కుగూడల పరిధిలోని 11 చెరువులలో రూ.47 కోట్లతో అభివద్ధి, సుందరికరణ పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. 29వ డివిజన్‌లో రూ.22లక్షల రూపాయల నిధులతో సీత మెడోస్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.12లక్షల రూపాయల నిధులతో సీత మెడోస్, వెంకటాద్రి నివాస్ గాంధీనగర్‌లో సీసీ రోడ్లు నిర్మాణం, డ్రయినేజీ,28వ డివిజన్ లో రూ. 20లక్షలతో మారుతి నగర్ కాలనీలో పైప్ డ్రైన్ రూ.16 లక్షల నిధులతో వసంత విహార్ కాలనీలో పైపు డ్రైవ్, రూ.30లక్షల నిధులతో వసంత విహార కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.30 లక్షల నిధులతో జనప్రియ కాలనీ నుంచి ఆర్ఎంఆర్ కాలనీ వరకు సీసీ రోడ్ల నిర్మాణం, రూ.6లక్షల నిధులతో లిబ్రా కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.20లక్షల నిధులతో మారుతీ నగర్ కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.10 లక్షల నిధులతో గాంధీనగర్ ప్రధాన రహదారి నుంచి శ్రీ మారుతీ నగర్ కాలనీ వరకు సీసీ రోడ్ల నిర్మాణం, 29వ డివిజన్ లో రూ. 12లక్షల 30 వేల నిధులతో గాంధీ నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.11 లక్షల నిధులతో గాంధీనగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.13 లక్షల నిధుల తో గాంధీ నగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం,రూ.10 లక్షల నిధులతో గాంధీనగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం,రూ.9లక్షల 70 వేల నిధులతో గాంధీనగర్ లో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.8 లక్షల 20 వేల నిధులతో సబితా ఇంద్రారెడ్డి కాలనీలో పైప్ డ్రైన్,రూ.16లక్షల 80 వేల నిధులతో పైప్ డ్రైన్, రూ.25లక్షల నిధులతో వెంకటాద్రి నివాస్ కాలనీ లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, డీఈఈ జ్యోతి, నాదర్ గుల్ బ్యాంక్ చైర్మెన్ మర్రి నర్సింహారెడ్డి, స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి, కార్పొరేటర్లు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టులా?'

- ఎస్ఎఫ్ఐ చలో హైదరాబాద్ కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం
- ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థుల అరెస్టు



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రభుత్వ విద్యారంగ సమస్యల పరిష్కారం, సంక్షేమ హాస్టళ్ల సంరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం హైదరాబాద్ నగర కమిటీ అధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలనీ, కోఠి మహిళా విశ్వవిద్యాలయ అభివృద్ధికి 100 కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. నగర ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు స్లోగన్స్ చేస్తూ కలెక్టరేట్‌లోకి దూసుకెళ్లేందుకు ప్రయత్నించగా.. వారిని పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. పోలీసులు దురుసుగా ప్రవర్తించినట్టు నాయకులు ఆరోపించారు. విద్యార్థి నాయకులను పోలీసులు నాంపల్లి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా నగర అధ్యక్షుడు లెనిన్ గువేరా మాట్లాడుతూ విద్యా రంగ సమస్యలు పరిష్కరించమంటే అక్రమ అరెస్టుల చేస్తారా? అని పోలీసులు తీరుపై మండిపడ్డారు. రానున్న రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని, అవసరమైతే ప్రగతి భవన్ ముట్టడిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, మెస్ కాస్మొటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. అద్దె భవనాల్లో నడుస్తున్న వసతి గృహాలు, హాస్టల్స్‌కు స్వంత భవనాలు నిర్మించాలని, మనబడి-మనబస్తీ పథకాన్ని అన్ని పాఠశాలలకు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమేష్, నగర సహాయ కార్యదర్శులు నాగేందర్, శ్రీమాన్, ప్రశాంత్, ఉపాధ్యక్షుడు స్టాలిన్, సునీల్, నాయకులు పవిత్ర, సంధ్య, దాసు, శ్రీరామ్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ఒరవడి

నవతెలంగాణ -నాగోల్

శ్రీ స్వర్ణసీమ మార్కెటింగ్ ప్రయివేటు లిమిటెడ్ ఎంఎం.రెడ్డి, మిర్యాల చంద్రమోహన్ గ్రూప్‌తో కలిసి సోమవారం నాగోల్‌లో ఎలిగెంట్ గ్రూప్ ఎండి కే.శ్రీనివాస్ రెడ్డి నూతన శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల కలలను సాకారం చేసేందుకు అతితక్కువ ధరకు అన్ని రకాల డెవలప్మెంట్ తో వెంచర్లను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. బెంగళూరు హైవే, వరంగల్ హైవేలో ప్రాజెక్టులు రూపొందించామన్నారు. తమ కంపెనీ రియల్ ఎస్టేట్ రంగంలో నూతన పద్ధతులకు నాంది పలకడానికి ముఖ్యకారణం అన్ని హైవేలలో ప్రాజెక్ట్స్ రాబోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మార్కెటింగ్ చేసే వారికి ఇది ఒక గొప్ప అవకాశమని, రియల్ ఎస్టేట్ రంగంలో రాణించాలంటే మీకు శ్రీస్వర్ణసీమ ఒక మంచి మార్గాన్ని చూపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఎండీ శ్రీనివాసరెడ్డి, ఎంఎం. రెడ్డి, మిర్యాల చంద్రమోహన్, కెవియస్ రావు, రాజు, పి.హరికష్ణ, రాష్ట్ర బీసీ నాయకుడు గట్ల రవీంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

కర్మన్ ఘాట్ హనుమాన్ ఆలయ డైరెక్టర్‌గా మేకల యాదగిరి ప్రమాణ స్వీకారం



నవతెలంగాణ - మీర్ పేట్

కర్మన్ ఘాట్ హనుమాన్ టెంపుల్ పాలక మండలి డైరెక్టర్(ధర్మకర్త)గా జిల్లెలగూడ సాయి కప నగర్ కాలనీ చెందిన మేకల యాదగిరి సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్, 7వ డివిజన్ కార్పొరేటర్ సిద్దాల బీరప్ప, బీఆర్ఎస్ మీర్ పేట్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, దోమలపల్లి రాజ్ కుమార్, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గజ్జల అనిల్ కుమార్ తదితరులు మేకల యాదగిరిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



పనులు త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్ నరసింహ గుప్తా

నవతెలంగాణ- చైతన్యపురి

ప్రజలకు అసౌకర్యం కలగకుండా అభివద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలని చైతన్యపురి కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా అన్నారు. డివిజన్‌లోని ఇందిరానగర్ లో కొత్త రోడ్లు వేస్తున్న నేపథ్యంలో వాటర్ లైన్స్ , డ్రైన్ లైన్స్‌లకు ఎలాంటి డ్యామేజ్ కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పనుల్లో రాజీ పడకుండా నాణ్యతను పాటించాలని అధికారులకు సూచించారు. కాలనీ వాసుల సమస్యలపె జీహెచ్ఎంసీ డీఈ నవీన్ కుమార్ ఇతర అధికారులతో పరిశీలించారు.

బాలికపై గంజాయి బ్యాచ్ సామూహిక లైంగికదాడి..?

- కత్తులతో బెదిరించి..
- ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరింపు

నవతెలంగాణ-మీర్‌పేట్

మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఓ బాలికను దాదాపు నలుగురు యువకులు సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. బాధిత బాలిక తమ్ముడు చెప్పిన వివరాల ప్రకారం బాలికను నలుగురు యువకులు బెదిరించి మద్యం సేవించి గంజాయి తాగుతూ లైంగికదాడికి పాల్పడ్డారు. సొంత తమ్ముడిని నలుగురు యువకులు కత్తులతో బెదిరించగా మరో నలుగురు బాలికను ఒక గదిలోకి తీసుకెళ్లి లైంగికదాడికి పాల్పడ్డారు. బయట ఎవరికైనా చెపితే చంపేస్తాం అంటూ బెదిరించారని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. బాధిత బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితులను పట్టుకోవడం కోసం రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ ఎల్బీనగర్ డీసీపీ ఆధ్వర్యంలో 7 బృందాలను ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలిస్తున్నట్టు పోలీసులు చెబుతున్నారు. సదరు బాలికను ఆరోగ్య పరీక్షల నిమిత్తం ఆస్పత్రికి తరలించినట్టు పోలీసులు తెలిపారు.

ప్రజల సమస్యలు పట్టించుకోండి : గ్యార మల్లేష్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవాలని బీఎస్పీ ఇబ్రహీంపట్నం అసెంబ్లీ అధ్యక్షుడు గ్యార మల్లేష్ అన్నారు. సోమవారం అబ్దుల్లాపూర్ మెట్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయానికి వివిధ రెవెన్యూ పనుల మీద వచ్చిన వినియోగదారులకు పౌర సేవలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సమయ పాలన పాటించాలని కోరారు. ప్రభుత్వం అందించే బీసీ బంధు, దళిత బంధు, మైనార్టీ బంధు, గహలక్ష్మీ మొదలు పథకాలకు క్యాస్ట్, ఇన్కమ్ సర్టిఫికెట్లను జత పరుచుట తప్పనిసరిగా ప్రభుత్వం చేయగా, సర్టిఫికెట్ల కోసం వచ్చిన వినియోగదారులు తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరితూ ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అధికారులు ప్రజా ప్రయోజనాల దష్టా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎస్పి నాయకులు చిత్రం కష్ణ ,బంగారు మైసయ్య, చెంచల ధన్ రాజు, చెంచల చిరంజీవి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు



దివ్యాంగుల సేవా ఫౌండేషన్ లోగో ఆవిష్కరణ

నవతెలంగాణ-హాయత్ నగర్

దివ్యంగుల శ్రీ భవాని సేవా ఫౌండేషన్ లోగోను ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, డాక్టర్ నరసింహ యుగేందర్‌లు సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ధనమ్మ, రాములు, డాక్టర్ కందికంటి వెంకన్న, సామాజిక కార్యకర్త శ్రీ భవాని, దివ్యాంగుల సేవా ఫౌండేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ లు పాల్గొన్నారు.

మల్కాజిగిరి బరిలో మర్రి రాజశేఖర్‌రెడ్డి..?

- నేడు అధికారికంగా ప్రకటించే ఛాన్స్..!
- మంత్రి హరీశ్‌రావుపై మైనంపల్లి అనుచిత వ్యాఖ్యలతో ఈ నిర్ణయం..
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రచారం



నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం టికెట్‌ను కంటోన్మెంట్ అసెంబ్లీ, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డికి కేటాయించనున్నట్టు సమాచారం. ఈ విషయాన్ని నేడు బీఆర్ఎస్ అధిష్టానం అధికారికంగా ప్రకటించే చాన్స్ ఉంది. ఇప్పటికే రాజశేఖర్‌రెడ్డికి అధిష్టానం నుంచి సంకేతాలు అందినట్టు సమాచారం. అందుబాటులో ఉండాలని అధిష్టానం చూచించినట్టు సమాచారం. మల్కాజిగిరి సిట్టింగ్ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మంత్రి హరీశ్‌రావుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను అధిష్టానం సీరియస్‌గా తీసుకున్నట్టు తెలుస్తున్నది. మైనంపల్లిపై వేటు వేసి రాజశేఖర్‌రెడ్డిని మల్కాజిగిరి నుంచి బరిలోకి దించుతారంటూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. తనకు మల్కాజిగిరి, తన కుమారుడికి మెదక్ టికెట్లు ఆశించారు మైనంపల్లి. కానీ బీఆర్ఎస్ అధిష్టానం కేవలం మైనంపల్లికి మల్కాజిగిరి టికెట్ కేటాయించి కుమారుడికి ఛాన్స్ ఇవ్వలేదు. తన కుమారుడికి మెదక్ టికెట్ దక్కకపోవడానికి మంత్రి హరీశ్‌రావే కారణమని భావించిన ఎమ్మెల్యే మైనంపల్లి మంత్రి హరీశ్‌రావుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతటితో ఆగకుండా తనకు, తన కుమారుడికి ఇద్దరికీ టికెట్లు రాకపోతే ఇద్దరం స్వతంత్రులుగా పోటీ చేస్తామని కూడా ప్రకటించిన నేపథ్యంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి పేరు అనూహ్యంగా తెరపైకి వచ్చింది. నిజంగానే మైనంపల్లి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే బీఆర్ఎస్‌కు తగిన అభ్యర్థి లేరు. ఇప్పటికిప్పుడు మైనంపల్లిని ఢీ కొట్టే అభ్యర్థిని వెతకడం బీఆర్ఎస్ అధిష్టానానికి సవాలే. స్థానిక నాయకులెవరూ బలంగా లేకపోవడంతోపాటు మర్రి రాజశేఖర్‌రెడ్డికి మల్కాజిగిరితో మంచి సంబంధాలు ఉండటాన్ని పరిగణలోకి తీసుకున్న అధిష్టానం మర్రి వైపు మొగ్గు చూపుతున్నట్టు సమా చారం. దీనికితోడు రాజశేఖర్‌రెడ్డికి కూడా మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో మంచి పరిచయాలు, పేరు ప్రతిష్టలు కూడా ఉన్నాయి. నియోజకవర్గంపై పట్టు ఉండటం కూడా బీఆర్ఎస్‌కు కలిసి వచ్చే అవకాశం ఉంది. రాజశేఖర్‌రెడ్డి గతంలో లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేయడంతో కొంత క్యాడర్ కూడా ఉండే ఉంటుంది. సుపరిచి తుడిగా పేరున్న రాజశేఖం రెడ్డిని బరిలో దించితే గెలుపు సాధ్యమని అధిష్టానం భావిస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. మల్కాజిగిరి బరిలో మైనంపల్లి ఉంటారా..? మర్రి రాజశేఖర్‌రెడ్డి ఉంటారా..? అనే విషయం నేడు తేలనున్నది.

రాజశేఖర్‌రెడ్డి మల్కాజిగిరికి సుపరిచితుడు..

మర్రి రాజశేఖర్‌రెడ్డి మల్కాజిగిరి నియోజకవర్గానికి సుపరిచితుడు. గత లోక్‌సభ ఎన్నికల్లో మల్కాజిగిరి లోక్‌సభ స్థానం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేతిలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పార్టీకే అంటిపెట్టుకుని ఉంటున్న రాజశేఖర్‌రెడ్డి ఇప్పటి వరకు ఒక్క పదవి కూడా లేకున్నా పార్టీ కోసం పని చేస్తూ వచ్చారు. గతంలోనే ఎమ్మెల్సీ ఇస్తున్నారు.. అంటూ ప్రచారం జరిగినా పదవి రాలేదు. రాజశేఖర్‌రెడ్డి మంత్రి కేటీఆర్‌కు సన్నిహితుడు అనే టాక్ కూడా ఉంది. దీనికి తోడు కొద్ది రోజుల క్రితం కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మురణంతో నియోజకవర్గం ఇన్‌చార్జి బాధ్యలను రాజశేఖర్‌రెడ్డికే అప్పగించారు. కంటోన్మెంట్ జీహెచ్ఎంసీలో కలపడంతోపాటు అక్కడి క్యాడర్‌ను ఒక్క తాటిపైకి తీసుకు రావడంలో రాజశేఖర్‌రెడ్డి సక్సెస్ అయ్యా రనే వాదన కూడా ఉంది. మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో పర్యటించకపోయినా, కార్యక్రమాలు చేపట్టాక పోయినా అక్కడక్కడ క్యాడర్ ఉండటం, మామ మంత్రిగా కొనసాగుతుండటం రాజశేఖర్‌రెడ్డికి కలిసొచ్చే అవశాకం కనిపిస్తుంది. మల్కాజిగిరి నుంచి ఎవరు బరిలో ఉంటారనే విషయంపై నేడు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

మద్యం దుకాణాల కేటాయింపు ప్రశాంతం

- హైదరాబాద్ జిల్లాలో 179 షాపులకు.. 7,138 దరఖాస్తులు
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 202 దుకాణాలకు 1,241 దరఖాస్తులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాకు సంబంధించి మద్యం దుకాణాలకు వచ్చిన దరఖా స్తులను లాటరీ ద్వారా ఎంపిక చేశారు. సోమవారం నగరంలోని అంబర్‌పేట ఛే నంబర్‌లోని మహారాణా ప్రతాప్ ఫంక్షన్ ప్యాలెస్‌లో లాటరీ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాకు సంబంధించి 179 మద్యం దుకాణాలకు 7,138 దరఖాస్తులు వచ్చాయి. ఇదిలావుంటే హైదరాబాద్ జిల్లాను రెండు యూనిట్లు అంటే సికింద్రాబాద్ యూనిట్, హైదరాబాద్ యూనిట్‌గా విభజించి లాటరీ విధానంలో దుకాణాలను కేటాయించారు. సికింద్రాబాద్ యూనిట్ డ్రా పరిశ్రమల శాఖ సంచాలకులు కృష్ణ అదిత్య పర్యవేక్షణలో నిర్వహించగా.. హైదరాబాద్ యూనిట్ లక్కీ డ్రా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నేతృత్వంలో నిర్వహించారు. హైదరాబాద్ యూనిట్ పరిధిలో మొత్తం 80 షాపులకు 3,628 దరఖాస్తులు వచ్చాయి. 80 షాపుల్లో ఎస్టీలకు-ఒకటి, ఎస్సీలకు-4, గౌడ్‌లకు-5 షాపులు కేటాయించారు. ఇక సికింద్రాబాద్‌లో మొత్తం 99 మద్యం షాపులకు 1,776 దరఖాస్తులు వచ్చాయి. 99 షాపుల్లో ఎస్సీలకు-7, ఎస్టీలకు ఒకటి, గౌడ్‌లకు-6 దుకాణాలు కేటాయించారు. మొత్తం షాపులకు లాటరీ నిర్వహించి డ్రాలో పేర్లు వచ్చిన వారికి దుకాణాలను కేటాయించారు. లాటరీ మొత్తం పారదర్శకంగా జరిగిందని, ఈసారి మద్యం దుకాణాలను దక్కించుకోవాలని చాలా మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ చెప్పారు. ఈ లాటరీ సుహృద్భావ వాతావరణంలో ప్రశాంతంగా జరిగిందని, దరఖాస్తుదారులు సహాయ సహకారాలు అందించా రన్నారు. షాపులను నెంబర్ల ప్రకారం లాటరీ తీసి కేటాయించామని, ఈ లక్కీ డ్రాలో షాప్ పొందిన వారు 24గంటలలో మొదటి కిస్తీ కట్టాలని కలెక్టర్ తెలిపారు. హైదరాబాద్ ఎక్సైజ్ జిల్లా, సికింద్రాబాద్ ఎక్సైజ్ జిల్లాల పరిధిలోని షాపులను లాటరీ ద్వారా కేటాయించడం పూర్తయిందని కలెక్టర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్, హైదరాబాద్ ఎక్సైజ్ సూపరిటెండెంట్లు పవన్, విజయ్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ముగిసిన నూతన మద్యం పాలసీ ప్రక్రియ

నాగోల్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో మేడ్చల్, మల్కాజిగిరి రెండు ఎక్సైజ్ యూనిట్ లు ఉన్నాయి. మేడ్చల్ యూనిట్‌లో మేడ్చల్, కుత్బుల్లాపూర్, బాలానగర్ మూడు ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్‌లలో ఉన్నాయి. మేడ్చల్ సర్కిల్ 30 దుకాణాలకు గాను 1357 దరఖాస్తులు, బాలనగర్ 2932 దరఖాస్తులు, కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ సర్కిల్ స్టేషన్లో 44 దుకాణాలకు 3230 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం మూడు ఎక్సైజ్ సర్కిల్లో కలిపి 7519 మంది దరఖాస్తులు చేస్తున్నారు. అదేవిధంగా మల్కాజిగిరి ఎక్సైజ్ యూనిట్‌లో ఉప్పల్ సర్కిల్ నుంచి 28 దుకాణాలకు 1828 దరఖాస్తులు, మల్కాజిగిరి ఎక్సైజ్ సర్కిల్‌లో 19 దుకాణాలకు 1205 దరఖాస్తులు, ఘట్కేసర్ సర్కిల్‌లో 41 దుకాణాలు 3689 మంది మద్యం దుకాణాలను దక్కించుకోవడానికి దరఖాస్తు చేసుకున్నారు. గతంలో మేడ్చల్ యూనిట్‌కు 3604 దరఖాస్తులు రాగా ఈ దఫా7519 వచ్చాయి. మల్కాజిగిరి యూనిట్‌లో 2450 కాగా ఈ దఫా 6722 దరఖాస్తులు వచ్చాయి. రెండు యూనిట్లలో కలిపి 202 దుకాణాలకుగాను 14,241 దరఖాస్తులు వచ్చాయి.

నాగోల్ డివిజన్‌లోని అనంతుల రామ్ రెడ్డి గార్డెన్‌లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ కమిషనర్ భారతి హెూలీ కేరిలు పాల్గొని లక్కీ డ్రా ద్వారా దుకాణ దారులను ఎంపిక చేశారు. మేడ్చల్ యూనిట్‌లో జిల్లా కలెక్టర్ అజయ్ కుమార్ డ్రా తీయగా మల్కాజిగిరి యూనిట్‌లో కమిషనర్ భారతి హెూలీకేరి డ్రా తీసి ఎంపిక చేశారు.

ఉదయం 11 గంటలకు ప్రారంభమైన లక్కీ డ్రా ప్రక్రియ సాయంత్రం నాలుగున్నర గంటలకు ముగిసింది నూతనంగా ఎంపికైన దుకాణదారులు మంగళవారం 18 లక్షల రూపాయలు చెల్లించాలని లేనియెడల రద్దు చేయడం జరుగుతందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. నూతనంగా మద్యం పాలసీ ద్వారా ఎంపికైన దుకాణదారులు డిసెంబర్ ఒకటో తేదీ నుండి రెండు సంవత్సరాలపాటు కాలం పరిమితి ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ డేవిడ్ రవి కాంత్ ,మేడ్చల్ ,మల్కాజిగిరి ఎక్సైజ్ సూపర్ ఇండెంట్లు విజయభాస్కర్ గౌడ్, అరుణ్ కుమార్ , ఏ ఈ ఎస్ లు ముకుందరెడ్డి, మాధవయ్యలతో పాటు ఎక్సైజ్ సీఐ లు, ఎస్ ఐ లు సిబ్బరితోపాటు ,తదితరులు పాల్గొన్నారు.




మొటిమలు రాకుండా...



ఏదొక సందర్భంలో మొహంపై మొటిమలు గమనిస్తూనే ఉంటాం. అవి సర్వసాధారణం. అయితే వస్తూనే ఉంటాయిలే అని వాటిని అలాగే వదిలేస్తే చర్మం పాడైపోతుంది. అందుకే వాటిని నివారించేందుకు కొన్ని చిట్కాలు పాటిస్తేసరి...

- వెల్లుల్లిలో ఎన్నో యాంటీబ్యాక్టీరియల్ గుణాలున్నాయి. అందుకే ఇది మొటిమలను తగ్గించేందుకు చక్కగా తోడ్పడుతుంది. మొటిమలపై చిన్న వెల్లుల్లి ముక్కతో రుద్దండి. ఇలా చేస్తే చాలా తొందరగా తగ్గుతాయి.
- యాపిల్ సైడర్ వెనిగర్ యాంటీ సెప్టిక్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటుంది. వివిధ చర్మ సమస్యలను దూరం చేసేందుకు దీన్ని ఉపయోగించవచ్చు. ముఖ్యంగా మొటిమలు తగ్గించేందుకు కొద్దిగా దూదిని తీసుకొని దాన్ని ఈ వెనిగర్‌లో ముంచి మొటిమలు ఉన్న ప్రదేశంలో రాయడం వల్ల అవి తగ్గుముఖం పడతాయి.
- తేనెలో కూడా యాంటీసెప్టిక్ గుణాలుంటాయి. ఇది మొటిమలను తగ్గించి చర్మానికి తేమను అందిస్తుంది. దాల్చిన చెక్క కూడా మొటిమలను తగ్గించేందుకు తోడ్పడుతుంది. ఈ రెండింటినీ కలిపి మొటిమలు ఉన్న ప్రదేశంలో రుద్దడం వల్ల మొటిమలు తగ్గుముఖం పడతాయి.
- మౌత్‌వాష్ నోటిని చక్కగా శుభ్రం చేసి బ్యాక్టీరియాను దూరంగా ఉంచడమే కాదు.. మొటిమలను తగ్గించేందుకు కూడా ఉపయోగపడుతుంది. రాత్రి సమయంలో ఒక చుక్క మౌత్ వాష్‌ని మొటిమలపై వేసి కాస్త రుద్ది పడుకోండి. ఉదయానికి అది పూర్తిగా తగ్గిపోతుంది.
- టూత్‌పేస్ట్‌కు కూడా మొటిమలను తగ్గించగలిగే లక్షణం వుంది. రోజులో కనీసం రెండుమూడుసార్లు దీన్ని మొటిమలపై రాసి చూడండి.

సముద్రం ఆమెను పిలుస్తూనే ఉంది





డాక్టర్ జెబా మూపెన్... స్కూబా డైవింగ్... ఫ్రీడైవింగ్ ఆమె జీవిత గమనాన్నే మార్చివేసింది. అది ఆమె మానసిక ఆరోగ్యానికి ఎంతగానో తోడ్పడింది. ఆమె సాధించిన విజయాలతో ప్రజల దృష్టిని ఆకర్షించింది. ఫ్రీడైవింగ్‌లో నేషనల్ రికార్డ్ హోల్డర్ అయిన ఆమె సముద్రంతో ప్రేమలో పడింది. సొరచేపలతో కలిసి ఈత కొట్టింది. వాస్తవానికి ఓ వైద్యురాలిగా ఉన్న ఆమెకు సముద్రపు అద్భుతాలను అన్వేషించాలనే ఆలోచన ఎలా వచ్చిందో మనమూ తెలుసుకుందాం...

17 ఏండ్లు ఉన్నప్పుడు డాక్టర్ జెబా మూపెన్ యూఏఇలో స్కూబా డైవింగ్ సర్టిఫికేషన్ కోసం శిక్షణ తీసుకోవాలని నిర్ణయించు కుంది. ఇది తన జీవిత గమనాన్ని శాశ్వతంగా మారుస్తుందని అప్పుడు ఆమె అస్సలు ఊహించలేదు. అయితే ఆ మార్పు వెంటనే జరగలేదు. ఎనిమిదేండ్ల తర్వాత 25 ఏండ్ల వయసులో కుటుంబ సెలవుల కోసం మాల్దీవులకు వెళ్లినప్పుడు మూపెన్ తన కోరికను ఆచరణలో పెట్టింది. "అప్పుడు నేను ఒక విచిత్రమైన ప్రదేశంలో ఉన్నాను. నాకేం కావాలో గుర్తించాను. నేను నా కోసం సృష్టించుకున్న ప్రపంచంలోకి వెళ్ళేందుకు ఎక్కువ భాగం గడిపాను. ఆ సమయంలో నేను నా మానసిక ఆరోగ్యంతో చాలా పోరాడుతున్నాను. అప్పుడే నేను అనుకున్నాను, నా దగ్గర సర్టిఫికేషన్ ఉంది, దాన్ని ఎందుకు ఉపయోగించకూడదు అని?" అంటూ ఆమె గుర్తు చేసుకుంది.

వైద్యం నుండి సముద్రంలోకి

అప్పుడు మూపెన్ నీటిని కౌగిలించుకుంది. అది ఆమెకు బాగా నచ్చింది. అప్పటి నుంచి మూపెన్ వెనక్కి తిరిగి చూడలేదు. సముద్రం ఆమెను పిలుస్తూనే ఉంది. ఆ పిలుపును ఆమె వినడం కొనసాగించింది. రెండేండ్ల కిందట ఆమె ఫ్రీడైవింగ్ క్రీడలోకి కూడా ప్రవేశించింది. ఇటీవల ఆమె దుబాయ్‌లో జరిగిన అప్నియా పైరేట్స్ AIDA కప్ 2023 ఫ్రీడైవింగ్ ఛాంపియన్‌షిప్‌లో జాతీయ రికార్డును బద్దలు కొట్టింది. ఒక నిమిషం పది సెకన్లలో 30-మీటర్ల విభాగాన్ని పూర్తి చేసింది. యూఏఇ ప్రధాన కార్యాలయం లో అసిస్టెంట్ డీఎం హెల్త్‌కేర్ వ్యవస్థాపకుడు, ఛైర్మన్ అయిన ఆజాద్ మూపెన్ చిన్న కుమార్తె డాక్టర్ జెబా మూపెన్. దాదాపు 40 ఏండ్ల కిందట తన కుటుంబంగా మారిన యూఏఇలో పుట్టిన మూపెన్ చాలా దేశాల్లో పెరిగింది. విదేశాల్లో ప్రవాస జీవితాన్ని గడుపుతూ వేసవికాలంలో మాత్రం కేరళలో గడిపేది. అది ఆమె సొంత రాష్ట్రం. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత ఆమె పెన్సిల్వేనియా విశ్వ విద్యాలయంలో ప్రీ-మెడికల్ చదువుల కోసం యునైటెడ్ స్టేట్స్ వెళ్ళింది. తర్వాత మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ నుండి బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్, బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ పూర్తి చేయడానికి భారతదేశానికి వచ్చింది.

సేవ చేయాలని...

'మా నాన్న నాకు గొప్ప స్ఫూర్తి. ప్రజలకు సేవ చేసే ఆయన్ని చూస్తూ పెరిగిన నేను డాక్టర్ కావాలనుకున్నాను' అంటుంది మూపెన్. వైద్య విద్య పూర్తి చేసి డాక్టర్‌గా ఉన్నప్పటికీ అది తనకు సరైనది కాదని ఆమె గ్రహించింది. ఏడాది పాటు ప్రాక్టీస్ చేసి తర్వాత తండ్రితో పాటు వ్యాపారంలో చేరింది. ఈ సమయంలోనే ప్రజలకు సహాయం చేయాలని నిర్ణయించు కుంది. ఆస్టర్ వాలంటీర్స్ ప్రోగ్రామ్ అని పిలువబడే ఆస్టర్ గ్రూప్ వారి సీఎస్ఆర్ ప్రారంభించే బాధ్యతను స్వీకరించింది. దాని ఆధ్వర్యంలో జీవితంపై అవగాహన, శిక్షణ, ఉచిత శస్త్రచికిత్సలు, వైద్య శిబిరాలు, క్లినికల్ ఇన్వెస్టిగేషన్, వికలాంగులకు సేవా కార్య క్రమాలు చేసేవారు. ఇవన్నీ లక్షల మంది ప్రజలను ప్రభావితం చేశాయి. అయితే కార్పొరేట్ వ్యాపారం కూడా ఆమెకు నచ్చక ఏడాది కిందట అందులో నుండి బయటకు వచ్చేసింది. తనకు నచ్చిన పని చేయాలని నిర్ణయించుకుంది.



సొరచేపలతో ఈత కొట్టడం

స్కూబా డైవింగ్‌పై ఆమెకున్న ఆసక్తితో దాన్ని కొన సాగించింది. ఎందుకంటే ఆమె ప్రతి రెండేండ్లకు ఒకసారి మాల్దీవులను సందర్శించేది. ఇతర ప్రాంతాలకు వెళ్లినప్పుడు కూడా డైవింగ్ చేసే అవకాశాల కోసం చూసింది. సముద్రపు అద్భుతాలు ఆమెను ఎంతగానో ఆకర్షిం చాయి. అతి తక్కువ కాలంలోనే రెస్క్యూ డైవింగ్‌లో కూడా సర్టి ఫికేషన్ పొందింది. దీంతో ఆమె సముద్రంలో పడిన ప్రజలను రక్షించగలదు. డైవ్ మాస్టర్‌గా కూడా ఆమె తన పేరును నమోదు చేసుకుంది. ఇది ఆమెకు గొప్ప అనుభవం. సమూహాలకు నాయకత్వం వహిం చడం, ప్రజలను సముద్రా నికి పరిచయం చేయడం, నీటిలో వారిని సౌకర్యవంతంగా చేయ డం నేర్చుకుంది. షార్క్‌లతో ఫ్రీ డైవింగ్‌లో అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఓషన్ రామ్‌సేతో కలిసి డైవింగ్ చేసిన ఘనతను కూడా ఆమె సాధిం చింది. "నేను టైగర్‌షార్క్‌లు ఉన్న నీటిలోకి దిగడానికి భయపడ్డాను. కానీ ఇది నా ప్రయాణంలో ఒక భాగం కావాలని నాకు తెలుసు. కాబట్టి ధైర్యం చేశాను" అని రామ్‌సే బృందంతో ఒక వారం గడిపిన ఆమె గుర్తు చేసుకుంది.



మనసారా ఆస్వాదిస్తాం

ఈ అనుభవం ఆమెలో షార్క్‌లపై మరింత పరిశోధన చేయడానికి, సముద్ర పర్యావరణ వ్యవస్థలను ఆరోగ్యంగా ఉంచడంలో వాటి పాత్రను మరింతగా పరిశోధించడానికి ప్రేరేపించింది. మనుషుల వల్ల షార్క్‌లు దాదాపు అంతరించిపోయాయి. ప్రజలు ఎక్కువగా ఇష్టపడేవాటిని రక్షిస్తా రని ఆమె అర్థం చేసుకుంది. కాబట్టి ప్రజలు సముద్రం పట్ల ప్రేమలో పడేలా చేయగలిగితే, సముద్ర జీవుల పరిరక్షణ గురించి అవగాహన పెంచుకోవడంలో ఉపయోగపడుతుందని ఆమె భావించింది. ఈ డైవింగ్ ప్రయాణంలో ఆమె అతిపెద్ద ప్రేరణ ఆమె స్నేహితుడు అనూప్. ఇతను అవార్డు గెలుచుకున్న సినిమాటోగ్రాఫర్, డైవర్. "నేను డైవ్ మాస్టర్ ట్రైనింగ్ కోర్సు పూర్తి చేసిన తర్వాత అనూప్‌తో పాటు సముద్రంతో ప్రయాణించాలని ఆసక్తి పెంచుకుని నీరంటే భయపడే వ్యక్తులను సముద్రంలోకి తీసుకెళ్లడం ప్రారంభించాను. మా సంస్థ ఆధ్వర్యంలో వన్ ఓషన్ వన్ లవ్‌తో మాల్దీవులకు పర్యటనలను నిర్వహిస్తాం. సముద్రంతో ప్రేమలో పడేవారి ప్రయాణాన్ని మనసారా ఆస్వాదిస్తాం" అని ఆమె చెప్పింది.

లోతులను సవాలు చేస్తోంది

రెండేండ్ల కిందట మూపెన్ అనుకోకుండా ఫ్రీడైవింగ్‌కు వెళ్లింది. సొరచేపలు, ఇతర సముద్ర జీవులకు దగ్గరగా ఉండగలిగింది. వివాహ కానుకగా ఆమెకు ఒక జత ఫ్రీడైవింగ్ రెక్కలు బహుమతిగా వచ్చాయి. కానీ వాటిని చాలా రోజులు ఆమె ఉపయోగించలేదు. ఎలాగైనా వాటిని ఉపయోగించాలని నిర్ణయించుకుంది. ఫ్రీడైవింగ్‌లో సర్టిఫికేషన్ కోర్సు చేసింది. చివరకు తన ముప్పై ఏండ్ల వయసులో తాను ఇష్టపడే క్రీడను కనుగొంది. అప్నియా పైరేట్స్ ఏఐడీఏ కప్ 2023 ప్రకటించినప్పుడు ఆమె ఏడాదిన్నర పాటు ఫ్రీడైవింగ్‌లో శిక్షణ పొందింది. ఇటీవలే ఆమే ఏఐడీఏ4 సర్టిఫికేషన్‌ను పూర్తి చేసింది.

తన అనుభవం నుండి...

2017లో ఆమె మానసిక ఆరోగ్యంతో పోరాడుతున్నప్పుడు "నా శరీరం నన్ను హెచ్చరించడానికి ప్రయత్నించింది. కానీ నేను దానిని పట్టించుకోలేదు. దాంతో నేను తీవ్రమైన సోరియాసిస్, సోరియాటిక్ ఆర్థరైటిస్‌కు గురయ్యాను. ఈ వ్యాధి నన్ను మేల్కొలిపింది" ఆమె చెప్పింది. వ్యాధి నివారణకు ఆమె సంప్రదాయ మార్గంలో వెళ్లాలని నిర్ణయించుకుంది. కేరళలోని కోటక్కల్ ఆర్య వైద్యశాలలో ఆయుర్వేద చికిత్స తీసుకుంది. "ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ పికె వారియర్ మాట్లాడుతూ 'మీకు ఇక్కడ మేము చేసే చికిత్స 20 శాతం మాత్రమే. మిగిలిన 80శాతం మీ చేతుల్లోనే ఉన్నది' అన్నారు. ఆ రోజు నుండి నేను చాలా నిబద్ధతతో ఉన్నాను. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండేందుకు ప్రయత్నించాను" ఆమె చెప్పింది. ఈ అనుభవమే వెల్త్ పుట్టుకకు దారితీసింది. ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ ద్వారా యూఏఇలోని ఇంటిగ్రేటివ్ మెడిసిన్ హబ్‌లో ఆరోగ్యకరమైన జీవితాలను గడపడానికి ప్రజలను ప్రోత్సహిస్తుంది. దీర్ఘకాలిక జీవనశైలి వ్యాధులను తగ్గించడానికి, వంశపారంపర్య బాధలను నిరోధించడానికి ఇది పని చేస్తుంది.

రాజ్యాంగ సంక్షోభం ముంగిట మణిపూర్?

(మొదటి పేజీ తరువాయి)



ముందుగా నోటిఫికేషన్ జారీ చేయాల్సి వుంటుంది. గవర్నర్ కార్యాలయం అటువంటి నోటిఫికేషన్ ఏదీ ఇప్పటివరకు జారీ చేయలేదని అధికారులు చెప్పారు. ఈ నెల ఆరంభంలో కేబినెట్ సమావేశమైనప్పుడు 21వ తేదీ నుంచి 12వ మణిపూర్ అసెంబ్లీ నాలుగో సెషన్ సమావేశాలు జరపాల్సిందిగా సిఫార్సు చేసింది. ఈ మేరకు ఆగస్టు 4న అధికారిక ప్రకటన వెలువడింది. మార్చిలో అసెంబ్లీ సమావేశాలు జరిగాయి. ఆ తర్వాత అసెంబ్లీ నిరవధికంగా వాయిదా పడింది. తదుపరి సమావేశాలు సెప్టెంబరు 2లోగా జరగాల్సి వుంది. లేనిపక్షంలో రాజ్యాంగ సంక్షోభం తప్పదని మరో అధికారి వ్యాఖ్యానించారు. ఈలోగా మే నుంచి హింస చెలరేగింది.

సుప్రీంకోర్టుకు 3 నివేదికలు అందజేసిన గీతామిట్టల్ కమిటీ

ఘర్షణలు, హింస, కాల్పులు, గృహ దహనాల్లో ధ్వంసమైన వేలాది కీలక పత్రాలను తిరిగి రూపొందించి బాధితులకు సాధ్యమైనంత త్వరగా అందచేయాలని గీతామిట్టల్ కమిటీ సూచించింది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు మూడు నివేదికలను అందచేసింది. మణిపూర్ ప్రజలకు చట్టబద్ధ పాలన పట్ల తిరిగి విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు అవసరమైన సూచనలు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ ఈ కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కీలక పత్రాల పునర్నిర్మాణ బాధ్యతలను చేపట్టేందుకు నోడల్ అధికారిని నియమించాలని కమిటీ సూచించిందని నివేదికలను పరిశీలించిన తర్వాత చంద్రచూడ్ తెలిపారు. మణిపూర్ బాధిత నష్టపరిహార పథకం (ఎంవిసిఎస్)కి సంబంధించి కమిటీ రెండో నివేదికను అందజేసింది. ఆ పథకాన్ని ఇంకా గణనీయమైన రీతిలో మెరుగుపరచాల్సి వుందని కమిటీ అభిప్రాయపడిందని చంద్రచూడ్ చెప్పారు. బాధితులు మరో సంక్షేమ పథకంలో ప్రయోజనం పొందుతున్నట్లైతే వారు ఎంవిసిఎస్ కింద ప్రయోజనాలకు అర్హులు కాకపోవడాన్ని కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఇతర రాష్ట్రాల్లో ఇలాంటి పరిమితులు, నిషేధం లేవని కోర్టు పేర్కొంది. ఇతర రాష్ట్రాల్లో, బాధితుడు మరే ఇతర పథకం కిందైనా ప్రయోజనం పొందుతున్నట్లైతే, ఈ పథకం కింద నష్టపరిహారాన్ని నిర్ణయించేటప్పుడు దాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటారని చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. దీనిపై విచారణను కోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది.

సీట్ల కోసం కుమ్ములాటలు

(మొదటి పేజీ తరువాయి)

వలసలు మరింత పెరిగే అవకాశముంది. అయితే, ఇతర పార్టీల్లో టికెట్ దక్కక అసంతృప్తితో ఉన్న నేతలకు గాలం వేసి తమ అభ్యర్థులుగా ప్రకటించుకోవాలనే కొండంత ఆశతో బీజేపీ ఉంది. ఆచరణలో అదీ సాధ్యమయ్యేటట్టు కనిపించడం లేదు.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఎంపీ ధర్మపురి అర్వింద్, పలువురు ముఖ్య నేతల మధ్య తగాదాలు తారాస్థాయికి చేరాయి. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ధర్నాకు దిగే దాకా పరిస్థితి వచ్చింది. బండి సంజయ్ అధ్యక్ష పదవి నుంచి దిగిపోయాక అర్వింద్ తమను టార్గెట్ చేసి మరీ వేధిస్తున్నారని ఆ జిల్లాలోని పలువురు నేతలు వాపోతున్నారు. ఈ పంచాయతీలో కరవమంటే కప్పకు కోపం.. విడవమంటే కప్పకు కోపం అన్న చందంలా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పరిస్థితి తయారైంది. ఈ గొడవకు కారణం ఆర్మూర్ నుంచి అర్వింద్ ఎమ్మెల్యేగా పోటీచేయాలనే నిర్ణయానికి రావడమే. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బీజేపీ నాయకులు రమేశ్ రాథోడ్, సోయం బాపూరావు గ్రూపులుగా విడిపోయి ఆధిపత్యం కోసం వెంపర్లాడుతున్న పరిస్థితి నెలకొంది. మహేశ్వర్‌రెడ్డి చేరికను బాపూరావు గ్రూపు అస్సలు జీర్ణించుకోలేకపోతున్నది. బీజేపీ సృష్టించిన వాట్సాప్ యూనివర్సిటీ బృందాలే రెండుగా చీలిపోయి ఆ ఇద్దరు నేతలపై విద్వేష పోస్టులు పెట్టేదాకా పరిస్థితి వెళ్లింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో జితేందర్‌రెడ్డి, డీకే అరుణ మధ్య ఆధిపత్యపోరు రగులుతున్నది. వేములవాడ టికెట్ తుల ఉమకు ఇవ్వాలని ఈటల పట్టుబడుతుండగా...అక్కడ పోటీ చేసేందుకు బండి వేగంగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ విషయంలో ఈటల, బండి మధ్య మొదలైన వైరం ఇంకా కొనసాగుతున్న విషయం విదితమే. వరంగల్ జిల్లాలోనూ నేతల మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతున్నది. ఇలా అన్ని జిల్లాల్లో అంతర్గత పంచాయతీలు తీవ్ర స్థాయికి చేరుకున్నట్టు తెలుస్తున్నది.

పట్నంలోనూ పంచాయితీ

జీహెచ్ఎంసీ ఎన్నికల్లో హైదరాబాద్‌లో బీజేపీ కాస్త బలంగా ఉన్నట్టు కనిపించింది. కానీ, ఆ తర్వాత అంతా ఉల్టాపల్టా అయింది. ఆ పార్టీలో 'పట్నం' రాజకీయమంతా మూడు గ్రూపులు..ఆరు తగాదాలన్నట్టు తయారైంది. గత ముందస్తు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నుంచి రాజాసింగ్ మాత్రమే గెలిచారు. ఆ తర్వాత పార్టీ సీనియర్లతో ఆయనకు అస్సలే పడకపోవడం, తరుచూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, నియోజకవర్గంలో గ్రూపు తగాదాలు రచ్చకెక్కిన విషయం విదితమే. ఇప్పుడు ఆయనకే టికెట్ నిరాకరించే పరిస్థితి తలెత్తింది. ఆ నియోజకవర్గంలో రాజాసింగ్-విక్రమ్‌గౌడ్ గ్రూపుల మధ్య ఆధిపత్యపోరు పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా ఉంది. దీంతో రాజాసింగ్ బీజేపీని వీడి టీఆర్ఎస్‌లో చేరబోతున్నారనే ప్రచారం కూడా జరుగుతున్నది. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని స్థానాలనూ గెలిచిన బీజేపీ ఇప్పుడు అక్కడ ముఠా తగాదాలతో అల్లాడిపోతున్నది. అక్కడ గతంలో పోటీ చేసిన పార్టీ సీనియర్ నేత పేరాల శేఖర్‌రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు వంగా మధుసూదన్‌రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి ఎవరికి వారే టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో పార్టీ శ్రేణులు ఎవరివెనకాల వెళ్లాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నాయి. మల్కాజిగిరి నియోజకవర్గంలోనూ ఇదే పరిస్థితి. టికెట్‌ను ఆశిస్తున్న వారిలో మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, బీజేవైఎమ్ జాతీయ నాయకుడు సాయిప్రసాద్ ఉన్నారు. అక్కడా ఆధిపత్య పోరు నడుస్తున్నది. ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఆగస్టు 15 సాక్షిగా బీజేపీ కార్యకర్తలు రెండు గ్రూపులుగా విడిపోయి బాహాబాహికి దిగారు. రామచంద్రారెడ్డి అభ్యర్థిత్వాన్ని స్థానిక నేతలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలో లక్ష్మణ్ బరిలోకి దిగకుంటే... గుండగోని భరత్‌గౌడ్, పార్థసారథి, దత్తాత్రేయ కూతురు విజయతో పాటు ఇద్దరు కార్పొరేటర్లు కూడా టికెట్‌ను ఆశిస్తున్నారు. వీరంతా ఎవరికివారే హైలెట్ కావడానికి ప్రయత్నిస్తూ గ్రూపుల పోరుకు మరింత ఆజ్యం పోస్తున్నారు. కేసీఆర్‌కు వ్యతిరేకంగా పోరాడాలని బీజేపీలో చేరిన నేతలంతా ఇప్పుడు ఆ పార్టీలోని పరిస్థితులను చూసి ఇక్కడ తమ లక్ష్యం నెరవేరదనే భావనకు వచ్చారు. ఈ నేపథ్యంలోనే పలువురు కీలక నేతలు కమలం గూటిని వీడేందుకు కాంగ్రెస్, తదితర పార్టీలతో చర్చలు జరుపుతున్నట్టు తెలిసింది. వారిని బుజ్జగించేందుకు జాతీయ నాయకత్వం శతవిధాలా ప్రయత్నిస్తున్నది.

బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు వీరే

18 మంది నేతలను బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్లుగా నియమించినట్టు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఆ పార్టీ కార్యాలయం ఆఫీస్ సెక్రటరీ బి.ఉమాశంకర్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ 18 మందిలో మాజీ మంత్రులు పి.చంద్రశేఖర్, మర్రి శశిధర్‌రెడ్డి, మాజీ ఎంపీలు రవీంద్రనాయక్, బూర నర్సయ్యగౌడ్, కొండా విశ్వేశ్వరరెడ్డి, రమేశ్ రాథోడ్, చాడా సురేశ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు టి.రాజేశ్వర రావు, వి.జైపాల్, వి.శ్రీరాములు, జి.రామకృష్ణారెడ్డి, బొడిగె శోభ, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, ఎ.మహేశ్వర్‌రెడ్డి, జయసుధ, ఆకుల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ కె.దిలీప్‌కుమార్ ఉన్నారు.

నిర్మాణాత్మక చర్యలు లేవు

న్యూఢిల్లీ : మణిపూర్‌లో హింసను అరికట్టేందుకు నిర్మాణాత్మక చర్యలు లేవని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు ప్రణాళిక చేయలేదని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు. నలుగురు సభ్యులతో కూడిన సీపీఐ(ఎం) బృందం మూడు రోజుల మణిపూర్ పర్యటన ఆదివారం ముగిసింది. ఈ బృందానికి నేతృత్వం వహించిన సీతారాం ఏచూరి సీపీఐ(ఎం) కేంద్ర కార్యాలయం (ఏకేజీ భవన్)లో మీడియాతో మాట్లాడారు. మణిపూర్‌లో పరిస్థితి చాలా దుర్భరంగా ఉందన్నారు. హింస కొనసాగుతున్నదని, అయితే ఈ విపత్కర పరిస్థితిని అధిగమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయడంలేదని విమర్శించారు. తాము అక్కడ ఉన్నప్పుడే మరో దాడి జరిగిందనీ, మరో ముగ్గురు వ్యక్తులు చనిపోయారని తెలిపారు. సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చామన్నారు.

రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్కరించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలను ప్రారంభించాలనీ, చర్చలొక్కటే మణిపూర్ సమస్యకు పరిష్కార మార్గమని స్పష్టంచేశారు. సంప్రదింపుల ప్రక్రియ నిర్వహించేందుకు అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. అలాగే అన్ని వర్గాల ప్రజల ప్రతినిధులతోనూ చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. అప్పుడే ఒక అవగాహనకు రావచ్చని తెలిపారు. అక్కడి ఘటనలు అమానవీయంగా ఉన్నాయని, కొన్నింటిని చూడలేని పరిస్థితి అని చెప్పారు. మణిపూర్ గవర్నర్‌తో భేటీ అయ్యామనీ, అలాగే పది లౌకిక ప్రతిపక్ష పార్టీల నేతలను కలిశామని తెలిపారు. వారితో చర్చించామని పేర్కొన్నారు. వివిధ వర్గాల పౌర సమాజ ఉద్యమ నేతలను కలిశామని, రెండు వర్గాల బాధితులుండే సహాయక శిబిరాలను సందర్శించామని తెలిపారు. మణిపూర్ పర్యటనపై రిపోర్టు తయారు చేసి, భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

జాబిల్లికి ఆవలవైపు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రయాన్-3ని పంపించారు. ల్యాండర్‌లోని ఎల్‌హెచ్‌డీఏసీ (ల్యాండర్ హజార్డ్ డిటెక్షన్ అండ్ అవాయిడెన్స్ కెమెరా) ఈ నెల 19న ఈ చిత్రాలను తీసింది. "పెద్ద పెద్ద బండరాళ్లు లేదా లోతైన గోతులు లేకుండా చంద్రయాన్ సురక్షితంగా ల్యాండ్ అయ్యే ప్రాంతాన్ని గుర్తించడంలో ఈ కెమెరా సాయపడుతుంది." అని ఇస్రో సామాజిక వేదిక ఎక్స్‌లో పోస్ట్ చేసింది. ఆదివారం చంద్రుని ఉపరితలంపై కుప్పకూలిన రష్యా లూనార్ మిషన్ లూనా-25 కూడా చంద్రుని ఆవల వైపు భాగానికి సంబంధించిన చిత్రాలను పంపింది. ఈ నెల 5, 15, 17 తేదీల్లో చంద్రయాన్-3 పంపిన మూడు వీడియోలను ఇస్రో ఇప్పటికే విడుదల చేసింది.

స్వాగతం మిత్రమా !

చంద్రయాన్-2 ఆర్బిటర్, చంద్రయాన్-3 లూనార్ మాడ్యూల్ మధ్య పరస్పర కమ్యూనికేషన్ ఏర్పడిందని ఇస్రో సోమవారం ప్రకటించింది. "వెల్‌కమ్ బడ్డీ !" (స్వాగతం మిత్రమా !) అంటూ చంద్రయాన్-2 ఆర్బిటర్, చంద్రయాన్-3 ల్యాండర్ మాడ్యూల్‌ను పలకరించి, స్వాగతం చెప్పింది. ల్యాండర్ మాడ్యూల్‌ను చేరడానికి ఇప్పుడు మిషన్ ఆపరేషన్స్ కాంప్లెక్స్ (ఎంఓఎక్స్)కు అనేక మార్గాలు వున్నాయని ఇస్రో పేర్కొంది.

బుధవారం సాయంత్రం 6.04 గంటలకు చంద్రుని ఉపరితలంపై ల్యాండర్ దిగుతుందని భావిస్తున్నట్లు ఇస్రో ప్రకటించిన సంగతి తెలిసిందే. బెంగళూరులోని ఇస్రో టెలిమెట్రీ, ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్‌లో మాక్స్ విభాగం వుంది. 5.20 గంటల నుంచి ల్యాండింగ్ ప్రక్రియ ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమవుతుందని ఇస్రో తెలిపింది.

ఉదయపూర్‌లో 9వ కామన్‌వెల్త్ పార్లమెంటరీ సమావేశాలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

9వ కామన్ వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ సమావేశాలు సోమవారం నుంచి 23 తేదీ వరకు రాజస్థాన్‌లోని ఉదయపూర్ నగరంలో జరుగుతున్నాయి. ఈ సమావేశాలకు దేశంలోని అన్ని రాష్ట్రాల శాసనమండలి ఛైర్మెన్లు, డిప్యూటీ ఛైర్మెన్లు, శాసన సభ స్పీకర్లు, డిప్యూటీ స్పీకర్లతో పాటు ఆయా రాష్ట్రాల శాసనసభ కార్యదర్శులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి శాసన మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సోమవారం డిజిటల్ సాధనాల ద్వారా ప్రజాప్రతినిధులు ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే అంశంపై ప్రసంగం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ప్రజా ప్రతినిధులు కూడా డిజిటల్ సాధనాలను వాడుకోవాలని ఆయన సూచించారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్స్..బకాయిలు చెల్లించాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించారు. తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. పెండింగ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న డిగ్రీ, ఇంటర్ కాలేజీలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని, తమ సమస్యలు వినేందుకు కలెక్టర్ రావాలని నినాదాలు చేశారు. జిల్లా కలెక్టరేట్ల ఎదుట విద్యార్థులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. విద్యార్థులను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు.

రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో.. విద్యార్థులు కలెక్టర్ కార్యాలయంలోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు విద్యార్థులను అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుంది. ఎస్ఎఫ్ఐ నాయకులు విద్యార్థులకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. దీంతో వెనక్కి తగ్గిన విద్యార్థులు పోలీసు సమక్షంలో అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాగరాజు మాట్లాడుతూ.. విద్యాశాఖ మంత్రి ఇలాఖాలో 15 ఏండ్ల కింద మంజూరైన కాలేజీలు నేటికీ అద్దె భవనాల్లో కొనసాగడం సిగ్గుచేటన్నారు. విద్యాశాఖ మంత్రి ప్రాంతంలో సమస్యలు ఇలా ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే సమస్యలకు పరిష్కారించకపోతే.. పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు. వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించగా, నాయకులను పోలీసులు అడ్డుకున్నారు.

జనగామ జిల్లాలో చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి దద్దరిల్లింది. నెహ్రూ పార్క్ నుంచి ఆర్టీసీ చౌరస్తా మీదుగా కలెక్టరేట్ వరకు విద్యార్థులు పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించారు. విద్యార్థులను కలెక్టరేట్‌లోకి వెళ్లకుండా అడ్డుకునేందుకు పోలీసులు ముళ్లకంచె వేయగా, నాయకులు, పోలీసులకు తీవ్ర వాగ్వివాదం చోటు చేసుకుంది.

ఈ సందర్భంగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ఎల్ మూర్తి మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించాయన్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించి విద్యార్థుల చదువుకు ఆటంకాలు కలగకుండా చూడాలని, లేకుంటే.. చలో హైదరాబాద్ చేపడతామని హెచ్చరించారు. అనంతరం జిల్లా విద్యాధికారి రాము, ఏవో రవీందర్, ఎస్సీ డెవలప్‌మెంట్ జిల్లా అధికారి కోరినలియస్‌కు వినతిపత్రం అందజేశారు. ములుగు కలెక్టర్ కార్యాలయం ముట్టడించారు.

ఈ క్రమంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాట జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్‌కి వినతిపత్రం అందించారు. భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావడంతో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఎంఈఓ డీఈఓ, డీఐఈవో పోస్టులను భర్తీ చేయాలని, గురుకులాలు సంక్షేమ హాస్టల్లో కేజీబీవీ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా కలెక్టరేట్ విద్యార్థులతో కిక్కిరిసిపోయింది. శాంతియుతంగా ధర్నా చేస్తున్న విద్యార్థులను పోలీసులు అరెస్టు చేసే ప్రయత్నం చేయగా పోలీసులు, విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. ఇదే క్రమంలో విద్యార్థులు కలెక్టరేట్‌లోకి చొచ్చుకుపోయేందుకు ప్రయత్నించగా పోలీసులు వారిని అడ్డుకొని అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ రవి, జిల్లా కార్యదర్శి కంభంపాటి శంకర్, వారితో పాటు మరికొంతమంది విద్యార్థి నాయకులు ఉన్నారు.

నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత బస్టాండ్ నుంచి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తా మీదుగా మున్సిపాలిటీ వివేకానంద పార్కు వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్‌కు ర్యాలీ చేరగా, పోలీసులు విద్యార్థులను అడ్డుకునే ప్రయత్నం చేయగా వారి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. విద్యార్థులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో విద్యార్థులు ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. వనపర్తి జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేపట్టారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు.



తిలక్ వర్మ వచ్చాడు

తెలుగు తేజం, హైదరాబాదీ కుర్రాడు తిలక్ వర్మ ప్రతిభకు సీనియర్ సెలక్షన్ కమిటీ పట్టం కట్టింది. కరీబియన్ గడ్డపై అంతర్జాతీయ అరంగేట్రం చేసిన తిలక్ వర్మ.. రానున్న ప్రపంచకప్‌లో 'యువరాజు' పాత్ర పోషించగలడని జట్టు మేనేజ్‌మెంట్ సైతం భావించటంతో.. ఒక్క వన్డే ఆడకుండానే తిలక్ వర్మ నేరుగా ప్రతిష్టాత్మక ఆసియా కప్ జట్టులోకి ఎంపికయ్యాడు. మరో రెండు వారాల్లో 15 మందితో కూడిన ప్రపంచకప్ జట్టును ప్రకటించనున్నారు.

- వన్డే జట్టులోకి మనోడు అడుగు
- 17 మందితో ఆసియా కప్ జట్టు
- ప్రకటించిన చీఫ్ సెలక్టర్ అగార్కర్

నవతెలంగాణ-న్యూఢిల్లీ

క్రికెట్ పండితులు, అభిమానుల అంచనాలు నిజమయ్యాయి. భారత జట్టులో యువ 'యువరాజ్ సింగ్'గా పేరొందిన తెలుగు తేజం తిలక్ వర్మ ప్రతిష్టాత్మక ఆసియా కప్‌లో భారత జట్టుకు ఎంపికయ్యాడు. మిడిల్ ఆర్డర్‌లో కీలక నం.4 బ్యాటర్‌గా నిలకడగా పరుగులు రాబట్టడం, బ్యాటింగ్ లైనప్‌లో కుడి-ఎడమ కాంబినేషన్‌ను తీసుకురావటం సహా నాణ్యమైన పార్ట్‌టైమ్ స్పిన్నర్‌గా తిలక్ వర్మ వన్డే జట్టులో కీలక పాత్ర పోషించనున్నాడు. దీంతో ఆగస్టు 30 నుంచి ఆరంభం కానున్న ఆసియా కప్‌లో పోటీపడే భారత జట్టులోకి తిలక్ వర్మను సీనియర్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. సోమవారం న్యూఢిల్లీలో చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ సారథ్యంలో సమావేశమైన సెలక్షన్ కమిటీ.. 17 మందితో కూడిన జట్టును ప్రకటించింది. అనంతర చీఫ్ సెలక్టర్ అజిత్ అగర్కార్‌తో కలిసి భారత జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

ఆ నలుగురు ఇన్

గాయాలతో ఎన్‌సీఏలో రిహాబిలిటేషన్‌లో ఉన్న నలుగురు క్రికెటర్లు సైతం వన్డే జట్టుకు ఎంపికయ్యారు. పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రా, పేసర్ ప్రసిద్ కృష్ణలు ఐర్లాండ్‌తో టీ20ల్లో మ్యాచ్ ఫిట్‌నెస్ చాటుకోగా.. బెంగళూర్‌లోని ఎన్‌సీఏ ప్రాక్టీస్ గేముల్లో కెఎల్ రాహుల్, శ్రేయస్ అయ్యర్ మెప్పించారు. దీంతో ఈ నలుగురు క్రికెటర్లను నేరుగా జట్టులోకి తీసుకున్నారు. కెఎల్ రాహుల్ తొడ కండరాల గాయం నుంచి కోలుకోగా.. శ్రేయస్ అయ్యర్ వెన్నునొప్పి నుంచి బయటపడ్డాడు. కెఎల్ రాహుల్ లోయర్ ఆర్డర్‌లో ఫినీషర్ పాత్రకు తోడు వికెట్ కీపర్‌గా సేవలు అందించనుండగా.. శ్రేయస్ అయ్యర్ కీలక నం.4 బ్యాటర్‌గా బ్యాటింగ్ విభాగంలో కీలకం కానున్నాడు. పేస్ విభాగంలో బుమ్రా, ప్రసిద్‌లకు తోడు మహ్మద్ షమి, మహ్మద్ సిరాజ్‌లు చోటు దక్కించుకున్నారు. పేస్ ఆల్‌రౌండర్లుగా హార్దిక్ పాండ్య, శార్దుల్ ఠాకూర్‌లో జట్టులో నిలిచారు.



ఆటతో పాటు టెంపర్‌మెంట్ కలిగిన నమ్మకమైన ఆటగాడిని కరీబియన్ పర్యటనలో చూశాం. ఆ ప్రదర్శనతో అతడిని ఆసియా కప్ జట్టులోకి తీసుకున్నాం. ప్రతిభావంతుడు, లెఫ్ట్ హ్యాండర్‌ను పరీక్షించేందుకు కెప్టెన్, కోచ్‌కు సైతం ఓ అవకాశం. ఆసియా కప్‌ను 17 మందిని ఎంపిక చేసే వెసులుబాటు ఉంది. కానీ ప్రపంచకప్‌కు 15 మందినే ఎంపిక చేస్తాం. అప్పటివరకు జట్టు సైతం ఓ అవగాహన ఏర్పడుతుంది. ఇప్పుడు ఎంచుకున్న జట్టుతోనే దాదాపుగా ప్రపంచకప్ ఎంపిక జరుగుతుంది.

\- తిలక్ వర్మ ఎంపికపై చీఫ్ సెలక్టర్ అగార్కర్

చాహల్ అవుట్

లెగ్‌స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్‌పై వేటు పడింది. ఫింగర్ స్పిన్నర్లు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్‌లకు తోడు మణికట్టు మాయగాడు, చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు చోటు దక్కింది. ఇటీవల కరీబియన్ పర్యటనలో కుల్దీప్ యాదవ్ విశేషంగా రాణించాడు. జట్టులో ఇద్దరు లెఫ్టార్మ్ స్పిన్నర్లు ఉండగా.. ఆఫ్ స్పిన్నర్‌కు చోటు లభించలేదు. రవిచంద్రన్ అశ్విన్, వాషింగ్టన్ సుందర్‌లు సెలక్షన్ కమిటీ విశ్వాసం పొందలేకపోయారు. ఇక రెండో వికెట్ కీపర్ బెర్త్ కోసం సంజు శాంసన్, ఇషాన్ కిషన్‌లు పోటీపడగా.. సెలక్షన్ కమిటీ సంజు శాంసన్‌ను పక్కనపెట్టింది. టాప్ ఆర్డర్‌లో, వికెట్ కీపింగ్‌లో ప్రత్యామ్నాయంగా ఇషాన్ కిషన్ జట్టులో నిలిచాడు. అయినప్పటికీ.. రిజర్వ్ ఆటగాడి కోటాలో సంజు శాంసన్ ఆసియా కప్‌కు జట్టుతో పాటే వెళ్లనున్నాడు.

ఏ స్థానంలోనైనా ఆడాలి



భారత జట్టులో ఒక విషయం చాలా స్పష్టంగా చెప్పాం. ఏ ఆటగాడైనా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఓ స్థానం ఎంచుకుని అక్కడే ఆడతానంటే కుదరదు. జట్టులోని ఎనిమిది బ్యాటింగ్ పొజిషన్లు ఓపెన్‌గా ఉన్నాయి. గత 3-4 ఏండ్లుగా జట్టుకు అందించిన సందేశం ఇదే. ఎనిమిది స్థానాల్లో ఉత్తమ బ్యాటర్లను ప్రయోగించి అత్యుత్తమ ప్రదర్శన రాబట్టడమే లక్ష్యం. ఇక జట్టులో ఆఫ్ స్పిన్నర్‌ను ఆడించటంపై చర్చ జరిగింది. చాహల్‌ను తప్పించటం వెనుక పెద్ద కారణం ఏం లేదు. ప్రపంచకప్ జట్టు ఎంపిక సమయంలో ఎవరైనా జట్టులోకి రావచ్చు. అశ్విన్, వాషింగ్టన్ సహా చాహల్ అవకాశాలు ఇక్కడితో ముగిసిపోలేదని కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు.

బెంగళూర్‌లో క్యాంప్

ఆసియా కప్ ఆగస్టు 30న ఆరంభం కానుండగా.. భారత్ సెప్టెంబర్ 2న పాకిస్థాన్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది. 18 (రిజర్వ్‌తో కలిపి) ఆటగాళ్లతో కూడిన భారత జట్టు ఆరు రోజుల పాటు బెంగళూర్‌లోని ఎన్‌సీఏలో శిక్షణ శిబిరంలో పాల్గొంటుంది. కెప్టెన్ రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు సైతం ఈ క్యాంప్‌కు రానున్నారు. ఆసియా కప్ కోసం భారత జట్టు ఇక్కడి నుంచే కొలంబోకు బయల్దేరి వెళ్లనుంది. శిక్షణ శిబిరంలో భాగంగా భారత జట్టు అంతర్గత ప్రాక్టీస్ మ్యాచులు ఆడేందుకు అవకాశం ఉంది. ఇందులో యువ క్రికెటర్లను ప్రధానంగా పరీక్షించనున్నారు.

శాట్స్ చైర్మెన్ అభినందనలు

తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు క్రికెటర్లు ఆసియా కప్ జట్టులో చోటు సాధించటం పట్ల శాట్స్ చైర్మెన్ ఆంజనేయ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.' భారత జట్టుకు ఎంపికైన మహ్మద్ సిరాజ్, తిలక్ వర్మలకు అభినందనలు. ఆసియా కప్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరిచి భారత విజయంలో తెలంగాణ క్రికెటర్లు ముఖ్య పాత్ర పోషించాలని ఆశిస్తున్నాను'అని ఆంజనేయ గౌడ్ అభినందనలు తెలిపారు.

ఆసియా కప్‌కు భారత జట్టు

రోహిత్ శర్మ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య (వైస్ కెప్టెన్), రవీంద్ర జడేజా, జశ్‌ప్రీత్ బుమ్రా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమి, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శార్దుల్ ఠాకూర్, అక్షర్ పటేల్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ ప్రసిద్ కృష్ణ. (రిజర్వ్ ప్లేయర్ : సంజు శాంసన్).



షెడ్యూల్‌లో మార్పుల్లేవ్

హెచ్‌సీఏతో బీసీసీఐ ఉన్నతాధికారులు

నవతెలంగాణ-హైదరాబాద్

ఐసీసీ 2023 వన్డే వరల్డ్‌కప్ షెడ్యూల్‌లో ఎటువంటి మార్పులు లేవు. మెగా ఈవెంట్‌కు మరో 44 రోజులే ఉండగా.. ఈ సమయంలో షెడ్యూల్‌లో మార్పులు చేయలేమని హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ)తో బీసీసీఐ ఉన్నతాధికారులు తెలిపారు. తొమ్మిది మ్యాచుల రీ షెడ్యూల్‌లో భాగంగా అక్టోబర్ 9, 10న వరుస రోజుల్లో హైదరాబాద్‌కు మ్యాచులు కేటాయించారు. అక్టోబర్ 9న న్యూజిలాండ్, నెదర్లాండ్స్ తలపడనుండగా.. మరుసటి రోజు పాకిస్థాన్, శ్రీలంక పోటీపడనున్నాయి. నాలుగు జట్లకు ప్రాక్టీస్, హోటల్ సహా స్టేడియం వద్ద వరుసగా రెండు రోజులు భద్రత కల్పించటంపై హైదరాబాద్ పోలీసులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. బీసీసీఐ తాజా నిర్ణయంతో వరుస మ్యాచులకు భద్రత కల్పిస్తామని హైదరాబాద్ పోలీసులు హెచ్‌సీఏకు తెలిపినట్టు సమాచారం. అక్టోబర్ 9న ఉప్పల్ స్టేడియంలో కివీస్, డచ్ మ్యాచ్ ఉండటంతో.. పాకిస్థాన్, శ్రీలంక జట్ల ప్రాక్టీస్ సెషన్‌ను జింఖానా మైదానంలోనే ఏర్పాటు చేసేందుకు బీసీసీఐ అంగీకారం తెలిపింది. అక్టోబర్ 6న పాకిస్థాన్, నెదర్లాండ్స్ ఉప్పల్‌లో తొలి మ్యాచ్ ఆడనుండగా.. తర్వాతి మ్యాచుల కోసం ఇరు జట్లు ఇక్కడే ఉండనున్నాయి. న్యూజిలాండ్ అక్టోబర్ 5న అహ్మదాబాద్‌లో తొలి మ్యాచ్ ఆడి మరుసటి రోజు హైదరాబాద్‌కు రానుంది. శ్రీలంక అక్టోబర్ 7న న్యూఢిల్లీలో డే నైట్ మ్యాచ్ ముగించుకుని మరుసటి రోజు హైదరాబాద్‌కు చేరుకోనుంది. వరుస రోజుల్లో వరుస మ్యాచులతో ఏకంగా నాలుగు జట్లకు సుమారు వారం రోజుల పాటు భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. అక్టోబర్ 9, 10న వరుస మ్యాచులను స్థానిక అధికారులతో కలిసి సమన్వయం చేసుకుని విజయవంతం చేసేందుకు బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా హైదరాబాద్‌లో ఉండనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి. వన్డే వరల్డ్‌కప్‌లో హైదరాబాద్ మూడు మ్యాచులకు వేదిక కానుంది.

ప్రణయ్, సేన్ శుభారంభం

ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్స్

కోపెన్‌హెగన్ : ప్రతిష్టాత్మక బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ చాంపియన్‌షిప్స్‌లో భారత స్టార్ షట్లర్లు హెచ్.ఎస్ ప్రణయ్, లక్ష్యసేన్ శుభారంభం చేశారు. పురుషుల సింగిల్స్ విభాగంలో గత రెండు టోర్నీల్లో రాణించిన ప్రణయ్.. ఈసారీ అదే జోరు కొనసాగించాడు. తొలి రౌండ్లో తొమ్మిదో సీడ్ హెచ్.ఎస్ ప్రణయ్ 24-22, 21-10తో వరుస గేముల్లో ఫిన్లాండ్ ఆటగాడు కాలె కొల్జెనెన్‌పై విజయం సాధించాడు. 43 నిమిషాల పాటు సాగిన తొలి రౌండ్ మ్యాచ్‌లో ప్రణయ్‌కి తొలి గేమ్‌కు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. ఫిన్లాండ్ షట్లర్ ఆఖరు వరకు ప్రణయ్‌ని వెంబడించాడు. టైబ్రేకర్‌లో తొలి గేమ్ నెగ్గిన ప్రణయ్.. రెండో గేమ్‌ను సులువుగా గెల్చుకుని ముందంజ వేసింది. యువ షట్లర్, 11వ సీడ్ లక్ష్యసేన్ 21-11, 21-7తో తొలి రౌండ్లో ఏకపక్ష విజయం నమోదు చేశాడు. మారిషస్ షట్లర్ జార్జెస్ జులెన్ పాల్‌ను చిత్తుగా ఓడించిన లక్ష్యసేన్ రెండో రౌండ్లోకి ప్రవేశించాడు. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో హైదరాబాదీ షట్లర్ సిక్కి రెడ్డి జంటకు చుక్కెదురైంది. తొలి రౌండ్లోనే స్కాట్లాండ్ జోడీ ఆడం హాల్, జులీల చేతిలో 14-21, 22-20, 18-21తో పరాజయం పాలైంది.



మెరిసిన సిఫ్ట్ కౌర్ సమ్రా



బాకు (అజర్‌బైజాన్) : ఐఎస్-ఎస్ఎఫ్ ప్రపంచ షూటింగ్ చాంపియన్‌షిప్స్‌లో భారత షూటర్లు సత్తా చాటుతున్నారు. ఇప్పటికే ఐదు ఒలింపిక్ బెర్త్‌లు సాధించిన టీమ్ ఇండియా.. సోమవారం రోజు బెర్త్ సొంతం చేసుకుంది. మహిళల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో సిఫ్ట్ కౌర్ సమ్రా రాణించింది. 21 ఏండ్ల సమ్రా నీలింగ్‌లో 192, ప్రోన్‌లో 199, స్టాండింగ్‌లో 198 పాయింట్లు సాధించి ఓవరాల్‌గా 429.1 (589)తో ఐదో స్థానంలో నిలిచింది. చైనా షూటర్లు పసిడి, రజతాలు నెగ్గగా.. అమెరికా షూటర్ కాంస్యం దక్కించుకుంది. పతకం చేజారినా 2024 ఒలింపిక్ బెర్త్‌ను సమ్రా సాధించింది. జట్టు విభాగంలో ఆషి చౌక్సి, కౌశిక్‌లతో కలిసి గురి పెట్టిన సమ్రా.. కాంస్య పతకానికి ఆరు పాయింట్ల దూరంలో నిలిచింది.

స్క్వాష్ చాంప్స్ రోహన్, ఆర్య



హైదరాబాద్ : తెలంగాణ స్క్వాష్ రాకెట్స్ సంఘం నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రోహన్, ఆర్య విజేతలుగా నిలిచారు. మెన్స్ సింగిల్స్ ఫైనల్లో 11-1, 11-0, 11-1తో కరణ్‌పై రోహన్ గెలుపొందగా.. మహిళల సింగిల్స్ ఫైనల్లో 11-4, 5-11, 11-8, 11-3తో ఐశ్వర్యపై ఆర్య విజయం సాధించింది. రేణుక నీలకంఠ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

నవచిత్రం

రామ్‌చరణ్ కథ ఏంటని అడిగారు

'కలర్ ఫోటో', 'తెల్లవారితే గురువారం' చిత్రాల తర్వాత లౌక్య ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించిన సినిమా 'బెదురులంక 2012'. కార్తికేయ, నేహా శెట్టి జంటగా నటించారు. క్లాక్స్ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రానికి సి. యువరాజ్ సమర్పకులు. ఈ శుక్రవారం సినిమా విడుదలవు తోంది. ఈ సందర్భంగా నిర్మాత బెన్నీ మీడియాతో మాట్లాడుతూ, 'కథలో 'ఫియర్' (భయం) కూడా ఓ పాత్ర పోషిస్తుంది. అందుకే బెదురు లంక అని టైటిల్‌లో పెట్టాం. ఓ ఊహాజనిత గ్రామంలో 2012లో 21 రోజులు ఏం జరిగింది? అనేది కథ. క్లాక్స్ చెప్పిన కథ చాలా బాగుంది. హీరో కార్తికేయ ఇందులో తనకు నచ్చినట్టు జీవించే పాత్రలో కనిపిస్తారు. అతడ్ని సమాజం ప్రశ్నిస్తూ ఉంటుంది.



బెన్నీ

హీరో ప్రేయసి పాత్రలో నేహా శెట్టి కనిపిస్తారు. మన మనసుకు నచ్చినట్లు 100 పర్సెంట్ బయటకు బతకం, చనిపోతాం అని తెలిస్తే చివరి క్షణాల్లో ఎలా ఉంటాం? అనేది సినిమా కోర్ పాయింట్. డ్రామా, కామెడీ సినిమాలో హైలెట్ అవుతాయి. 'సిరివెన్నెల'తో ఓ పాట రాయించాం. ఆయన ఈ పాట రాస్తున్న సమయంలోనే శివైక్యం చెందారు. మిగతా పాటను చైతన్య ప్రసాద్ రాశారు. ఈ సినిమా ట్రైలర్ విడుదల చేయడానికి ముందు హీరో రామ్‌చరణ్ కథ ఏంటని అడిగి తెలుసుకున్నారు. ట్రైలర్ చూసిన తర్వాత కాన్సెప్ట్ గురించి మాట్లాడారు. ప్రస్తుతం మూడు ప్రాజెక్ట్స్ ఓకే చేశాం. వాటిల్లో రెండు కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్. మరొకటి భారీ సినిమా. ఈ సినిమా రిలీజ్ తర్వాత వీటి వివరాలు చెబుతాను.

వినోదమే కాదు ఎమోషనూ ఉంది

నవీన్ పొలిశెట్టి, అనుష్క శెట్టి జంటగా రూపొందిన రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి'. ఈ చిత్రాన్ని యువీ క్రియేషన్స్ బ్యానర్‌పై మహేష్ బాబు.పి దర్శకత్వంలో వంశీ, ప్రమోద్ నిర్మించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ సందర్భంగా సెప్టెంబర్ 7న



తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. సోమవారం ఈ సినిమా ట్రైలర్‌ను హైదరాబాద్ ఐమ్యాక్స్ మల్టీప్లెక్స్‌లో రిలీజ్ చేశారు. ఆడియెన్స్ నుంచి నుంచి సుబ్బు, చరణ్, తులసి, శృతి, మీడియా ఫ్రెండ్స్ నుంచి ఐడియల్ బ్రెయిన్ జీవి చేతుల మీదుగా 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు పి.మహేశ్ బాబు మాట్లాడుతూ, 'ట్రైలర్‌లో మేము కొంతే ఎంటర్‌టైన్ చేయగలిగాం. రేపు థియేటర్‌లో పూర్తి సినిమా చూస్తున్నప్పుడు కంప్లీట్‌గా ఎంజాయ్ చేస్తారు. ఇదొక ఎంటర్ టైనింగ్ మూవీ మాత్రమే కాదు. ఒక ఎమోషన్ ఉంటుంది. ఇవాళ్టి యూత్.. రిలేషన్స్‌ను చూస్తున్న దృష్టి కోణం ఉంటుంది. పెళ్లి ఒక్కటే కాదు వాళ్లు ఏర్పర్చుకునే ప్రతి రిలేషన్‌లో యువత ఆలోచించే తీరు ఎలా ఉంటుంది అనేది చూపిస్తున్నాం. ట్రైలర్‌లో మీరు చూసిన పాయింట్‌తోనే సినిమా ఉండదు. మిమ్మల్ని ట్రైలర్‌తో మిస్ గైడ్ చేస్తున్నాం. సినిమాలో మరో యూనిక్ పాయింట్ ఉంటుంది. అదేంటో సినిమాలో చూడాలి' అని అన్నారు.'స్టాండప్ కామెడీ క్యారెక్టర్‌తో ఫుల్ లెంగ్త్ సినిమా తెలుగులో రాలేదు. అనుష్కతో నా కాంబినేషన్ బాగుంది' అని హీరో నవీన్ పోలిశెట్టి చెప్పారు.

చాలా గర్వంగా ఉంది

వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన యాక్షన్, ఎమోషనల్ థ్రిల్లర్ 'గాండీవధారి అర్జున'. ఈ సినిమాలో సాక్షి వైద్య హీరోయిన్‌గా నటించారు. ప్రవీణ్ సత్తారు దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినీ క్రియేషన్స్ పతాకంపై నిర్మించిన ఈ సినిమా ఈనెల 25న గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ సాక్షి వైద్య మీడియాతో ముచ్చటించారు.

"ఏజెంట్ సినిమా రిలీజ్ కాకముందే కొన్ని షాట్స్‌ను దర్శకుడు ప్రవీణ్ చూశారు. ఇందులో ఐరా పాత్రకు నేను సెట్ అవుతానని ఎంపిక చేశారు. మంత్రిగా నాజర్ పాత్రకు ఎంతో ఇంపార్టెన్స్ ఉంటుంది. ఆయన పక్కనే కనిపించే నా పాత్ర చాలా బాగుంటుంది. దర్శకుడు ప్రవీణ్ సన్నివేశాలను తెరకెక్కించే విధానం ఎంతో క్రియేటివ్‌గా ఉంటాయి. వరుణ్ తేజ్ ఈ సినిమా ప్రయాణంలో నాకెంతో సాయం చేశారు. నిర్మాతలు బాపినీడు, బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ చాలా మంచి వారు. మిక్కీ జే మేయర్ ఈ సినిమాకు మంచి పాటలు ఇచ్చారు. ఈ సినిమాకు నేనే డబ్బింగ్ చెప్పుకున్నాను. ఇందులో మంచి సోషల్ మెసేజ్‌కూడా ఉంది. ఇలాంటి సినిమాలో నటించినందుకు చాలా గర్వంగా ఉంది. తెలుగులో అల్లు అర్జున్ అంటే ఇష్టం. రామ్ చరణ్ మా ట్రైలర్‌ను రిలీజ్ చేస్తుండటం ఆనందంగా ఉంది. సమంత చేసిన యశోద లాంటి సినిమాలు, ప్రేమ కథా చిత్రాలు కూడా చేయాలని ఉంది. 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్ త్వరలోనే స్టార్ట్ అవుతుంది. దుల్కర్ సల్మాన్‌తో లక్కీ భాస్కర్ చేస్తున్నాను. తర్వాత సాయి ధరమ్ తేజ్, రవితేజతోనూ నటించే అవకాశం ఉంది.



సాక్షి వైద్య

నేతల స్వార్థానికి బలౌవుతున్న యువత కథ



జయప్రకాష్ నారాయణ, అభయ్ నవీన్


అభయ్ నవీన్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహించిన సినిమా 'రామన్న యూత్'. ఎంటర్‌టైనింగ్ పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఫైర్ ఫ్లై ఆర్ట్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ సినిమా సెప్టెంబర్ 15న విడుదలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర రిలీజ్ డేట్ పోస్టర్‌ను లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్ నారాయణ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'చాలామంది యువత రాజకీయాలు అంటూ సరైన నాయకుడిని ఎంచుకోకుండా గుడ్డిగా తిరిగి జీవితాలు పాడుచేసుకుంటున్నారు అనే బాధ నాకు ఎప్పుడూ ఉండేది. అలాంటి అంశాన్ని సెలెక్ట్ చేసుకొని దానికి వినోదాన్ని జోడించి ఒక మంచి సినిమా చేశారు. ఈ సినిమా గురించి చెప్పగానే నాకు చాలా ఆనందమేసింది.. ఇలాంటి సినిమాలని మనమందరం సపోర్ట్ చేయాలి. టీజర్ చూశాను. చాలా బాగుంది' అని అన్నారు.

'రాజు అనే ఒక యువకుడు పొలిటికల్ లీడర్‌గా ఎదగాలని చేసే ప్రయత్నాలు ఎలాంటి మలుపులు తిరిగాయి అనేది మా చిత్రంలో ఆసక్తికరంగా తెరకెక్కించాం. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పొలిటికల్ ఎంటర్‌టైనర్ ఇది. గ్రామీణ ప్రాంతాల్లో యువత రాజకీయ నాయకుల కోసం ఎలాంటి త్యాగాలు చేస్తున్నారు. ఆ యువతను కొందరు నేతలు ఎలా తమ స్వార్థం కోసం వాడుకుంటున్నారు అనేది ఈ సినిమాలో వినోదాత్మకంగా, ఆలోచింపజేసేలా తెరకెక్కించాం' అని హీరో, దర్శకుడు అభయ్ నవీన్ తెలిపారు.

ఆ.. సూపర్ హ్యూమన్ ఎవరు?

సత్యరాజ్, వసంత్ రవి ప్రధాన పాత్రధారులుగా నటిస్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'వెపన్'. మిలియన్ స్టూడియో బ్యానర్ పై గుహన్ సెన్నియప్పన్ దర్శకత్వంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ రీసెంట్‌గా విడుదల చేశారు. 'యాక్షన్ ప్యాక్డ్ ఇన్టెన్స్ థ్రిల్లర్‌లో సత్యరాజ్, వసంత్ రవి పాత్రలను నెక్ట్స్‌రేంజ్‌లో రూపొందించినట్లు టీజర్ చూస్తే స్పష్టమవుతుంది. సత్యరాజ్, వసంత్ రవిలపై చిత్రీకరించిన యాక్షన్ సన్నివేశాలు కూడా ఆకట్టుకుంటున్నాయి. ఇక నటన పరంగా ఇటు సత్యరాజ్, అటు వసంత్ రవి తమదైన విలక్షణతను చాటుకునేలా పెర్ఫామెన్స్ ఇరగదీశారు. ప్రభు రాఘవ్ సినిమాటోగ్రఫీ, గిబ్రాన్ నేపథ్య సంగీతం సినిమాకు హైలైట్‌గా నిలుస్తున్నాయి.

సూపర్ హ్యూమన్ గురించి అన్వేషణ జరుగు తుంటుంది. అసలా సూపర్ హ్యూమన్ ఎవరు సత్యరాజా? వసంత్ రవినా? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిం దేననే క్యూరియాసిటీ కలుగుతుంది. సినిమా ట్రైలర్, ఇతర వివరాలను త్వరలోనే తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేయటానికి చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. రాజీవ్ మీనన్, తాన్యా హోప్, రాజీవ్ పిళ్లై, యషికా ఆనంద్, మైమ్ గోపి, కణిత, గజరాజ్, సయ్యద్ సుభాన్, భరద్వాజ్ రంగన్ తదితరులు నటిస్తున్నారు.



సత్యరాజ్

ఉపేంద్ర గాడి అడ్డా మొదలైంది



సావిత్రి కృష్ణ, కంచర్ల ఉపేంద్ర

కంచర్ల ఉపేంద్ర హీరోగా, సావిత్రి కృష్ణ హీరోయిన్‌గా ఆర్యన్ సుభాన్ ఎస్.కె. దర్శకత్వంలో ఎస్.ఎస్.ఎల్.ఎస్. క్రియేషన్స్ పతాకంపై కంచర్ల అచ్యుతరావు నిర్మిస్తున్న చిత్రం 'ఉపేంద్ర గాడి అడ్డా'. ఈ చిత్రం సోమవారం సంస్థ కార్యాలయంలో ఆరంభమైంది. హీరో, హీరోయిన్లపై తీసిన ముహూర్తపు షాట్‌కు నిర్మాత క్లాప్ నివ్వగా, అతిథిగా విచ్చేసిన నిర్మాత సాయి వెంకట్ కెమెరా స్విచ్ ఆన్ చేశారు.

ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ, 'హీరోగా మా అబ్బాయితో వరుసగా 9 సినిమాలు తీయాలని సంకల్పించాం. ఇప్పటికే 4 సినిమాలు నిర్మాణంలో ఉన్నాయి. ఇది మా బ్యానర్‌లో ఐదవ సినిమా. చక్కటి కమర్షియల్ అంశాలతో ఉండే మాస్ సినిమా ఇది' అని అన్నారు. 'ఇప్పుడున్న ట్రెండ్‌కు తగ్గట్టు యూత్‌ఫుల్ మెసేజ్ ఓరియెంటెడ్ సినిమా ఇది. సెప్టెంబర్ మొదటి వారంలో రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టి, సింగిల్ షెడ్యూల్‌లో షూటింగ్ పార్ట్ పూర్తి చేస్తాం' అని దర్శకుడు ఆర్యన్ సుభాన్ ఎస్.కె. చెప్పారు. హీరో కంచర్ల ఉపేంద్ర మాట్లాడుతూ,'నా సినిమాలన్నీ ప్రతీ నెలకు ఒకటి చొప్పున విడుదల చేస్తాం. ఈ సినిమా కూడా నాకు ఒక మంచి సినిమా అవుతుంది' అని తెలిపారు.

యూనివర్సల్ కాన్సెప్ట్

అన్నపూర్ణ స్టూడియోస్, చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి కన్నడ బ్లాక్ బస్టర్ 'హాస్టల్ హుడుగారు బేకగిద్దరేను తెలుగులో 'బాయ్స్ హాస్టల్' పేరుతో విడుదల చేస్తున్నారు. నితిన్ కృష్ణమూర్తి ఈ చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేశారు. ఈ సినిమా ఈనెల 26న విడుదల కానున్న నేపథ్యంలో దర్శకుడు నితిన్ కృష్ణమూర్తి విలేకరుల సమావేశంలో చిత్ర విశేషాలను షేర్ చేసుకున్నారు. కన్నడలో ఈ చిత్రం పెద్ద విజయం సాధించింది. ఇప్పుడు 'బాయ్స్ హాస్టల్'గా తెలుగులో విడుదల లౌతుంది. ఈ సినిమాని తెలుగులో విడుదల చేయడానికి ప్రత్యేకమైన కారణం ఒక్కటే ఈ కథకు యూనివర్సల్ అప్పీల్ వుంది. హాస్టల్స్ ప్రపంచంలో అన్ని చోట్ల ఉన్నాయి. ఇందులో ఉన్న పాత్రలు కూడా అందరూ రిలేట్ చేసుకునేలా ఉంటాయి.



నితిన్ కృష్ణమూర్తి

డబ్బింగ్ కూడా తెలుగు నేటివిటీకి తగ్గట్టుగా చాలా సహజంగా చేశాం. ఇందులో రమ్య చేసిన సీన్స్‌ని రష్మీతో రీ షూట్ చేశాం. ఎందుకంటే తెలుగులో బాగా పాపులర్ నటితో వీటిని చేయిస్తేనే ఆ మాజా వస్తుంది. అందుకే రష్మీని ఎంపిక చేసుకున్నాం. ఆమె ఈ పాత్రని చక్కగా పోషించారు. చాలా హాట్ అండ్ బ్యూటిఫుల్‌గా కనిపిస్తారు. తరుణ్ భాస్కర్, రిషబ్ శెట్టి పాత్రలు చాలా ఆసక్తికరంగా ఉంటాయి. ఇందులో దాదాపు ఐదు వందలకు పైగా నటీనటులు కనిపిస్తారు. 120 పాత్రలకు డైలాగులు ఉంటాయి. నేను కూడా ఒక పాత్ర చేశాను. ప్రతి పాత్ర మన పక్కింటి కుర్రాడిలా ఉంటుంది. 'కాంతార, విరూపాక్ష' చిత్రాలతో ఆకట్టుకున్న జనీష్ లోక్‌నాథ్ ఈ చిత్రానికి మ్యూజిక్ చేశారు. తెలుగులో సినిమా అవకాశం వస్తే బాలకృష్ణతో సినిమా చేయడానికి ఇష్టపడతాను.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

మార్గదర్శకాలు రూపొందిస్తాం

- ప్రభుత్వ అధికారులకు సమన్ల జారీపై 'సుప్రీం'

న్యూఢిల్లీ: దేశంలోని వివిధ ప్రాంతాల్లోని ప్రభుత్వ అధికారులకు సమన్లు పంపేందుకు త్వరలో మార్గదర్శకాలను రూపొందించనున్నట్టు సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తెలిపింది. పెండింగ్‌లో ఉన్న కేసులు, తుది తీర్పుపై ధిక్కార కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా నిబంధనలు ఉండాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.

కోర్టు ఆదేశాలను ధిక్కరించినందుకు ధిక్కార కేసుల్లో అధికారుల హాజరు తప్పనిసరని, ప్రభుత్వ అధికారులను పిలిపించేందుకు కొన్ని మార్గదర్శకాలను రూపొందిస్తామని ధర్మాసనం తెలిపింది.

బిజెపి ఎంపి సన్నీ డియోల్ అప్పు ఎగనామం

బాలీవుడ్ హీరోకు బిఒబి నోటీసులు

- అనూహ్యంగా ఉపసంహరణ

న్యూఢిల్లీ : భారతీయ జనతా పార్టీ (బిజెపి) ఎంపి, ప్రముఖ బాలీవుడ్ నటుడు అయినా సన్నీడియోల్ బ్యాంక్‌ల నుంచి అప్పులు తీసుకుని ఎగనామం పెట్టారు. మధ్యప్రదేశ్ నుంచి ఎంపిగా ఎన్నికయిన సన్నీడియోల్ 2016లో ఒక సినిమా కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా (బిఒబి) నుంచి అప్పు తీసుకున్నారు. చెల్లింపులు చేయకపోవడంతో బకాయి రూ.56 కోట్లుకు చేరింది. ఈ పద్దును గతేడాది మొండి బకాయిల జాబితాలో చేర్చారు. రికవరీలో భాగంగా ముంబయిలోని సన్నీకి చెందిన ఓ విల్లాను ఇ-వేలం వేయనున్నట్టు బిఒబి నోటీసులు జారీ చేసింది.

సెప్టెంబరు 25న వేలం జరగనుందని.. ఇందులో పాల్గొనే వారు సెప్టెంబర్ 22లోపు దరఖాస్తు చేసుకోవచ్చని బ్యాంక్ వర్గాలు తెలిపాయి. ఈ ఆస్తికి బ్యాంకు 51.43 కోట్లు రిజర్వ్ ధరగా నిర్ణయించింది. జుహులోని గాంధీగ్రామ్ రోడ్‌లో సన్నీ విల్లా, సినీ పోస్ట్ ప్రొడక్షన్ స్టూడియో 'సన్నీ సూపర్ సౌండ్' ఉన్న 599.44 చదరపు మీటర్ల ఆస్తిని కూడా వేలం వేయాలని బ్యాంక్ యోచించింది. సన్నీ డియోల్‌కు అప్పు తీసుకునేటప్పుడు సన్నీ సౌండ్స్ డియోల్స్ యాజమాన్యంలోని సంస్థ సహా, సన్నీ డియోల్ తండ్రి, బాలీవుడ్ హీరో నటుడు, బిజెపి మాజీ ఎంపి. తండ్రి ధర్మేంద్ర వ్యక్తిగత హామీ ఇచ్చారు. ధర్మేంద్ర భార్య నటి హేమామాలిని కూడా బిబిపి ఎంపి కావడం విశేషం.

కాగా.. బిఒబి అనుహ్యంగా సన్నీ డియోల్‌కు ఇచ్చిన నోటీసును ఉపసంహరించుకున్నట్లు ప్రకటించడం గమనార్హం. సాంకేతిక కారణాల వల్ల ఇ-వేలంను రద్దు చేశామని బిఒబి వెల్లడించింది.

ఈ పరిణామంపై కాంగ్రెస్ పార్టీ నేత జైరాం రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. వేలం నోటీసు జారీ చేసిన 24 గంటల్లోనే ఉపసంహరించుకోవడాన్ని ఆయన విమర్శించారు. బకాయిలను చెల్లించడానికి సన్నీ డియోల్‌కు ముందుకు వచ్చారని తదుపరి ప్రకటనలో బిఒబి వివరణ ఇచ్చింది.

కాగా.. ఈ విషయం బాలీవుడ్‌లో తీవ్ర చర్చకు దారి తీసింది. అప్పు ఎగవేతతో సన్నీడియోల్, బిజెపి అపఖ్యాతి మూటగట్టుకున్నట్లయ్యింది.

మెడికల్ పోస్టుల భర్తీ పారదర్శకంగా జరిగేనా?

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీలో 21 మెడికల్ ఆఫీసర్ల పోస్టుల భర్తీ పారదర్శకతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది వరకే 21 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వగా ఆయా జిల్లాల వారీగా నియామకానికి తేదీలను ప్రకటించారు. నియామక ప్రక్రియలో ఆర్‌సీ సాక్స్ ప్రతినిధి పాల్గొనాల్సి ఉండగా, ఆయా జిల్లాల వారినే భర్తీ చేసుకోవాలని చెబుతున్నట్టు సమాచారం. దీంతో అర్హులైన అభ్యర్థులకు కాకుండా అనర్హులతో పోస్టుల భర్తీ చేస్తారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థులు కోరుతున్నారు.

యూపీలో మీడియాపై 'బుల్‌డోజర్'

వ్యతిరేక వార్తలు కనిపిస్తే నోటీసులు



లక్నో : ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం మీడియా స్వేచ్ఛపైనా 'బుల్‌డోజర్'ను ప్రయోగిస్తోంది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా వార్తలు ప్రచురించే లేదా ప్రసారం చేసే సంస్థలపై నిఘా పెట్టింది. ఇలాంటి వార్తలు అందిస్తే వివరణ ఇవ్వాలంటూ ఆయా సంస్థలకు నోటీసులు జారీ చేస్తారు. ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే మీడియా సంస్థలపై ఓ కన్నేసి ఉంచాలంటూ యోగి ప్రభుత్వం తాజాగా జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ ప్రసాద్ డివిజనల్ కమిషనర్లు, జిల్లా మెజిస్ట్రేట్లకు లేఖలు రాశారు. వీటి ప్రకారం వార్తా పత్రికలలో, మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చే వార్తలను సమాచార శాఖ అధికారులు సేకరిస్తారు. అలాంటి వార్తలలో వాస్తవాలు ఉన్నాయా లేవా అనే విషయాన్ని నిర్ధారించుకుంటారు. ఆ తర్వాత వివరణ కోరుతూ సంబంధిత సంస్థల మేనేజర్లకు నోటీసులు జారీ చేస్తారు. లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మీడియా గొంతు నొక్కేందుకే ప్రభుత్వం ఈ ఆదేశాలు జారీ చేసినట్లు అర్థమవుతోంది. ప్రభుత్వంలోని లోపాలను ఎత్తి చూపి, నిర్మొహమాటంగా, నిష్పాక్షికంగా వార్తలు రాసే పాత్రికేయులపై ఇది ప్రతికూల ప్రభావం చూపుతుందని సీనియర్ జర్నలిస్టులు అభిప్రాయపడుతున్నారు. వాస్తవాలు నిర్ధారించుకోకుండా సామాజిక మాధ్యమాలలో తప్పుడు వార్తలు వ్యాప్తి చెందుతున్నప్పటికీ వాటిపై నియంత్రణ లేకుండా పోతోందని పలువురు సంపాదకులు గుర్తు చేశారు. కొన్ని సందర్భాలలో గ్రామీణ ప్రాంతాల విలేకరులకు అధికారులు అవసరమైన సమాచారం, వివరణ ఇవ్వడం లేదని, దీంతో వారు ఏకపక్షంగా వార్తలు అందించాల్సి వస్తోందని టైమ్స్ ఆఫ్ ఇండియా పత్రిక మాజీ సీనియర్ ఎడిటర్ అతుల్ చంద్ర చెప్పారు. అధికారుల వివరణలు లేకుండా వార్తలు రాస్తే అవి ఏకపక్షంగా ఉన్నాయని చెబుతూ విలేకరులను వేధింపులకు గురిచేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించిన వార్తలు, రాజకీయ వార్తలు రాసే పాత్రికేయుల కష్టాలు మరింతగా పెరుగుతాయని యూపీ అక్రెడిటెడ్ జర్నలిస్ట్ కమిటీ మాజీ సభ్యుడు నవేద్ షికో ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ఇలాంటి ఆంక్షలు ఆమోదయోగ్యం కావని కమిటీ అధ్యక్షుడు హేమంత్ తివారీ చెప్పారు. ఈ విషయంపై తాము ప్రభుత్వంతో చర్చిస్తామని తెలిపారు. మీడియా స్వతంత్రతను, నిష్పాక్షికతను ప్రభుత్వం అడ్డుకుంటోందని కాంగ్రెస్ నాయకుడు సంజయ్ సింగ్ అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండీ మీడియాపై పెత్తనం చెలాయిస్తోందని ఆయన విమర్శించారు.

పంజాబ్‌లో 16 రైతు సంఘాల నేతల ముందస్తు అరెస్ట్

చండీగఢ్ : వరద సాయం కోసం శాంతియుత నిరసనకు పిలుపునిచ్చిన రైతులను పంజాబ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ (కెఎంఎస్‌సి) నేతృత్వంలోని 16 యూనియన్లకు చెందిన రైతు నేతలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి సోమవారం తెల్లవారుజామున వీరిని అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు.

కెఎంఎస్‌సి రాష్ట్ర అధ్యక్షుడు శర్వణ్ సింగ్ పంథేర్, బికెయు (క్రాంతికారి) ప్రెస్ సెక్రటరీ బల్దీప్ సింగ్, కెఎంఎస్‌సి రాష్ట్ర ప్రెస్ సెక్రటరీ కన్వర్‌దిలీప్ సింగ్, బికెయు (బెహర్‌మేక్)కి చెందిన చంకౌర్ సింగ్, బర్త్ సింగ్‌లను అరెస్ట్ చేశారు. వరద కారణంగా నష్టపోయిన రైతులకు ప్రకటించిన పరిహారం వెంటనే చెల్లించాలంటూ రైతు సంఘాలు ఈ నెల 22న చండీగఢ్‌లో నిరసనకు పిలుపునిచ్చాయి. ఈ నిరసనకు సంబంధించి చండీగఢ్, పంజాబ్ పోలీసులకు, రైతు సంఘాలకు మధ్య ఆదివారం సుదీర్ఘ చర్చలు జరిగినా, విఫలమయ్యాయని రైతు నేత శర్వణ్‌సింగ్ పంథేర్ తెలిపారు.

అనంతరం ఆదివారం రాత్రి పంజాబ్ గవర్నర్ భన్వరీలాల్ పురోహిత్‌ను కూడా కలిశామని చెప్పారు. నిరసనను అడ్డుకునేందుకు పోలీసులు పలువురు నేతలను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఈ అక్రమ అరెస్ట్‌లను ఖండిస్తున్నట్టు తెలిపారు. ఎస్‌కెఎం కూడా ఈ అరెస్ట్‌లను ఖండించింది.

నేడు సీపీగెట్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2023-24 విద్యాసంవత్సరంలో వివిధ విశ్వవిద్యాలయాలు, కాలేజీల్లో పీజీ, ఇంటిగ్రేటెడ్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన కామన్ పీజీ ఎంట్రెన్స్ టెస్ట్ (సీపీగెట్) ఫలితాలు మంగళవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు సీపీగెట్ కన్వీనర్ ఐ పాండురంగారెడ్డి సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఓయూ వీసీ డి రవీందర్ ఈ ఫలితాలను మంగళవారం మధ్యాహ్నం 3.30 గంటలకు విడుదల చేస్తారని తెలిపారు. సీపీగెట్ పరీక్షలను జూన్ 30 నుంచి గతనెల 10 వరకు నిర్వహించామని పేర్కొన్నారు. 69,377 మంది దరఖాస్తు చేస్తే, 60,443 మంది పరీక్షలకు హాజరయ్యారని వివరించారు.

శీలం లక్ష్మారెడ్డి మరణం ఉపాధ్యాయ ఉద్యమానికి తీరనిలోటు : డీటీఎఫ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

విప్లవ స్వాప్నికుడు, నిరంతర ఉద్యమ శీలి, డీటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు శీలం లక్ష్మారెడ్డి మరణం ఉపాధ్యాయ ఉద్యమాలకు తీరనిలోటని డీటీఎఫ్ అధ్యక్షులు ఎం సోమయ్య, ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు.

కాళేశ్వరం పేరుతో కేసీఆర్ అవినీతి

- యాక్షన్ ఎప్పుడో ప్రారంభమైంది : ప్రకాశ్ జవదేకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారనీ, దానిపై యాక్షన్ ఎప్పుడో ప్రారంభమైందని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన కేసీఆర్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. తొమ్మిదేండ్లలో టీచర్, యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టలేదన్నారు. ఇచ్చిన నోటిఫికేషన్లు లీకేజీ మయంగా మారాయని విమర్శించారు. కేసీఆర్ సీఎం అయ్యాక ఆయన కుటుంబ సభ్యులైన కేటీఆర్, కవిత, సంతోష్, హరీశ్‌రావులకు మాత్రమే ఉపాధి దొరికిందన్నారు. కేసీఆర్ తన పర్యటనల సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులను ముందస్తు అరెస్టు చేయించడాన్ని తప్పుబట్టారు. మాజీ మంత్రి, మహిళ అని చూడకుండా డీకే అరుణను అరెస్టు చేయడాన్ని ఖండించారు. తమ పార్టీలోకి వచ్చేవాళ్లే తప్ప పోయేవాళ్లు లేరని చెప్పారు. ఈ నెల 27 తర్వాత రాష్ట్రంలో ఏం జరుగబోతుందో అందరూ చూస్తారన్నారు. తాము ప్రజల కోసం పోరాడుతున్నామనీ, అరెస్టులు, దాడులకు తమ పార్టీ కార్యకర్తలు భయపడరని చెప్పారు. త్వరలోనే బీజేపీ అభ్యర్థుల తొలి లిస్టు వస్తుందని చెప్పారు.

అభద్రతా భావంతోనే రెండు చోట్ల కేసీఆర్ పోటీ : డీకే

అభద్రతా భావంతోనే కేసీఆర్ రెండు చోట్ల పోటీచేస్తున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రోజుకో ప్రకటన చేస్తూ ప్రజలను మరోమారు మోసం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మోసాలపై ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్లాన్‌గా ముందుకెళ్తూ బీజేపీని టార్గెట్ చేశాయని చెప్పారు. మహేశ్వర్‌రెడ్డిని పరామర్శించేందుకు నిర్మల్‌కు వెళ్తున్న తనను అరెస్టు చేయడం దారుణమనీ, కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం అన్యాయమని తెలిపారు.

బాధిత గిరిజన మహిళను ఆదుకోవాలి : వి.హనుమంతరావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బాధిత గిరిజన మహిళ లక్ష్మీబాయి కుటుంబాన్ని ఆదుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు వి.హనుమంతరావు పిలుపునిచ్చారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30 న లక్ష్మీబాయి కూతురు వివాహం జరుగనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో స్థానిక నాయకుడు చల్లా లక్ష్మారెడ్డి లక్ష రూపాయలతో పాటు మరికొంత మంది దాతల ప్రోత్సాహంతో రూ.5 లక్షలు అందించి కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని తెలిపారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డిని కోరగా, రూ.3 లక్షలతో పాటు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారని చెప్పారు. రూ.5 లక్షలు ఇవ్వడంతో పాటు బాధిత మహిళ ఇద్దరు పిల్లలకు ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్యనందించాలని మరో లేఖ సబితా ఇంద్రారెడ్డికి రాయనున్నట్టు వీహెచ్ వెల్లడించారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వర్థన్నపేట, బాన్సువాడ నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో సోమవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన జిల్లా డిస్ట్రిబ్యూట్ కమిటీ చైర్మెన్ వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాగారెడ్డి తదితరులున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

పురుషులకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంపీహెచ్‌ఏ పోస్టుల భర్తీలో పురుషులకు అవకాశం కల్పించాలని పలువురు అభ్యర్థులు కోరారు. ఈ మేరకు సోమవారం కె.ధనుంజయ నేతృత్వంలో అభ్యర్థులు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించారు. లేకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.

బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ ఎన్.సుధాకర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మెన్‌గా డాక్టర్ ఎన్.సుధాకర్ రావు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జూబ్లీహిల్స్ లోని ట్రస్ట్ కార్యాలయంలో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ సమక్షంలో పదవీ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకింగ్ మోసాల్లో 'ఉన్నతాధికారుల'పై చర్యలు

ప్రత్యేక అడ్వైజరీ బోర్డ్ ఏర్పాటు

న్యూఢిల్లీ : ప్రభుత్వ బ్యాంకింగ్, విత్త రంగంలో ఆర్థిక మోసాల్లో ఉన్నతాధికారుల పాత్రపై విచారణ చేయడానికి కేంద్రం కొత్త బోర్డ్‌ను ఏర్పాటు చేసింది. మాజీ సెంట్రల్ విజిలెన్స్ కమీషనర్ (సివిసి) సురేష్ ఎన్ పటేల్ చైర్మన్‌గా బ్యాంక్ మోసాలపై అడ్వైజరీ బోర్డ్‌ను నియమించింది. ది అడ్వైజరీ బోర్డ్ ఫర్ బ్యాంకింగ్, ఫైనాన్సియల్ ఫ్రాడ్స్ (ఎబిబిఎఫ్‌ఎఫ్)లో సభ్యులుగా మాజీ సైనికుల సంక్షేమ శాఖ మాజీ కార్యదర్శి రవి కాంత్, బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ మాజీ డైరెక్టర్ జనరల్ రజనీ కాంత్ మిశ్రా, ఎగ్జిమ్ బ్యాంక్ మాజీ ఎండి డేవిడ్ రాస్కిన్హా, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ మాజీ ఎండి, సిఇఒ పార్థ ప్రతీమ్ సేన్‌గుప్తా ఉన్నారు. చైర్మన్, సభ్యుల పదవీ కాలం 2023 ఆగస్టు 21 నుండి రెండేళ్ల పాటు ఉంటుందని సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ జారీ చేసిన ఉత్తర్వుల్లో వెల్లడించింది. ఎబిబిఎఫ్‌ఎఫ్ ముఖ్యంగా ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రభుత్వ రంగ బీమా కంపెనీలు, ప్రభుత్వ రంగంలోని అన్ని స్థాయిల అధికారుల పాత్రను పరిశీలిస్తుంది. రూ.3 కోట్లు పైబడిన ఎక్కువ మోసాలకు సంబంధించిన అన్ని విషయాలను బోర్డుకు సూచిస్తాయి. సెంట్రల్ విజిలెన్స్ కమీషన్ లేదా సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) కూడా ఏదైనా కేసు లేదా సాంకేతిక విషయాలను బోర్డు సలహా కోసం సూచించవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొంది.

24న హోం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ భేటీ

- మూడు క్రిమినల్ బిల్లుపై మూడు రోజుల చర్చ

న్యూఢిల్లీ : కేంద్ర హోం వ్యవహారాల పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ మొదటి సమావేశం 24న జరగనున్నది. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసిజర్ (సీఆర్‌పీఎస్), ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ వంటి చట్టాలను మార్చుతూ తీసుకొచ్చిన మూడు బిల్లులపై మూడు రోజులు చర్చ జరగనుంది. అయితే ప్రతిపక్ష ఎంపీలు దీన్ని వ్యతిరేకించారు. గురువారం మధ్యాహ్నం కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్ భల్లా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్), భారతీయ సాక్ష్యా (బీఎస్) బిల్లులపై ప్రజెంటేషన్‌లు ఇస్తారు. శనివారం మధ్యాహ్నం ముగుస్తుంది. ఆగస్టు 11న లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లులను రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ పరిశీలన కోసం కమిటీకి సూచించారు. ఆగస్టు 18న ప్రజెంటేషన్‌ల షెడ్యూల్ గురించి ఎంపిలకు తెలియజేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి.

'ఇండియా' మూడో సమావేశానికి హాజరవుతాం : కేజ్రీవాల్

న్యూఢిల్లీ : ప్రతిపక్ష కూటమి 'ఇండియా' మూడవ సమావేశానికి హాజరవుతామని ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సోమవా రం ప్రకటించారు. ఆగస్ట్ 31న ముంబయిలో సమావేశం కానున్నట్లు 'ఇండియా' కూటమి గతంలో ప్రకటించిన సంగతి తెలిసిందే. 'ముంబయి సమావేశంలో పాల్గొని, ప్రతిపక్షాల వ్యూహం ఏమిటో తెలుసుకుంటాం' అని కేజ్రీవాల్ మీడియాతో అన్నారు. ఢిల్లీ బిల్లుకి కాంగ్రెస్ మద్దతు ప్రకటించకపోవడంతో ఇండియా కూటమి మొదటి సమావేశానికి ఆప్ హాజరుకా లేదు. జులై 17-18 తేదీల మధ్య బెంగళూరులో నిర్వహించిన రెండో సమావేశానికి ఆప్ హాజరైన సంగతి తెలిసిందే.

తొమ్మిది మంది రాజ్యసభ ఎంపీల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ : రాజ్యసభ సభ్యులుగా తొమ్మిది మంది ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంట్ హౌస్‌లోని రాజ్యసభ ఛాంబర్‌లో చైర్మెన్ జగదీప్ ధన్‌ఖర్ వారి చేత సోమవారం ప్రమాణం చేయించారు. రాజ్యసభ సభ్యులుగా ప్రమాణం చేసిన వారిలో కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జై శంకర్ ఉన్నారు. రాజ్యసభ ఎంపీగా ఆయనకు ఇది రెండోసారి. ఆయన 2019లో తొలిసారిగా ఎన్నికయ్యారు. జై శంకర్‌తో పాటు, ప్రమాణం చేసిన ఇతర బీజేపీ సభ్యులు బాబూభాయ్ జెసంగ్‌భాయ్ దేశాయ్ (గుజరాత్), కేశ్రీదేవ్‌సింగ్ దిగ్విజయ్‌సింగ్ ఝాలా (గుజరాత్), నాగేంద్ర రే (పశ్చిమ బెంగాల్) ఉన్నారు. పశ్చిమ బెంగాల్ నుంచి తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన ఐదుగురు ఎంపీలు ప్రమాణ స్వీకారం చేశారు. డెరెక్ ఓబ్రెయిన్, డోలా సేన్, సుఖేందు శేఖర్ రాయ్, ప్రకాష్ చిక్ బరైక్, సమీరుల్ ఇస్లాం కూడా ప్రమాణం చేశారు. తొమ్మిది మంది సభ్యులలో ఐదుగురు కొత్తగా ఎన్నికయ్యారు. నాగేంద్ర రే, ప్రకాష్ చిక్ బరాక్, సమీరుల్ ఇస్లాం, కేశ్రీదేవ్‌సింగ్ దిగ్విజయ్‌సింగ్ ఝాలా, బాబూభాయ్ జెసంగ్‌భాయ్ దేశాయ్ కొత్తగా ఎన్నిక అయ్యారు.

మోర్చాలన్నీ సమన్వయంతో ముందుకెళ్లాలి

- 23,24 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు : ఎంపీ కె.లక్ష్మణ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

డిసెంబర్‌లో ఎన్నికలు రాబోతున్నాయనీ, రాష్ట్రంలో బీజేపీ అనుబంధ మోర్చాలన్నీ సమన్వయంతో పనిచేస్తూ ముందుకెళ్లాలని ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23, 24 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు చేయాలని కోరారు. సోమవారం హైదరాబాద్‌లో బీజేపీ అనుబంధ మోర్చాల సంయుక్త సమావేశం జరిగింది. దీనికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శులు సునీల్ బన్సల్, బండి సంజయ్, రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, నేతలు ఈటల రాజేందర్, డీకే అరుణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ..రైతు బంధు పేరుతో కేసీఆర్ మిగతా పథకాలన్నీ బంద్ చేశారని విమర్శించారు. రైతుల వ్యతిరేక విధానాలపై కిసాన్ మోర్చా, నిరుద్యోగ సమస్యలపై యువ మోర్చా గలమెత్తాలని కోరారు. దళిత బంధు పేరుతో చేస్తున్న దగాను దళిత మోర్చా ఎండగట్టాలన్నారు. మద్యం వల్ల జరుగుతున్న అనర్థాలు, లైంగిక దాడులపై ప్రజలకు మహిళా మోర్చా నాయకులు విడమర్చి చెప్పాలన్నారు. దక్షిణాదిలో బీజేపి కి ఆదరణ లేకున్నా .. దేశ వ్యాప్తంగా నాలుగు కోట్ల మందికి మోడీ ఇండ్లు కట్టిస్తే తెలంగాణలో కేసీఆర్ లక్ష ఇండ్లు కూడా కట్టించలేదని విమర్శించారు. రాజీవ్ గాంధీ హయాంలో 100 రూపాయలు విడుదల చేస్తే 15 రూపాయలు మాత్రమే లబ్దిదారులకు అందేవన్నారు. మోడీ హయాంలో ప్రతి పైసా లబ్దిదారులకు చేరుతున్నదన్నారు.

హైకోర్టులో విచారణ ప్రత్యక్ష ప్రసారం

- చారిత్రక ఘట్టం ప్రారంభం

నవతెలంగాణ - హైదరాబాద్

హైకోర్టు మరో చారిత్రక ఘట్టానికి తెర లేచింది. హైకోర్టులోని మొత్తం 29 కోర్టుల్లో జరిగే కేసుల విచారణను ప్రత్యక్ష ప్రసారం ప్రారంభమైంది. సోమవారం ఉదయం 10.15 గంటలకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరధే ప్రత్యక్ష ప్రసారాన్ని ప్రారంభించగా, 10.30 గంటల నుంచి జరిగే కోర్టు విచారణ ప్రత్యక్ష ప్రసారం జరిగింది. కోవిడ్ వైరస్ వ్యాప్తి సమయంలో హైకోర్టు కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం మొదలైంది. ఆ తర్వాత ఇతర రాష్ట్రాల హైకోర్టులూ ఆదే విధానాన్ని ప్రారంభించాయి. కోవిడ్ వ్యాప్తి తగ్గుముఖం పట్టిన తర్వాత హైబ్రిడ్ పద్ధతిలో (ప్రత్యక్ష, భౌతిక విధానాలు) కేసుల విచారణ జరిపింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని మొదటి కోర్టులో అప్పటి నుంచి హైబ్రిడ్ విధానం అమలు జరుగుతోంది. ఇప్పుడు మొత్తం 29 కోర్టుల్లోని కేసుల విచారణ ప్రత్యక్ష ప్రసారం సోమవారం నుంచి ప్రారంభమైంది.



మెడికల్ ఫీజులపై మధ్యంతర ఉత్తర్వులు

మెడికల్ కాలేజీల్లో 2023-26 విద్యాసంవత్సరాలకు ఫీజులను నిర్ణయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 107లో పేర్కొన్న ఫీజుల్లో ఏ కేటగిరీ సీట్లకు 60 శాతం, బీ కేటగిరీ సీట్లకు 70 శాతం చొప్పున విద్యార్థుల నుంచి వసూలు చేయాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులు తుది తీర్పునకు లోబడి ఉంటాయనీ, తుది తీర్పు మేరకు ఫీజుల చెల్లింపులు చేస్తామని విద్యార్థులు కాలేజీలకు హామీ పత్రం ఇవ్వాలని చెప్పింది. ఫీజుల పెంపును సవాలు చేస్తూ విద్యార్థులు వేసిన రిట్‌పై విచారణను వాయిదా వేస్తూ జస్టిస్ సుమలత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఉక్రెయిన్‌లో శాంతి స్థాపనకు చేజారిన అవకాశం : అమెరికన్ అధికారులు



రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతి చర్చలు జరిగేందుకు వచ్చిన అవకాశాన్ని చేజార్చుకున్నామని అమెరికన్ అధికారులు పొలిటికో వార్తా సంస్థకు చెప్పారు. ఉక్రెయిన్ రష్యాపైన గెలిచే అవకాశం ఏమాత్రం లేదని అమెరికా సంయుక్త దళాధిపతుల చైర్మెన్ మార్క్ మిల్లే గత సంవత్సరం చెప్పిన వాస్తవ అవగాహనను వీరు ఒప్పుకున్నారు. పశ్చిమ దేశాల్లో సైనిక శిక్షణ తీసుకుని అత్యాధునిక ఆయుధాలతో సరికొత్తగా 'ప్రతిదాడి' పేరుతో ఉక్రెయిన్ సైన్యం రష్యాపైన యుద్ధాన్ని ఆరంభించి రెండు నెలలకుపైగా అయింది. ఈ రెండు నెలల కాలంలో జరిగిన యుద్ధంలో చెప్పుకోదగిన విజయాలు ఏమీలేకపోగా 43000 ఉక్రెయిన్ సైనికులు తమ ప్రాణాలను కోల్పోయారు. 5000లకు పైగా భారీ ఆయుధాలు ధ్వంసం అయ్యాయని రష్యన్ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

ఇంత విధ్వంసం జరుగుతున్నా రష్యా ఆధీనంలో వున్న భూ భాగాన్ని యుద్ధంలో తిరిగి స్వాధీనం చేసుకుంటానని ఉక్రెయిన్ ప్రగల్భాలు పలుకుతూనే ఉంది. అయితే అమెరికాలో ఉక్రెయిన్ సామర్థ్యంపట్ల సందేహం మొదలయింది. గత నవంబర్‌లో మిల్లే న్యూయార్క్‌లో మాట్లాడుతూ రష్యాపైన ఉక్రెయిన్ సైనిక శక్తితో విజయం సాధించటం అనూహ్యమనీ, శీతాకాలం యుద్ధంలో అనివార్యంగా ఏర్పడే విరామ సమయాన్ని చర్చలకు ఉపయోగించుకుని నష్టాలను తగ్గించుకోవాలని సూచించాడు. ఈ అవగాహన ఉక్రెయిన్ కోపానికి కారణమైంది. అమెరికా అధ్యక్ష భవనాన్ని కలవరపెట్టింది. చారిత్రకంగా రష్యాలో అంతర్భాగమైన క్రిమియాను, డాన్ బాస్‌లోని ఇతర ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవటానికి కావలసినంత మద్దతును అమెరికా అందిస్తుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు, వ్లాడిమీర్ జెలెన్ స్కీ కి హామీ ఇవ్వటం జరిగింది. అయితే మీడియాలో వచ్చిన వార్తలను బట్టి తెలుస్తున్నదేమంటే అమెరికా అధ్యక్షుడి నేతృత్వంలోని కార్యవర్గం ఉక్రెయిన్‌లో శాంతి చర్చలను ప్రారంభించాలా, వద్దా అనే విషయంపైన రెండుగా చీలిపోయింది. ఒకవైపు యుద్ధ నీతిలో నిష్ణాతులైన సైనిక, గూఢచార సంస్థలు ఉక్రెయిన్ యుద్ధానికి దౌత్య పరిష్కారం మంచిదని సూచిస్తుండగా మరోవైపు అధ్యక్షుడు, జో బైడెన్, విదేశాంగ కార్యదర్శి, ఆంటోనీ బ్లింకెన్ శాంతి చర్చలు జరగటానికే వీలులేదని పట్టుదలగా ఉన్నారు.

అమెరికాలో ఈ విభజన కొనసాగుతుండగా ఉక్రెయిన్ ప్రతిదాడి మొదలయింది. బైడెన్, బ్లింకెన్‌లు ఎంతగా ఆశపడినా అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ, గూఢచార సంస్థ సిఐఏ లు ఊహించినదానికంటే కూడా ఉక్రెయిన్ ప్రతిదాడి ఘోరంగా విఫలమైంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు నిరాశలో మునిగితేలుతున్నారని పేరు చెప్పటానికి ఇష్టపడని ఒక అధికారి పొలిటికోకి చెప్పాడు. 'కిం కర్తవ్యం' అనే ప్రశ్న అమెరికా పాలకుడి బుర్రను తొలిచివేస్తోంది. ఈ సమస్యకు దౌత్య పరిష్కారమే మేలనే తన సూచన సజీవమని మిల్లే చెబుతున్నాడు. భౌగోళిక సమగ్రతతో ఉక్రెయిన్ స్వతంత్ర, సార్వభౌమాధికార దేశంగా కొనసాగాలంటే చాలాకాలం పడుతుందనీ, అయితే దాన్ని దౌత్య సాధనాలతో సాధించవచ్చని మిల్లే గత వారం వాషింగ్టన్ పోస్టుకు చెప్పాడు. పశ్చిమ దేశాల చేతుల్లో కీలుబొమ్మగా వున్న జెలెన్ స్కీతో చర్చలు జరపటంవల్ల ఉపయోగం ఏమీ ఉండదని, ఆయన యజమానులతోనే నేరుగా చర్చలు జరపటానికే రష్యా సిద్ధపడుతుందని రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అన్నాడు.

ఏ పరిష్కారమైనా 'నూతన భౌగోళిక వాస్తవాన్ని' గుర్తించేలా ఉండాలని, అంటే డోనెస్క్, లుగాన్ స్క్, ఖెర్సన్, జపొరోజ్యే ప్రాంతాలను ఉక్రెయిన్‌కు తిరిగి ఇవ్వటం జరగదని రష్యా భావిస్తోంది.

కాళేశ్వరం పేరుతో కేసీఆర్ అవినీతి

యాక్షన్ ఎప్పుడో ప్రారంభమైంది : ప్రకాశ్ జవదేకర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ అవినీతికి పాల్పడ్డారనీ, దానిపై యాక్షన్ ఎప్పుడో ప్రారంభమైందని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్‌చార్జి ప్రకాశ్ జవదేకర్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో గద్దెనెక్కిన కేసీఆర్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు. తొమ్మిదేండ్లలో టీచర్, యూనివర్సిటీల్లో ప్రొఫెసర్ల నియామకాలు చేపట్టలేదన్నారు. ఇచ్చిన నోటిఫికేషన్లు లీకేజీ మయంగా మారాయని విమర్శించారు. కేసీఆర్ సీఎం అయ్యాక ఆయన కుటుంబ సభ్యులైన కేటీఆర్, కవిత, సంతోష్, హరీశ్‌రావులకు మాత్రమే ఉపాధి దొరికిందన్నారు. కేసీఆర్ తన పర్యటనల సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నాయకులను ముందస్తు అరెస్టు చేయించడాన్ని తప్పుబట్టారు. మాజీ మంత్రి, మహిళ అని చూడకుండా డీకే అరుణను అరెస్టు చేయడాన్ని ఖండించారు. తమ పార్టీలోకి వచ్చేవాళ్లే తప్ప పోయేవాళ్లు లేరని చెప్పారు. ఈ నెల 27 తర్వాత రాష్ట్రంలో ఏం జరుగబోతుందో అందరూ చూస్తారన్నారు. తాము ప్రజల కోసం పోరాడుతున్నామనీ, అరెస్టులు, దాడులకు తమ పార్టీ కార్యకర్తలు భయపడరని చెప్పారు. త్వరలోనే బీజేపీ అభ్యర్థుల తొలి లిస్టు వస్తుందని చెప్పారు.

అభద్రతా భావంతోనే రెండు చోట్ల కేసీఆర్ పోటీ : డీకే

అభద్రతా భావంతోనే కేసీఆర్ రెండు చోట్ల పోటీచేస్తున్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షులు డీకే అరుణ విమర్శించారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ రోజుకో ప్రకటన చేస్తూ ప్రజలను మరోమారు మోసం చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ మోసాలపై ప్రజలకు వివరిస్తామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్లాన్‌గా ముందుకెళ్తూ బీజేపీని టార్గెట్ చేశాయని చెప్పారు. మహేశ్వర్‌రెడ్డిని పరామర్శించేందుకు నిర్మల్‌కు వెళ్తున్న తనను అరెస్టు చేయడం దారుణమనీ, కార్యకర్తలపై లాఠీచార్జి చేయడం అన్యాయమని తెలిపారు.